




# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక | PEN POWER TELUGU DAILY | ప్రశ్నించడం మన హక్కు




సంపుటి : 11 సంచిక : 194 పేజీలు :12 సంపాదకులు : గంట్యాడ అప్పారావు ప్రచురణ : ఒంగోలు శుక్రవారం 21 మార్చి 2025 వెల : 5/-రూ॥

VOLUME :11 ISSUE : 194 PAGES :12 EDITOR : GANTYADA APPARAO PUBLISHED :ONGOLE FRI 21 MARCH 2025 PRICE : 5/- RS

Simultaneously Published form Ongole, Kakinada, Visakhapatnam, Circulated by Srikakulam, Vizianagaram, Eluru, Vijayawada, Guntur, Nelloru, Chittur, YSR Kadapa, Kurnool, Anantapur


# ఎస్సీ వర్గీకరణపై మాట నిలబెట్టుకుంటున్నాం

- ఎస్సీ వర్గీకరణ అమలుకు ఏపీ ప్రభుత్వం ముందడుగు
- ఏపీ అసెంబ్లీలో చర్చ
- కీలక ప్రసంగం చేసిన సీఎం చంద్రబాబు



**పెన్ పవర్ డెస్క్:**ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణను అమలు చేసే దిశగా సామాజిక న్యాయం కోసం తమ నిబద్ధత ను నిరూపించుకుందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అసెంబ్లీలో పేర్కొన్నారు. అంబేద్కర్, జగజ్జీవన్ రామ్, మహాత్మ జ్యోతిబా పూలే, ఎన్టీ రామారావు వంటి మహనీయులను స్మరించుకుంటూ ఎస్సీ వర్గీకరణను ముందుకు తీసుకువెళుతున్నామని, ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటున్నామని ప్రకటించారు. ఎస్సీ వర్గీకరణ ప్రతిపాదనపై ఏపీ అసెంబ్లీలో చర్చ సందర్భంగా సీఎం చంద్రబాబు ప్రసంగించారు.జనసేన అధినేత పవన్ కళ్యాణ్ సైతం ఎస్సీ వర్గీకరణ ఆవశ్యకతను స్పష్టం చేశారని, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సామాజిక న్యాయంలో భాగంగా ఎస్సీలకు వర్గీకరణ చేయాల్సిన అవసరం ఉందని నొక్కి చెప్పారని చంద్రబాబు వెల్లడించారు చరిత్రలో కొన్ని కులాలు ఆర్థికంగా, రాజకీయంగా, సామాజికంగా వెనుకబడి ఉండటానికి గల కారణాలను విశ్లేషించిన అనంతరం, స్వాతంత్ర్యం వచ్చి 70 ఏళ్లు దాటినా అసమానతలు ఇంకా కొనసాగుతున్నాయన్న విషయం స్పష్టమవుతోందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వాలు ఏవైనా కులాలు వెనుకబడిన వర్గాలుగా అనిపిస్తే వర్గీకరణ చేయొచ్చని సుప్రీంకోర్టు గతంలో తీర్పునిచ్చిందని చంద్రబాబు ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఎన్నికల సమయంలో ఎన్డీఏ కూటమి వర్గీకరణకు కట్టుబడి ఉంటుందని ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నామని ఆయన స్పష్టం చేశారు. బుడగ జంగాల సమస్యను పరిష్కరించడానికి ఒక తీర్మానం చేసి కేంద్రానికి పంపి, కేంద్రం ఆమోదం తెలిపిన తర్వాత వారిని ఎస్సీ జాబితాలో చేర్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని హామీ ఇచ్చారు.జిల్లా వారీగా కేటగరైజేషన్ తీసుకురావడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, 2026లో జరగబోయే జనాభా లెక్కల సేకరణ తర్వాత ఈ ప్రక్రియను పూర్తి చేస్తామని పేర్కొన్నారు. అన్ని పార్టీలు సామాజిక న్యాయానికి కట్టుబడి ఉన్నాయని పేర్కొన్నారు.మంద కృష్ణ మాదిగ ఉద్యమం సమయంలో మాదిగల సమస్యలను గుర్తించి, జస్టిస్ రామచంద్ర రావు కమిషన్ వేసి, వారి సిఫార్సుల మేరకు నాలుగు కేటగిరీలుగా వర్గీకరించామని చంద్రబాబు నాయుడు తెలిపారు. దీనికి సంబంధించిన ఆర్డినెన్స్ జారీ చేసి,

వివరాలు 2లో..

## క్రికెట్ స్టేడియంకు వైఎస్ఆర్ పేరు తొలగింపు...

### స్టేడియం వద్ద వైసీపీ నేతల ఆందోళన

- వైజాగ్ క్రికెట్ స్టేడియంకు వైఎస్ఆర్ పేరు తొలగిస్తూ ప్రభుత్వ నిర్ణయం
- దీంతో కూటమి ప్రభుత్వంపై వైసీపీ నేతల విమర్శలు
- ఈ నేపథ్యంలో ఈరోజు స్టేడియం వద్ద ఆందోళనకు పిలుపు



**పెన్ పవర్ డెస్క్:**విశాఖపట్నం అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంకు వైఎస్ఆర్ పేరు తొలగించడం పట్ల నిరసన వ్యక్తం చేస్తూ వైసీపీ నేతలు ఆందోళనకు దిగారు. ప్రస్తుతం జరుగుతున్న ఏపీ అసెంబ్లీ సమావేశాల్లో భాగంగా కూటమి ప్రభుత్వం వైఎస్ఆర్ జిల్లా పేరును వైఎస్ఆర్ కడప జిల్లాగా... తాడిగడప మున్సిపాలిటీకి, వైజాగ్ క్రికెట్ స్టేడియానికి వైఎస్ఆర్ పేరును తొలిగిస్తూ నిర్ణయం తీసుకుంది. ఈ నేపథ్యంలో కూటమి ప్రభుత్వంపై వైసీపీ నేతలు విమర్శలు గుప్పిస్తున్నారు. విశాఖ క్రికెట్ స్టేడియానికి వైఎస్ఆర్ పేరును తొలగించడంపై ఈరోజు వైసీపీ నేతలు ఆందోళనకు పిలుపునిచ్చారు. ఈ నిరసనల్లో భాగంగా ఆ పార్టీ కార్యకర్తలు, నేతలు మధురవాడలోని క్రికెట్ స్టేడియంకు చేరుకుని వైఎస్ఆర్ విగ్రహం ముందు నిరసనకు దిగారు. స్టేడియానికి తిరిగి వైఎస్ఆర్ పేరును జోడించాలని వారు డిమాండ్ చేస్తున్నారు. లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా

వివరాలు 2లో..

## సీఐడీ కస్టడీకి వంశీ... ఆదేశాలు జారీ చేసిన కోర్టు



**పెన్ పవర్ డెస్క్:**వైసీపీ నేత, మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీని సీఐడీ కస్టడీకి అప్పగిస్తూ కోర్టు ఆదేశాలు జారీ చేసింది. మూడు రోజుల పాటు కస్టడీకి అప్పగించింది. ఈమేరకు విజయవాడ సీఐడీ కోర్టు ఆదేశాలు జారీ చేసింది. గన్నవరం టీడీపీ కార్యాలయంపై దాడి కేసులో వల్లభనేని వంశీని పోలీసులు అరెస్టు చేసిన విషయం తెలిసిందే.

ఈ కేసులో వంశీని ఏ-71 గా పోలీసులు ఎఫ్ఐఆర్ లో పేర్కొన్నారు. కాగా, కోర్టు ఆదేశాలతో వల్లభనేని వంశీని సీఐడీ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

## ఆ కోణం నుంచి చూస్తే మీరొక ఛాంపియన్

### చిరంజీవిపై చంద్రబాబు ప్రశంసల జల్లు

- యూకే పార్లమెంటులో చిరంజీవికి విశిష్ట సన్మానం
- లైఫ్ టైమ్ అచీవ్ మెంట్ అవార్డు ప్రదానం
- హార్టీ కంగ్రాచ్యులేషన్స్ చిరంజీవి గారూ అంటూ చంద్రబాబు ట్వీట్



**పెన్ పవర్ డెస్క్:**యూకే పార్లమెంటులో అక్కడి ఎంపీల సమక్షంలో టాలీవుడ్ మెగాస్టార్ చిరంజీవికి ఘన సన్మానం జరగడం తెలిసిందే. బ్రిడ్జ్ ఇండియా సంస్థ చిరంజీవిని బ్రిటన్ చట్టసభ వేదికగా లైఫ్ టైమ్ అచీవ్ మెంట్ అవార్డుతో గౌరవించింది. ఈ పురస్కారం నేపథ్యంలో చిరంజీవిపై అభినందనల వర్షం కురుస్తోంది. తాజాగా, ఏపీ

వివరాలు 2లో..

## ఏపీలో కొత్త ఆవిష్కరణలకు కృషి చేస్తాం

- ఏపీ ప్రభుత్వంతో ఒప్పందాలపై బిల్ గేట్స్ హర్షం
- రాష్ట్రంలో ఆరోగ్యం, విద్యా, వ్యవసాయ రంగాల్లో కొత్త ఆవిష్కరణలకు కృషి చేస్తామని వెల్లడి
- మొన్న ఢిల్లీలో బిల్ గేట్స్ తో సీఎం చంద్రబాబు భేటీ
- ఈ సందర్భంగా గేట్స్ ఫౌండేషన్‌తో పలు ఒప్పందాలు



**పెన్ పవర్ డెస్క్:**ఆంధ్రప్రదేశ్ లోని కూటమి ప్రభుత్వంతో ఒప్పందాలపై మైక్రోసాఫ్ట్ వ్యవస్థాపకుడు బిల్ గేట్స్ హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన సోషల్ మీడియా వేదికగా పోస్టు పెట్టారు. ఏపీలో ఆరోగ్యం, విద్యా, వ్యవసాయ రంగాల్లో కొత్త ఆవిష్కరణలకు కృషి చేస్తామన్నారు. భవిష్యత్తులో మరిన్ని మెరుగైన సేవలు అందించాలని ఎదురుచూస్తున్నట్లు తెలిపారు.

వివరాలు 2లో..

## ఏపీ శాసన సభ్యులపై స్పీకర్ షాకింగ్ కామెంట్స్..

## దొంగల్లా వచ్చి వెళ్తున్నారంటూ ఫైర్



- రిజిస్టర్ లో సంతకం పెట్టి వెళ్లిపోతున్నారని తీవ్ర ఆగ్రహం
- ప్రజలు ఎన్నుకున్న ప్రతినిధులు ఇలా చేయడమేంటని ఫైర్
- గవర్నర్ ప్రసంగం ముగిసిన తర్వాత వైసీపీ ఎమ్మెల్యేలు ఏడుగురు గాయబ్

**పెన్ పవర్ డెస్క్:**ఆంధ్రప్రదేశ్ శాసన సభ సమావేశాల సందర్భంగా స్పీకర్ అయ్యన్నపాత్రుడు షాకింగ్ కామెంట్స్ చేశారు. కొంతమంది ఎమ్మెల్యేలు సభకు దొంగల్లా వచ్చి వెళ్లిపోతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది మంచి పద్ధతి కాదని వ్యాఖ్యానించారు. అటెండెన్స్ రిజిస్టర్ లో సంతకం చేశాక అసెంబ్లీ నుంచి గాయబ్ అయిపోతున్నారని విమర్శించారు. రిజిస్టర్ లో సంతకం పెట్టిన పలువురు

వివరాలు 2లో..

## నేడు, రేపు తెలంగాణలో వర్షాలు

- ద్రోణి కారణంగా వర్షాలు కురిసే అవకాశం ఉందన్న వాతావరణ శాఖ
- కొన్ని చోట్ల వడగళ్ల వానలు
- ఉష్ణోగ్రతలు రెండు డిగ్రీల వరకు తగ్గే అవకాశం



**పెన్ పవర్ డెస్క్:**ద్రోణి కారణంగా రాగల రెండు రోజుల్లో తెలం గాణ రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతా వరణ శాఖ తెలిపింది. ముఖ్యంగా ఉత్తర, ఈశాన్య తెలంగాణ జిల్లాల్లో రేపు, ఎల్లుండి ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురుస్తాయని తెలిపింది. అంతేకాకుండా కొన్ని ప్రాంతాల్లో వడగళ్ల వాన కూడా పడే అవకాశం ఉందని హెచ్చరించింది. గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తాయని పేర్కొంది. ఈ ద్రోణి ప్రభావం వల్ల రాష్ట్రంలో ఉష్ణోగ్రతలు రెండు డిగ్రీల వరకు తగ్గొచ్చని వాతావరణ శాఖ అంచనా వేసింది.

## రానా, విజయ్ దేవరకొండ సహా పలువురు నటులపై కేసు

- బెట్టింగ్ యాప్స్ ప్రమోషన్ వ్యవహారంపై పోలీసులు సీరియస్
- మొత్తం 25 మందిపై కేసు నమోదు చేసిన మియాపూర్ పోలీసులు
- అరెస్టు భయంతో దేశం వదిలి పారిపోయిన యూట్యూబర్లు

**పెన్ పవర్ డెస్క్:**తెలుగు రాష్ట్రాల్లో బెట్టింగ్ యా ప్స్ వ్యవహారం మరింత ముదు రుతోంది. ఈ యాప్స్ ను ప్రమోట్ చేసిన వారిపై తెలంగాణ పోలీసులు సీరియస్ గా దృష్టి సారించారు. ఇప్పటికే పదకొండు మంది సెలబ్రిటీలు,

వివరాలు 2లో..



## నా హృదయం కృతజ్ఞతాభావంతో నిండిపోయింది

- యూకే పార్లమెంటులో చిరంజీవికి అపురూప సన్మానం
- లైఫ్ టైమ్ అచీవ్ మెంట్ అవార్డు అందించిన బ్రిడ్జ్ ఇండియా గ్రూప్
- సోషల్ మీడియాలో చిరంజీవి పోస్టు

**పెన్ పవర్ డెస్క్:**యూకే పార్లమెంట్‌లో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో టాలీవుడ్ మెగాస్టార్ చిరంజీవికి ఘన సన్మానం లభించింది. ఎంతో మంది పార్లమెంటు సభ్యులు, మంత్రులు, సహాయ మంత్రులు,

వివరాలు 2లో..



## ఛత్తీస్‌గఢ్‌లో భారీ ఎన్‌కౌంటర్లు... 22 మంది నక్సల్స్ మృతి!

- ఛత్తీస్‌గఢ్‌లో భద్రతా బలగాలు, మావోయిస్టులకు మధ్య ఎదురుకాల్పులు
- బీజాపూర్, కాంకెర్ జిల్లాలో రెండు ఎన్‌కౌంటర్లలో 22 మంది మావోల హతం
- నక్సలైట్ల దాడిలో ఓ జవాను మృతి
- ఘటనాస్థలి నుంచి తుపాకులు, భారీగా పేలుడు పదార్థాల స్వాధీనం



**పెన్ పవర్ డెస్క్:**ఛత్తీస్‌గఢ్ బీజాపూర్-దంతెవాడ జిల్లాల సరిహద్దుల్లో మరోసారి భారీ ఎన్‌కౌంటర్లు జరిగాయి. బీజాపూర్, కాంకెర్ జిల్లాలో జరిగిన రెండు ఎన్‌కౌంటర్లలో 22 మంది నక్సల్స్ హతమయ్యారు. మావోల దాడిలో ఓ జవాను మృతి చెందినట్లు అధికారులు తెలిపారు. బీజాపూర్-దంతెవాడ జిల్లాల

వివరాలు 2లో..

## దుర్యోధనుడిగా అదరగొట్టిన రఘురామకృష్ణరాజు.. అభినందించిన చంద్రబాబు, పవన్

- ధుర్యోధన ఏకపాత్రాభినయం చేసి అందరితో చప్పట్లు కొట్టించిన రఘురామకృష్ణరాజు
- విజయవాడ ఏ1 కన్వెన్షన్ లో ఎమ్మెల్యేల సాంస్కృతిక కార్యక్రమాలు
- ధుర్యోధన ఏకపాత్రాభినయం ప్రదర్శించిన డిప్యూటీ స్పీకర్ రఘురామ
- స్టాండింగ్ ఒవేషన్ ఇచ్చిన సభికులు

వివరాలు 2లో..

**పెన్ పవర్ డెస్క్:**నగరంలోని ఏ కన్వెన్షన్ సెంటర్‌లో ఏపీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల సాంస్కృతిక కార్యక్రమాలు ఉత్సాహంగా సాగాయి. ఉపసభాపతి రఘురామకృష్ణరాజు దుర్యోధనుడి వేషధారణలో నటించి అదరగొట్టారు. 'ఏమంటివి..ఏమంటివి?' అంటూ దానవీరశూర కర్ణ సినిమాలోని ఎన్టీఆర్ డైలాగ్స్‌తో రఘురామ ఏకపాత్రాభినయం చేశారు. ఆయన డైలాగ్‌లకు ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సహా సభ్యులంతా చప్పట్లతో హర్షం వ్యక్తం చేశారు. కేరింతలతో



## ఎడిటర్ వ్యూ

### బెట్టింగ్ మాఫియాలకు చెక్....

ఒకర్ని చూసి మరొకరు. ఈజీ మనీ. ప్రమోషన్ చేసేద్దాం, పైసలు పట్టేద్దాం. ఇదీ గత కొన్నాళ్లుగా సోషల్ మీడియాలో ఇన్ ఫ్లూయెన్సర్లు వ్యవహరిస్తున్న తీరు. తెలుగు రాష్ట్రాల్లో బెట్టింగ్ పుట్ట పగలడంతో చాలా మంది ఫోన్లు స్విచాఫ్ చేసుకుని అజ్ఞాతంలోకి వెళ్లిపోయారు. ఇంకొందరైతే.. తమకు తెలియకుండా చేశాం.. క్షమించాలంటూ వీడియోలు రిలీజ్ చేస్తున్నారు. ఇంకొందరు బెట్టింగ్ యాప్ ప్రమోషన్లు చేసినా చేయలేదని ఇంకా బుకాయించే పరిస్థితిలో ఉన్నారు.తెలిసి చేసినా తెలియక చేసినా తప్పు తప్పే. కొందరు సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లు ఫేక్ ప్రమోషన్ చేసిన వారున్నారు. సక్సెస్ స్టోరీలంటూ కబుర్లు చెప్పిన వాళ్లున్నారు. లింకులు ఇచ్చి జాయిన్ అవ్వాలంటారు. ఫేక్ ప్రామిస్ లు కూడా చేస్తుంటారు. డబ్బులు గ్యారెంటీ నాది పూచీ అంటారు. సో ఇవన్నీ బెట్టింగ్ రొంపిలోకి దింపడమే. కేవలం మాటతో చెప్పకుండా అన్నీ ఫేక్ ప్రచారాలతో జనం నిండా మునిగేలా చేసిన వారెందరో. ఇప్పుడు వారందరి భరతం పట్టేందుకు పోలీసులు సిద్ధమవుతున్నారు. మోసపోయిన వారు, సామాజిక కార్యకర్తలు చాలా మంది కంప్లైంట్లు కూడా చేస్తున్నారు.బెట్టింగ్ యాప్స్ ప్రమోట్ చేస్తున్న సోషల్ ఇన్ ఫ్లూయెన్సర్లది ఒక తప్పైతే.. ఈ గేమింగ్ ను నడిపిస్తున్న వారిది మరో ఇష్యూ. ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌లపై తెలంగాణలో బ్యాన్ ఉన్నప్పటికీ ఆయా వెబ్‌సైట్ల వినియోగానికి ఇక్కడి ప్రజలను ఎలా అనుమతిస్తున్నారంటూ సంబంధిత వెబ్‌సైట్ల నిర్వాహకులు, ఇంటర్నెట్ ప్రొవైడర్లను తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఇటీవలే నిలదీసింది. పలు బెట్టింగ్, గేమింగ్ కంపెనీలకు నోటీసులు జారీ చేసింది. తెలంగాణలో నమోదైన ఫోన్ నెంబర్, ఆధార్ కార్డు, లోకల్ బ్యాంకు ఖాతా ఉన్న వ్యక్తులకు నిషేధిత గేమింగ్ సైట్లలో లాగిన్ అయ్యేందుకు అవకాశం ఎందుకిస్తున్నారని ప్రశ్నలు సంధించారుఇదీ గత కొన్ని రోజులుగా అందరినీ పోలీసులు అలర్ట్ చేస్తూ ఇస్తున్న మెసేజ్. ఎందుకంటే తెలుగు రాష్ట్రాల్లో సిచ్యువేషన్ చేయిజారిపోయింది. బెట్టింగ్ యాప్ లతో పరిచయం లేకపోయినా తాము ఇన్ స్టాగ్రామ్, యూట్యూబ్, ఫేస్ బుక్ వంటి సోషల్ మీడియా ప్లాట్ ఫాంలలో ఫాలో అయ్యే వారు చెప్పుడు మాటలు విని జేబులు, ఇల్లు గుల్ల చేసుకుంటున్నారు. కొందరైతే అప్పుల పాలై వాటిని కట్టలేక ప్రాణాలు తీసుకున్నారు. ఇంకొందరైతే అప్పుల ఊబి నుంచి బయటపడలేకపోతున్నారు.సక్సెస్‌కు, సంపాదనకు షార్ట్ కట్స్ అంటూ ఏవీ లేవు. షార్ట్ కట్స్ లో వెళ్తే చివరకు మిగిలేది కష్టాలు, నష్టాలే. డ్రగ్స్, బెట్టింగ్స్ ఒకదానికొకటి ఇంటర్ లింక్. ఎలా ఉందో చూద్దాం అని ఒక్కసారి ముట్టుకుంటే వదిలి పెట్టవు. వ్యసనంగా మారుతాయి. చివరికి బానిసలుగా చేసుకుంటున్నాయి. ఫైనల్ గా నిండా ముంచేస్తాయి. జీవితాన్ని ఆగం చేస్తాయి. చక్కగా సంపాదించుకునే వారు కూడా చిన్న గేమ్ చిటికెలో ఆడేద్దాం, లక్షలు కోట్లు కొల్లగొడుదాం అనుకుంటున్నారు. చివరికి అన్నీ కోల్పోతున్నారు. ఆ భ్రమల నుంచి బయటపడేసరికి ఏమీ లేకుండా చేసుకుంటున్నారు. ఇదీ తెలుగు రాష్ట్రాల్లో బెట్టింగ్ మాయలో పడిన వారి దుస్థితి.సో ఇప్పుడు అసలు మ్యాటర్ ఏంటంటే నిషేధిత బెట్టింగ్ యాప్స్ ను ప్రమోట్ చేసిన వారి భరతం పడుతున్నారు పోలీసులు. సబ్ స్క్రైబర్లు ఎక్కువగా ఉంటే చాలు.. ఒకరిని చూసి మరొకరు బెట్టింగ్ యాప్స్ ప్రమోట్ చేస్తూ ఎవరు ఎటు మునిగితే మాకేంటి అనుకుంటూ వీడియోలు చేశారు. ఏపీ, తెలంగాణలో బెట్టింగ్ యాప్స్ పై బ్యాన్ ఉంది. కానీ తమ ఫాలోవర్లను తెలివిగా ట్రాప్ చేసి టెలిగ్రామ్ గ్రూప్ లో చేరాలని చెప్పి.. అక్కడ నిషేధిత లింకులు వేస్తూ ఇన్ స్టాల్ చేసి ఆడిస్తూ.. డబ్బులు లేకపోతే మొదటగా ప్రమోషన్ గా కొంత ఇప్పిస్తూ రొంపిలోకి దింపి నిలువుదోపిడీ జరిగిపోయేలా చేస్తున్నారు. ఏదో ఒక రోజు పాపం పండుతుంది కదా.. ఇప్పుడు తెలుగు నాట బెట్టింగ్ యాప్స్ ఇష్యూ హాట్ డిబేట్ గా మారింది.లేటెస్ట్ గా 11 మంది యూట్యూబర్లు, సోషల్ మీడియా ఇన్ ఫ్లూయెన్సర్లపై క్రిమినల్ కేసులు నమోదయ్యాయి. అందరి సోషల్ మీడియా అకౌంట్లు చెకింగ్ నడుస్తోంది. డిలీట్ చేసినా సరే యూట్యూబ్, గూగుల్, ఫేస్ బుక్ కంపెనీలతో మాట్లాడి వాటిని రిట్రైవ్ చేయిస్తారు. ఆధారాలన్నీ సేకరించి చర్యలకు రెడీ అవుతున్నారు పోలీసులు. ఇమ్రాన్ ఖాన్ అనే యూట్యూబర్ ఎథిక్స్ లేని చెత్త వీడియోలు చేస్తున్నాడని పోలీసులు అంటున్నారు. సోషల్ మీడియా ఇన్ ఫ్లూయెన్సర్ల ముసుగులో ఏది చేస్తామన్నా కుదరదు అంటున్నారు. ప్రెజెంట్ కొందరు ఫోన్లు స్విఛాఫ్ చేసుకుని పరారయ్యారు. ఇంకొందరు అండర్ గ్రౌండ్ కు వెళ్లిపోయారు. కానీ ఎప్పటికైనా బయటకు రావాల్సిందే కదా. మొన్నటిదాకా లోన్ యాప్ లు, వేధింపులు, ఆత్మహత్యలు. ఇప్పుడు బెట్టింగ్ యాప్ ల గొడవ. చిన్నా చితకా ఇన్ ఫ్లూయెన్సర్లే ఈ బెట్టింగ్ యాప్స్ ప్రమోట్ చేస్తున్నారని అనుకున్నారంతా. కానీ డీప్ గా వెళ్తే డీల్స్ అన్నీ డీకోడ్ అవుతున్నాయి. హీరోయిన్లు, సెలబ్రిటీలు, యూట్యూబ్ స్టార్లు ఒక్కరేమిటి చాలా మందికి బెట్టింగ్ మాఫియా లింకులు తెరపైకి వస్తున్నాయి. అంతా ఇల్లీగల్. అయినా సరే డబ్బులకు కక్కుర్తి పడి.. భయం లేకుండా ప్రమోట్ చేసేశారు. కానీ ఇప్పుడు అందరి మ్యాటర్ బయటికొస్తోంది. ఇల్లీగల్ బెట్టింగ్ యాప్స్ కామన పబ్లిక్ కు అందుబాటులో ఉండవు. వాటి పేర్లు కూడా చాలామందికి తెలియవు. ఎక్కడుంటాయి, ఎలా డౌన్‌లోడ్ చేసుకోవాలన్నవి పబ్లిక్ డొమైన్ లో ఉండవు. జీజూని ఫైల్స్ రూపంలో, సైబర్ సెక్యూరిటీకి దొరక్కుండా ఫోన్లలోకి చొరబడేలా డీల్ చేస్తుంటారు. ఇవన్నీ ఇల్లీగల్ వ్యవహారాలను అరటిపండు ఒలిచినట్టు చెప్పేది ఈ ఘనత వహించిన సోషల్ మీడియా స్టార్లు, సెలబ్రిటీలే. కొందరు యూట్యూబ్ లో వెబ్ సిరీస్ లు రిలీజ్ చేసే వారు కూడా వీడియోకు ముందు ఇలాంటిదే పిచ్చి యాప్ ను పరిచయం చేసి రొంపిలోకి దింపుతుంటారు.గతంలో దగ్గుబాటి రానా ? ప్రకాష్ రాజ్ కలిసి ఆన్ లైన్ రమ్మీ యాడ్ లో నటించారు. ఈ యాడ్ ద్వారా ఈ ఇద్దరూ గ్యాంబ్లింగ్ ను ప్రోత్సహిస్తున్నారని కోయంబత్తూర్ కు చెందిన ఓ సామాజిక కార్యకర్త కేసు వేశాడు. అంతే కాదు అప్పట్లో ఈ ఇద్దరి తీరుపై సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున విమర్శలు కూడా వచ్చాయి. ఇప్పుడు లేటెస్ట్ ఎపిసోడ్ తో మరోసారి విమర్శలు పెరుగుతున్నాయివీళ్లే కాదు గతంలో మంచు లక్ష్మి, హీరోయిన్ నిధి అగర్వాల్ ప్రమోట్ చేసిన బెట్టింగ్ యాప్స్ ఇష్యూస్ తెరపైకి వస్తున్నాయి. వారందరిపైనా చర్యలు తీసుకోవాల్సిందే అని నెటిజన్లు డిమాండ్ చేస్తున్నారు. పోలీసులు కేసు నమోదు చేసిన వారిలో యాంకర్ శ్యామల కూడా ఉండడంతో ఆమెను అధికార ప్రతినిధి పోస్ట్ నుంచి వైసీపీ సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు జనసేన నేత కిరణ్ రాయల్.ఆలిండియా గేమింగ్ ఫెడరేషన్, ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఫాంటసీ స్పోర్ట్స్, పలు గేమింగ్ కంపెనీల సీఈఓలు, ఇంటర్నెట్ సర్వీసు ప్రొవైడర్లు, టెలికాం సర్వీసు ప్రొవైడర్లు, డిపార్ట్‌మెంట్ ఆఫ్ టెలికాం ప్రతినిధులతో ఇటీవలే మీటింగ్ కూడా పెట్టి స్ట్రిక్ట్ గా చెప్పేశారు. ఆన్‌లైన్ గేమింగ్, బెట్టింగ్‌కు బానిసలై పలువురు ఆత్మహత్య చేసుకున్న విషయాన్ని ప్రస్తావించారు. గేమింగ్ సంస్థలు జియో ఫెన్సింగ్ పాటించకపోవడాన్ని తీవ్రంగా తప్పుపట్టారు. నిషేధిత గేమింగ్ యాప్‌ల్లో బెట్టింగ్‌లకు పాల్పడుతున్న వారిపై 1930కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో పిలుపునిచ్చింది.

# ఎస్సీ వర్గీకరణపై మాట నిలబెట్టుకుంటున్నాం

- మొదటి పేజీ తరువాయి

చట్టం కూడా తీసుకువచ్చామని గుర్తు చేశారు. జస్టిస్ ఉషా మెహ్రా కమిషన్ కూడా వర్గీకరణ అవసరమని సమర్థించిందని, ఇటీవల జస్టిస్ చంద్రచూడ్ నేతృత్వంలోని ఏడుగురు సభ్యుల ధర్మాసనం కూడా ఇదే విషయాన్ని స్పష్టం చేసిందని తెలిపారు. ఆర్.ఆర్. మిశ్రా కమిషన్ సిఫార్సుల మేరకు ఎస్సీలను గ్రూప్-1, గ్రూప్-2, గ్రూప్-3గా వర్గీకరించామని, జనాభా, వెనుకబాటుతనం ఆధారంగా రిజర్వేషన్లు కల్పిస్తామని చంద్రబాబు వెల్లడించారు. ఈ సందర్భంగా కుల వివక్షత నిర్మూలనకు తెలుగుదేశం ప్రభుత్వం చేసిన కృషిని ఆయన వివరించారు. గ్రామీణ ప్రాంతాల్లో ఎస్సీలు ఎదుర్కొంటున్న వివక్షను రూపుమాపడానికి అనేక జీవోలు జారీ చేశామని, ప్రత్యేక కోర్టులు ఏర్పాటు చేసి, బాధితులకు న్యాయం జరిగేలా చూశామని తెలిపారు.

ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఎస్సీల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టామని, సామాజిక న్యాయం కోసం ఎన్టీ రామారావు చేసిన కృషిని స్మరించుకున్నారు. బాలయోగిని లోక్‌సభ స్పీకర్‌గా, ప్రతిభా భారతిని అసెంబ్లీ స్పీకర్‌గా చేసిన ఘనత తెలుగుదేశం పార్టీదని ఆయన అన్నారు. కాకి మాధవరావును చీఫ్ సెక్రటరీగా నియమించామని గుర్తు చేశారు. రాష్ట్రపతిగా కె.ఆర్. నారాయణన్, అబ్దుల్ కలాంలను ఎన్నుకోవడంలో తెలుగుదేశం పార్టీ కీలక పాత్ర పోషించిందని చంద్రబాబు అన్నారు. ఎన్డీఏ కూటమి సామాజిక న్యాయానికి కట్టుబడి ఉందని, భవిష్యత్తులోనూ ఈ దిశగా కృషి చేస్తామని స్పష్టం చేశారు.తూర్పు కాపులకు కుల ధ్రువీకరణ పత్రాలు ఇవ్వడం లేదన్న సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. జనసేన, బీజేపీలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. నూతన సంవత్సరంలో పి-ఫోర్ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నామని, దీని ద్వారా సమాజంలో పేదరికాన్ని నిర్మూలించడానికి కృషి చేస్తామని పేర్కొన్నారు. చివరగా, ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్డ్ కులాల జాబితాలో బుడగ జంగం కమ్యూనిటీని చేర్చాలని కోరుతూ ప్రభుత్వం ఒక తీర్మానాన్ని ప్రవేశపెట్టింది, దీనిని సభ ఏకగ్రీవంగా ఆమోదించింది.

## నా హృదయం కృతజ్ఞతాభావంతో నిండిపోయింది

- మొదటి పేజీ తరువాయి

దౌత్యవేత్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బ్రిడ్జ్ ఇండియా బృందం ఆయనకు జీవితకాల సాఫల్య పురస్కారాన్ని అందజేసింది. దీనిపై చిరంజీవి సోషల్ మీడియాలో పోస్టు పెట్టారు.

"ఇంతమంది ప్రముఖుల సమక్షంలో ఈ గౌరవం పొందడం పట్ల నా హృదయం కృతజ్ఞతతో నిండిపోయింది. వారి నా గురించి చెప్పిన విషయాలు ఎంతో సంతోషాన్ని కలిగించాయి.

బ్రిడ్జ్ ఇండియా బృందం అందించిన జీవితకాల సాఫల్య పురస్కారం నన్ను ఎంతగానో ఆనందపరిచింది. నా అభిమానులు, రక్తదానంతో నా రక్త సోదరులు, రక్త సోదరీమణులుగా మారిన ప్రతి ఒక్కరికీ, సినీ కుటుంబం, శ్రేయోభిలాషులు, స్నేహితులు, నా కుటుంబ సభ్యులు, నా ప్రయాణానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ, నేను చేపట్టిన మానవతావాద కార్యక్రమాల్లో పాల్గొన్న వారందరికీ నా హృదయపూర్వక ధన్యవాదాలు. ఈ గౌరవం నా పనిని మరింత ఉత్సాహంతో కొనసాగించడానికి నన్ను ప్రేరేపిస్తుంది. మీ అందరి అందమైన అభినందన సందేశాలకు ధన్యవాదాలు" అంటూ చిరంజీవి స్పందించారు. అంతేకాదు, తనకు యూకే పార్లమెంటులో జరిగిన సన్మానం తాలూకు ఫొటోలను కూడా చిరంజీవి పంచుకున్నారు.

## ఛత్తీస్‌గఢ్‌లో భారీ ఎన్‌కౌంటర్లు... 22 మంది నక్సల్స్ మృతి!

- మొదటి పేజీ తరువాయి

సరిహద్దు ప్రాంతంలో పెద్దఎత్తున మావోయిస్టులు ఉన్నారనే సమాచారంతో భద్రతా బలగాలు అడవుల్లో గురువారం ఉదయం నుంచే కూంబింగ్ చేపట్టాయి. ఈ క్రమంలో మావోలు ఎదురుపడి కాల్పులు జరిపారు. దాంతో వారిపై భద్రతా బలగాలు ఎదురుకాల్పులు జరిపాయి. ఈ కాల్పుల్లో మావోయిస్టులకు భారీ నష్టం వాటిల్లినట్లు అధికారులు వెల్లడించారు. ఘటనాస్థలి నుంచి 18 మంది మావోయిస్టుల మృతదేహాలతో పాటు తుపాకులు, భారీగా పేలుడు పదార్థాలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఎదురుకాల్పులు కొనసాగుతున్నాయని, భద్రతా సిబ్బంది వచ్చిన తర్వాతే పూర్తి వివరాలు వెల్లడిస్తామని అధికారులు చెప్పారు. అయితే, ఈ ఎదురుకాల్పుల్లో ఓ జవాను ప్రాణాలు కోల్పోయినట్లు అధికారులు వెల్లడించారు.

ఇక ఇదే సమయంలో కాంకెర్ జిల్లాలోనూ మరో ఎన్‌కౌంటర్ చోటుచేసుకుంది. ఇక్కడ బీఎస్ఎఫ్, డీఆర్జీ బలగాలు సంయుక్తంగా జరిపిన కూంబింగ్ ఆపరేషన్‌లో నలుగురు మావోయిస్టులను మట్టుబెట్టాయి. ప్రస్తుతం రెండు జిల్లాల్లోనూ యాంటీ-నక్సల్స్ ఆపరేషన్ కొనసాగుతుండడంతో మరణాల సంఖ్య పెరిగే అవకాశం ఉందని సమాచారం.


## ఆ కోణం నుంచి చూస్తే మీరొక ఛాంపియన్

- మొదటి పేజీ తరువాయి

ముఖ్యమంత్రి చంద్రబాబు కూడా స్పందించారు. చిరంజీవి గారూ... హార్టీ కంగ్రాచ్యులేషన్స్ అంటూ ట్వీట్ చేశారు. "సాంస్కృతిక నాయకత్వం, ప్రజాసేవలో అత్యుత్తమ కృషికి బ్రిటన్ లో మీకు జీవితకాల సాఫల్య పురస్కారం లభించడం అభినందనీయం. మానవతా దృక్పథ కోణం నుంచి చూస్తే మీరొక ఛాంపియన్. మీరు ఎన్నో జీవితాలను ప్రభావితం చేయడమే కాదు, ఎందరికో స్ఫూర్తిగా నిలిచారు" అంటూ చంద్రబాబు కొనియాడారు.

## ఎస్సీ వర్గీకరణ ఈ స్థాయి వరకు వచ్చిందంటే అందుకు కారణం ఇద్దరు వ్యక్తులు: పవన్ కల్యాణ్

ఏపీ అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణపై చర్చ
ప్రసంగించిన డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్
ఎస్సీ వర్గీకరణ కోసం చంద్రబాబు, మంద కృష్ణ ఎంతో కృషి చేశారన్న పవన్



ఏపీ అసెంబ్లీ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లుపై చర్చ జరిగింది. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణ ఇవాళ ఈ స్థాయి వరకు వచ్చిందంటే అందుకు ఇద్దరు వ్యక్తులు కారణమని... వారు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ అని కొనియాడారు. మంద కృష్ణ మాదిగ ప్రారంభించిన ఉద్యమాన్ని చంద్రబాబు ముందుకు తీసుకెళ్లారని వివరించారు. గతంలో ఎస్సీ వర్గీకరణపై చాలా చర్చలు జరిగాయని, గుర్తింపు లేని కులాలపైనా విస్తృతంగా చర్చలు జరిగాయని వెల్లడించారు. తాను కూడా ఈ విషయంలో ఎంతో ఆసక్తి చూపించానని, ఉన్నతంగా ఆలోచించే దళిత మేధావులను కలిశానని తెలిపారు. తమ పేర్లకు చివర కులాల పేర్లను పెట్టుకోవడం అగ్రవర్ణాల్లోనే చూస్తుంటామని, కానీ మంద కృష్ణ తన పేరు చివరన కులం పేరును పెట్టుకోవడం సాహసోపేతం అని అభివర్ణించారు. ఇక, ఏపీలో మాల కులస్తులు ఎక్కువగా ఉంటారని, తెలంగాణలో మాదిగలు ఎక్కువగా ఉంటారని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. అదే విధంగా ఇతర రాష్ట్రాల్లోనూ ఆయా కులాల జనాభాలో తేడాలు ఉన్నాయని తెలిపారు.

ఇలా ఒక్కో చోట ఒక్కో కులం ఆధిక్యంలో ఉందని, ఈ నేపథ్యంలో వర్గీకరణ చేయడం అనేది ఎంతో సమతుల్యంతో చేయాల్సిన పని అని అభిప్రాయపడ్డారు. చంద్రబాబు నాయకత్వంలోని ఎన్డీయే కూటమి ప్రభుత్వం తీసుకువచ్చిన ఎస్సీ వర్గీకరణ బిల్లును జనసేన తరఫున మనస్ఫూర్తిగా అంగీకరిస్తున్నామని పవన్ కల్యాణ్ తెలిపారు.

## క్రికెట్ స్టేడియంకు వైఎస్ఆర్ పేరు తొలగింపు...

### స్టేడియం వద్ద వైసీపీ నేతల ఆందోళన

- మొదటి పేజీ తరువాయి

నిరసనలను ఉద్ధృతం చేస్తామంటున్నారు. ఇక ఈ స్టేడియంలో మార్చి 24, 30 తేదీలలో ఐపీఎల్ మ్యాచ్‌లు ఉన్న విషయం తెలిసిందే. దీంతో స్టేడియం వద్ద పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

## ఏపీలో కొత్త ఆవిష్కరణలకు కృషి చేస్తాం

- మొదటి పేజీ తరువాయి

కాగా, బుధవారం నాడు దేశ రాజధాని ఢిల్లీలో బిల్ గేట్స్ తో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమావేశమైన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా గేట్స్ ఫౌండేషన్‌తో రాష్ట్రానికి సంబంధించి పలు ఒప్పందాలు జరిగాయి.

### ఏపీ శాసన సభ్యులపై స్పీకర్ షాకింగ్ కామెంట్స్..

## దొంగల్లా వచ్చి వెళ్తున్నారంటూ ఫైర్

- మొదటి పేజీ తరువాయి

ఎమ్మెల్యేలు సభలో కనిపించడంలేదన్నారు. ప్రజలు ఎన్నుకున్న ప్రతినిధులు ఇలా చేయడమేంటని ప్రశ్నించారు. వైసీపీ సభ్యులను ఉద్దేశించి స్పీకర్ చేసిన ఈ వ్యాఖ్యలు సంచలనంగా మారాయి. గవర్నర్ ప్రసంగం తర్వాత వైసీపీకి చెందిన ఏడుగురు ఎమ్మెల్యేలు సంతకాలు చేసి సభలో నుంచి వెళ్లిపోయారు. దీనిపై సీరియస్ అయిన స్పీకర్ అయ్యన్నపాత్రుడు.. తన దృష్టిలో ఆ ఎమ్మెల్యేలకు అంత అవసరంలేదన్నారు. ప్రజలు ఎన్నుకున్న నేతలుగా సభకు హాజరై మాట్లాడవచ్చని సూచించారు. ప్రశ్నలు అడిగిన సభ్యులు కూడా కొంతమంది సభలో నుంచి మధ్యలోనే వెళ్లిపోతున్నారని విమర్శించారు. తాము అడిగిన ప్రశ్నలకు ప్రభుత్వం చెప్పే జవాబు ఏంటని తెలుసుకోకుండా వెళ్లిపోతున్నారని చెప్పారు. ఇటువంటి సంప్రదాయం మంచిది కాదని స్పీకర్ అయ్యన్నపాత్రుడు చెప్పారు. ఆపై అటెండెన్స్ రిజిస్టర్‌లో సంతకాలు చేసిన తర్వాత సభలో కనిపించని ఏడుగురు ఎమ్మెల్యేల పేర్లను స్పీకర్ చదివి వినిపించారు.

## దుర్యోధనుడిగా అదరగొట్టిన రఘురామకృష్ణరాజు.. అభినందించిన చంద్రబాబు, పవన్

- మొదటి పేజీ తరువాయి

ప్రాంగణమంతా మార్మోగింది. తమ తమ స్థానాల్లో నిల్చొని రఘురామకు స్పీకర్ అయ్యన్నపాత్రుడు, చంద్రబాబు పవన్, మంత్రి నారా లోకేశ్ చప్పట్లతో అభినందించారు.

సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా యలమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్, ఎచ్చెర్ల ఎమ్మెల్యే ఈశ్వరావులు హాస్య నటనతో ఆకట్టుకున్నారు. ఇరువురు ఎమ్మెల్యేలు పాటలతో హాస్యం పండించారు. ఎమ్మెల్యేల నటనకు ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ తదితరులు కడుపుబ్బా నవ్వుకున్నారు. పల్నాటి బాలచంద్రుడి వేష ధారణలో మంత్రి కందుల దుర్గేష్ అదరగొట్టారు. వేషధారణ, అద్భుతమైన డైలాగ్‌లతో అందరినీ ఆకర్షించారు. దుర్గేష్ ప్రదర్శనకు సభ్యుల నుంచి ప్రశంసలు వెల్లువెత్తాయి.

## రానా, విజయ్ దేవరకొండ సహా పలువురు నటులపై కేసు

- మొదటి పేజీ తరువాయి

సోషల్ మీడియా ఇన్ ఫ్లూయెన్సర్లపై కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నారు. తాజాగా మియాపూర్ పోలీసులు మరో 25 మంది సెలబ్రిటీలపై కేసు నమోదు చేశారు. ప్రదీప్ శర్మ అనే వ్యక్తి ఫిర్యాదు మేరకు టాలీవుడ్ హీరోలు దగ్గుబాటి రానా, విజయ్ దేవరకొండలతో పాటు మొత్తం 25 మందిపై కేసు నమోదు చేశారు. ఇందులో నటీనటులు, యూట్యూబర్లు ఉన్నారు. కేసు నమోదైన ప్రముఖులలో ప్రకాశ్ రాజ్, మంచు లక్ష్మి, ప్రణీత, శ్రీముఖి, రీతూ చౌదరి, యాంకర్ శ్యామల, నీతూ అగర్వాల్, విష్ణుప్రియ, వర్షిణి, అనన్య నాగళ్ల, సిరి హనుమంతు, వసంతి కృష్ణన్, శోభాశెట్టి, అమృత చౌదరి, నయని పావని, నేహా పఠాన్, పద్మావతి, పండు, ఇమ్రాన్‌ఖాన్, హర్ష సాయి, బయ్యా సన్నీ యాదవ్, టేస్టీ తేజ, బండారు సుప్రీత తదితరులు ఉన్నారు. వీరిలో టేస్టీ తేజ మంగళవారం పంజాగుట్ట పోలీసుల ఎదుట విచారణకు హాజరయ్యారు. గురువారం యాంకర్ విష్ణుప్రియ పంజాగుట్ట పోలీస్ స్టేషన్ కు వెళ్లారు. యూట్యూబర్లు హర్ష సాయి, పరేషాన్ భాయ్స్ ఇమ్రాన్ అరెస్టు భయంతో దుబాయ్ కి పారిపోయారని ప్రచారం జరుగుతోంది.

పెన్ పవర్
ప్రకాశం

# బ్రహ్మోత్సవ ఏర్పాట్లను పరిశీలించిన డిఎస్పీ

**కొనకనమిట్ల పెన్ పవర్ మార్చి 20**

వెలుగొండ వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవ ఏర్పాట్లను దర్శి డి.ఎస్పీ లక్ష్మీనారాయణ గురువారం పరిశీలించారు.ముందుగా దేవాలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.3 రోజుల పాటు జరిగే ఈ బ్రహ్మోత్సవాల్లో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా భక్తులు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని కోరారు.బ్రహ్మోత్సవాల్లో జరుగుతున్న ఏర్పాట్ల గురించి ఆలయ కమిటీ సభ్యులను అడిగి తెలుసుకున్నారు.స్వామి వారి దర్శనానికి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఏర్పాట్లను చెయ్యాలని సూచించారు.బ్రహ్మోత్సవాలకు వచ్చే ప్రజలు ట్రాఫిక్ కి అంతరాయం కలుగకుండా పోలీస్ శాఖకు సహకరించాలని కోరారు.బ్రహ్మోత్సవాలలో



ప్రశాంతతకు విఘాతం కలిగిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో డి.ఎస్పీ వెంట సీ.ఐ వెంకటేశ్వర్లు,ఎస్.ఐ రాజ్ కుమార్ పాల్గొన్నారు.



# పగిలిన పైప్ లైన్ రోడ్లపై వృధాగా నీటి ప్రవాహం

## పైపులైన్లను మరమ్మతులు చేపట్టి నీళ్లు ఇవ్వాలి



**చంద్రశేఖరపురం పెన్ పవర్ మార్చి 20**

చంద్రశేఖరపురం మండలంలోని పెద్ద రాజుపాలెం పంచాయితీ పరిధిలోని ఆర్ అండ్ బి రోడ్ నుండి ఎగువపల్లి గ్రామమునకు పోయే త్రాగునీటి పైపులు పగిలిపోయి నీరు వృధాగా బయటకి ప్రవహిస్తుందని నీటి ప్రవాహంతో వాహనాలు రాకపోకులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని వెంటనే పైపులైను మరమ్మతు చేపట్టి శాశ్వత చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. ప్రభుత్వం గ్రామ ప్రజలకు త్రాగునీటి సమస్య తలెత్తకుండా మంచినీటి సరఫరా అందేందుకు బోర్ వెల్స్ వేశారు కరెంటు ఉన్న సమయంలో 24 గంటలు ఆ బోరు ఆడుతూనే ఉంటుందని గ్రామస్తులు తెలిపారు బోరు సమీపంలో మూడు నెలల పాటు పైపులు పగిలిపోయి నీరు ప్రవహిస్తున్న పట్టించుకోవటం లేదని గ్రామస్తులు తెలిపారు నీరు నిల్వ ఉండటం వలన రోడ్డు గుంతలు పడి వాహనదారులకు రాకపోకలకు ఇబ్బందులు కలుగుతున్నాయని అన్నారు ఈ విషయాన్ని ఆర్ డబ్ల్యూ ఎస్ ఏఈ మోహన్ రావుకు మరియు పంచాయతీ కార్యదర్శి సుధాకర్ రెడ్డికి చాలాసార్లు తెలియపరిచినప్పటికీ పైపులైను ను మరమ్మతు చేపట్టకుండా ఒకరిపై ఒకరు చెప్పుకుంటున్నారని గ్రామస్తులు తెలిపారు ప్రభుత్వము ప్రతిష్టాత్మకంగా రాష్ట్రంలో త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా పరిష్కరించాలని తెలిపినప్పటికీ క్షేత్రస్థాయిలో కనిపించడం లేదని తెలిపారు ఇప్పటికైనా అధికారులు స్పందించి వీలైనంత తొందరగా పైప్ లైన్ మరమ్మతు చేపట్టి శాశ్వత పరిష్కారం చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు అలాగే ఎగువపల్లి గ్రామము వరకు వేసిన స్ట్రీట్ లైట్లు నాలుగు నెలల నుండి నిరుపయోగముగా ఉన్నాయి స్ట్రీట్ లైట్లు మరమ్మత్తులు చేపట్టాలని పంచాయతీ కార్యదర్శికి ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోవడంలేదని కొన్ని చోట్ల 24 గంటలు బజార్లలో వీధిలైట్లు వెలుగుతూనే ఉన్నాయి ఎవరు పట్టించుకునే దాఖలాలు కనిపించడం లేదని గ్రామస్తులు తెలిపారు ఇప్పటికైనా అధికారులు స్పందించి వెంటనే పరిష్కరించాలని గ్రామస్తులు కోరారు.

# మీటర్ రీడర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలి



**కార్పొరేషన్ పెన్ పవర్, ఒంగోలు మార్చి 20**



ఎట్టి పరిస్థితుల్లో స్మార్ట్ మీటర్లు బిగించేది లేదని నారా లోకేష్ ఎన్నికల ముందు ఇచ్చిన హామీని మరచి ప్రస్తుతం ఇండ్లకు కూడా బిగించే ప్రయత్నం చేయటం అన్యాయం అని మీటర్ రీడర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలని ఏఐటియుసి జిల్లా కార్యదర్శి కొత్తకోట వెంకటేశ్వర్లు కోరారు. మీటర్ రీడర్స్ రాష్ట్ర యూనియన్ పిలుపుమేరకు గురువారం ఒంగోలులో ఏడు డివిజన్ల పరిధిలోని మీటర్ రీడర్స్ ఏఐటీయూసీ జిల్లా నాయకత్వం ఆధ్వర్యంలో ఎలక్ట్రిసిటీ ఎస్ ఇ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ధర్నాకు వంద మందికి పైగా మీటర్ రేటు హాజరయ్యారు. ధర్నాను ఉద్దేశించి కొత్తకోట వెంకటేశ్వర్లు మాట్లాడుతూ స్మార్ట్ మీటర్ల బిగింపు వలన దాదాపు 15 సంవత్సరాలుగా మీటర్ రీడర్స్ గా పనిచేస్తున్న కార్మికుల ఉపాధికి గండి పడుతుందన్నారు. పీస్ రేట్ కింద వారికిచ్చే రేటులో కూడా కార్మికుల నుండి కాంట్రాక్టర్లు నిలువు దోపిడీ చేస్తున్నారన్నారు. ఏఐటియుసి సహాయ కార్యదర్శి శ్రీరామ్ శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న 13 జిల్లా కార్యాలయాలకు అదనంగా 13 కార్యాలయాలు రానున్నందున మీటర్ రీడర్స్ గా పనిచేస్తున్న కార్మికులను కొత్త కార్యాలయాల్లో నియామకం జరపాలన్నారు. ఇంకా మిగిలిన కార్మికులు ఉంటే ప్రభుత్వ కార్యాలయాలలో వేలాదిగా ఉన్న ఖాళీలలో వారిని భర్తీ చేసి న్యాయం చేయాలన్నారు. ధర్నా అనంతరం మీటర్ రీడర్స్ ఏడు డివిజన్లో కార్మికులను తీసుకొని ఎస్ఈ కి ఇచ్చారు. కార్యక్రమంలో యూనియన్ జిల్లా అధ్యక్షుడు రత్నరాజు కార్యదర్శి కుంచాల సిద్దయ్య, ట్రెజరర్ సాజిత్, ఉపాధ్యక్షులు బోప్పరాజు నారాయణ, వర్కింగ్ ప్రెసిడెంట్ సతీష్ కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ హుస్సేన్ మాలాద్రి, మస్తాన్, శీను, పిచ్చయ్య, రవి, శివ ప్రసాదు, సిద్దయ్య, తదితరులు పాల్గొన్నారు.

### మత్స్య కారుల అభివృద్ధి పథకాలపై

# మాగుంట ప్రశ్న

**కలెక్టరేట్ ఒంగోలు, పెన్ పవర్ మార్చి 20**



ఆంధ్రప్రదేశ్, ప్రకాశం జిల్లాలో ప్రధానమంత్రి మత్య సంపద యోజన పథకం క్రింద గత 5 సంవత్సరాలలో ప్రాజెక్టుల అమలు, కేటాయించిన - వాడిన నిధులు, లబ్దిదారులు, నైపుణ్య పెంపుకు శిక్షణ మరియు అవగాహన కార్యక్రమాల అమలు గురించి ప్రస్తుత పార్లమెంటు సమావేశాలలో ఒంగోలు పార్లమెంటు సభ్యులు, మాగుంట శ్రీనివాసులురెడ్డి అడిగిన ప్రశ్నకు కేంద్ర మత్య, పశుసంవర్ధక, పాడిపరిశ్రమ శాఖ సహాయక మంత్రి, జార్జ్ కురియన్ సమాధానమిచ్చారు. కేంద్ర మత్య మంత్రిత్వ శాఖ ప్రధానమంత్రి మత్య సంపద యోజన పథకాన్ని 2020-21 నుండి 2024-25 వరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మత్య పరిశ్రమ, చేపల ఉత్పత్తిదారుల అభివృద్ధికై 39 రకాల యూనిట్లకు రూ.2,399 కోట్ల వ్యయంతో పనులకు ఆంధ్రప్రదేశ్ ప్రతిపాదనలు ఆమోదించడం జరిగిందని, అందులో రూ.559 కోట్లు కేంద్రం వాటాయని తెలిపారు. గత ఐదు సంవత్సరాలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 3,17,558 మత్యకారులు లబ్ది పొందగా, ప్రకాశం జిల్లాలో 13,203 మంది లబ్ది పొందారని, 525 మత్యకారులకు శిక్షణ మరియు 7,750 మందికి అవగాహన కార్యక్రమాలు జరిగాయని మరియు ప్రకాశం జిల్లాలో 30,345 యూనిట్లు మంజూరు కాగా, 19,441 యూనిట్లు పూర్తయ్యాయని తెలిపారు. పై పథకం క్రింద కేంద్ర మత్య, మంత్రిత్వ శాఖ, పశు సంవర్ధక - పాడిపరిశ్రమ శాఖలు "శిక్షణ - అవగాహన - ప్రకటన %--% సామార్థ్యం పెంపు" కార్యకలాపాలను నూరు శాతం కేంద్ర సహాయంతో అమలు చేయుచున్నదని, దీన్ని నేషనల్ ఫిషరీస్ డెవలప్మెంట్ బోర్డు పర్యవేక్షిస్తుందని కేంద్ర మంత్రి తెలియజేశారు.

### జిల్లాసమగ్రాభివృద్ధికి రూ 10 వేల కోట్ల

# నిధులు కేటాయించాలి

## - సిపిఎం ధర్నాలో పలువురు వక్తలు

**కలెక్టరేట్ ఒంగోలు, పెన్ పవర్ మార్చి 20**





వెనుకబడిన జిల్లాగా గుర్తించిన ప్రకాశం జిల్లా సమగ్ర అభివృద్ధికి పదివేల కోట్లు నిధులు కేటాయించాలని, వెలుగొండ ప్రాజెక్టును సత్వరం పూర్తి చేయాలని జిల్లాలోని పెండింగ్ ప్రాజెక్టులకు నిధులు కేటాయించాలని డిమాండ్ చేస్తూ సిపిఎం; ప్రకాశం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గురువారం నాడు కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. పార్టీ జిల్లా కమిటీ సభ్యులు జి రమేష్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సిపిఎం దశాబ్దకాలం అనేక ఉద్యమాలు, జైలుశిక్షల ఫలితంగా వెనుకబడిన జిల్లాగా ప్రకటించిన కేంద్రం, జిల్లా వెనుకబాటుతనాన్ని రూపుమాపే దిశగా నిధులు కేటాయించలేదని, పాలకవర్గాలు సైతం జిల్లా అభివృద్ధిని విస్మరించారని, పలువురు వక్తలు దుయ్యబట్టారు. జిల్లా అభివృద్ధి చెందాలంటే నిధులు కేటాయించాలని, దామాషా ప్రకారం నిధులు రాబట్టేందుకు; ప్రజాప్రతినిధులు ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని, ప్రజాభివృద్ధిని విస్మరిస్తే ప్రజా ఉద్యమం తప్పదని పార్టీ; నేతలు తీవ్రంగా హెచ్చరించారు. జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పూనాటి ఆంజనేయులు మాట్లాడుతూ ప్రకాశం జిల్లాలో గ్రానైట్, ఆక్వా, పొగాకు వంటి వనరుల ద్వారా ప్రభుత్వ ఖజానాకు ఏటా 20 వేల కోట్లు జమ అవుతున్నాయని, జిల్లా ప్రజానీకానికి చెందిన ఈ సంపదలో జిల్లా వాటాగా రూ; పదివేల కోట్లు ఒకే విడత; ప్యాకేజీగా అందిస్తే జిల్లాలో వెలుగొండ, సంగమేశ్వరం, పాలేటిపాడు, గుండ్లకమ్మ వంటి సాగునీటి ప్రాజెక్టులు పూర్తయి వ్యవసాయం అభివృద్ధి చెందటంతోపాటు, తాగునీటి సమస్య పరిష్కారం అవుతుందని పేర్కొన్నారు. దీంతోపాటు పారిశ్రామికంగా అభివృద్ధి పొంది జిల్లా అన్నింటా ప్రగతిని సాధిస్తుందన్నారు. విద్యారంగంలోనూ. ఉపాధి అవకాశాలలోను, అటు పారిశ్రామికంగానూ అన్నింటా వెనుకబడిన ప్రకాశం జిల్లా బీపీ,షుగర్ వంటి వ్యాధుల్లో అగ్రభాగాన ఉన్న అంశాన్ని సందర్భంగా గుర్తు చేశారు.కారణం ఉపాధి హక్కు అవకాశాలు కరువై మానసిక ఒత్తిడికి గురైన ప్రజలు వ్యాధుల బారిన పడుతున్నారని విశ్లేషించారు. సాగునీటి వనరులు లేక వ్యవసాయం అభివృద్ధి చెందక ఉపాధి అవకాశాలు కరువై ఏటా 5 లక్షల మంది ఉపాధి కోసం వలస పోతున్నారని పేర్కొన్నారు. ఇదిలా ఉండగా రాష్ట్ర బడ్జెట్ రూ లక్ష కోట్ల అప్పులతో రూపొందించటం ప్రజలను అప్పుల లోకి నెట్టే చర్యగా విమర్శించారు, రాజధాని నిర్మాణానికి రాష్ట్రం రూ 46 వేల కోట్ల అప్పు చేయటం ప్రజలకు మరో భారంగా పరిణమిస్తుందని, కేంద్రం ప్రకటించిన రూలక్ష కోట్ల గ్రాంట్ కోసం ముఖ్యమంత్రి కేంద్రంపై ఒత్తిడి తేవాలని డిమాండ్ చేశారు. ధర్నా ను ఉద్దేశించి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పూనాటి ఆంజనేయులు, కార్యదర్శివర్గ సభ్యులు కంకణాల ఆంజనేయులు, సీనియర్ నాయకులు పెంట్యాల హనుమంతరావు, జిల్లా కమిటీ సభ్యులు పి వెంకటరావు, కెజి మస్తాన్, కంకణాల రమాదేవి, పెంట్యాల కల్పన మాట్లాడారు. ఈ కార్యక్రమం లో; జుజ్జూరు జయంతి బాబు, కాలం సుబ్బారావు,వి బాలకోటయ్య, బంకా సుబ్బారావు, వెల్లంపల్లి ఆంజనేయులు, టంగుటూరు రాము, ఉబ్బ ఆదిలక్ష్మి, పల్లాపల్లి ఆంజనేయులు, కిలారి పెద్దబ్బాయి,టి శ్రీకాంత్, ఎస్ స్వామి రెడ్డి, నెరుసుల వెంకటేశ్వర్లు, వి.మోజస్, తంబి శ్రీనివాసులు, టి మహేష్, కె ఎఫ్ బాబు,యస్. డి హుస్సేన్, కంకణాల వెంకటేశ్వర్లు, ఎస్ కె అమీర్ ఉబ్బ వెంకటేశ్వర్లు, దామా శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ మృతి



గిద్దలూరు పెన్ పవర్ మార్చి20

గిద్దలూరు కు చెందిన ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ గా విధులు నిర్వహిస్తూ గురువారం తెల్లవారుజామున అనారోగ్యం తో మృతి చెందాడు గిద్దలూరు పట్టణంలోని రజక వీధిలో నివాసం ఉంటున్న కిషోర్ ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ కనిగిరిలో వీధులు నిర్వహిస్తున్నాడు .అయితే గురువారం తెల్లవారుజామున కొన్ని అనారోగ్య కారణాల వలన మృతి చెందాడు. దెంతో కుటుంబ సభ్యులకు సమాచారం తెలియటం తో దుఃఖ సాగరంలో మునిగిపోయారు. కిషోర్ పార్థీవదేహానికి అటవీశాఖ అధికారులు, సిబ్బంది ఘనంగా నివాళులర్పించారు.

# ఆపద వేళ ఆసరా సభ్యుడి రక్తధానం



ఆర్ సి ఇన్ చార్జీ యర్రగొండపాలెం పెన్ పవర్ మార్చి 20

మండలంలోని సుద్దకురవతాండాకు చెందిన ఓ వ్యక్తి కి అత్యవసరంగా రక్తం అవసరం కావడంతొ ఆసరా ట్రస్ట్ సభ్యుడు శ్రీనివాస్ నాయక్ రక్తదానం చేసి ఆదుకున్నాడు.వివరాల మేరకు సుద్దకురవతాండాకు చెందిన నాగునాయక్ ఆరోగ్యం బాగలేక స్దానిక రవీంద్రా ఉదయ్ హాస్పటల్ లో వైధ్యం పోందుతున్నాడు. రక్తకణాలు తగ్గడంతో సోషల్ మీడియా ద్వారా అభ్యర్ధించారు.వెంటనే స్పందించిన ఆసరా ట్రస్ట్ సమయానికి రక్తదానం చేసారు.ఈ సందర్భంగా సంస్ద సభ్యులను వైధ్యులు అభినందించారు.ఈ కార్యక్రమంలో బాణావత్ రవినాయక్ ,గోపాల్ నాయక్ ,బద్దునాయక్ తదితరులు పాల్గోన్నారు.

## మాజీ ఎంపిపి దప్పిలి లక్ష్మమ్మ దశదిన కార్యక్రమంలో పాల్గోన్న ఎమ్మెల్యే ముత్తుముల





గిద్దలూరు పెన్ పవర్ మార్చి 20

గిద్దలూరు పట్టణం, నరవ రోడ్డులోని ఆనంద నిలయంలో మాజీ ఎంపీపీ కీ. శే. దప్పిలి లక్ష్మమ్మ దశదిన కార్యక్రమం సందర్భంగా ఏర్పాటు చేసిన సంస్మరణ సభలో గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి పాల్గోన్నారు.. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఆయన మాట్లాడుతూ ఆమె సేవలను కొనియాడారు. లక్షమమ్మ గొప్ప రాజకీయ కుటుంభం నుంచి వచ్చి వారి ఆశయాలను పుణికి పుచ్చుకుని రాజకీయాల్లో పాల్గొని ఎంపిపిగా ఎన్నికయ్యారని అమెసేవలు నిరూపమానమన్నారు. లక్ష్మమ్మ భర్త దప్పిలి పాండురంగారెడ్డి ఎమ్మెల్సీ గా ఎమ్మెల్యే గా ఘన కీర్తిని ఆర్జించి అజాత శత్రువుగా పేరు గాంచారన్నారు. కాకుండా ఇద్దరు కుమారులు గిద్దలూరు సర్పంచ్ లుగా అందించారని. దప్పిలివంశానికి ఈనియోజకవర్గంలో ప్రత్యేక పేరు ప్రతిష్టలు నెలకొన్నాయని పేర్కొన్నారు. ఆమె నిరంతరం ప్రజాసేవలో కొనసాగారని , మహిళా సంఘం అధ్యక్షురాలిగా , పుట్టపర్తి సాయి సేవకురాలిగా 100 సంవత్సరాలు జీవవయాత్ర సాగించి శివైక్యాం పొందారని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు, పట్టణ నాయకులు తదితరులు పాల్గోన్నారు.

## సీసీ కెమెరాలు , డ్రోన్ కెమెరా ఏర్పాటుకు

# దాతలు సహకారం అందించాలి

కొమరోలు పట్టణంతోపాటు అన్ని గ్రామాలలో దాతల సహకారంతో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని జిల్లా ఎస్పీ ఆదేశం.

కొమరోలు, తాటిచెర్ల మోటు, నారాయణ పల్లె తదితర గ్రామాలలో ఇప్పటికే సీసీ కెమెరాలు ఏర్పాటు.

మిగిలిన అన్ని గ్రామాలలో సీసీ కెమెరాల ఏర్పాటుకు దాతలు సహకరించాలి.

దొంగతనాలు, నేరాలు, ఆకతాయిల ఆగదాలను అరికట్టేందుకు, రోడ్డు ప్రమాదాల కేసులను ఛేదించేందుకు సీసీ కెమెరాలు దోహదం.

పాత్రికేయుల పరిచయ కార్యక్రమంలో కొమరోలు ఎస్సై జక్కుల నాగరాజు.





కొమరోలు పెన్ పవర్ మార్చి 20.

కొమరోలు పట్టణంతోపాటు మండలంలోని అన్ని గ్రామాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయుటకు దాతలు గ్రామ పెద్దలు సహకరించాలని కొమరోలు ఎస్సై జక్కుల నాగరాజు విజ్ఞప్తి చేశారు. కొమరోలు పోలీస్ స్టేషన్లో ఏర్పాటుచేసిన పాత్రికేయుల పరిచయ కార్యక్రమం సందర్భంగా ఎస్సై నాగరాజు మాట్లాడుతూ, జిల్లావ్యాప్తంగా అన్ని మండలాలలో దాతల సహకారంతో సీసీ కెమెరాలు ఏర్పాటు, డ్రోన్ కెమెరా ఏర్పాటు చురుకుగా సాగుతున్నదని ఆయన తెలిపారు. అదేవిధంగా కొమరోలు మండలంలో కూడా దాతల సహకారంతో సీసీ కెమెరాలు, డ్రోన్ కెమెరా ఏర్పాటు చేయుటకు కృషి చేయాలని కోరుతూ జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ ఐపీఎస్ ఆదేశించారని ఎస్సై తెలిపారు. ఇప్పటికే కొమరోలు పట్టణంలో దాతల సహకారంతో 17 సీసీ కెమెరాలు ఏర్పాటు జరిగిందని, అలాగే తాటిచెర్ల మోటులో కూడా మరో 10 వరకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేశామని, ఇటీవల నారాయణ పల్లి గ్రామంలో ఆ గ్రామంలోని దాతల సహకారంతో రామాలయం వద్ద, గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినట్లుగా ఆయన తెలిపారు. కొమరోలు పట్టణంలో మరికొన్ని సీసీ కెమెరాలు ఏర్పాటు చేయవలసి ఉన్నదని ,ముఖ్యంగా రోడ్ల కూడల్ల లో ఒకటికి మించి సీసీ కెమెరాలు ఏర్పాటు చేయవలసిన అవసరము ఉన్నదని ఆయన తెలిపారు. మండలంలోని అన్ని గ్రామాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయవలసిన ఆవశ్యకత ఉందదని, అలాగే డ్రోన్ కెమెరా కూడా ఏర్పాటు చేయవలసి ఉన్నదని ,అందువల్ల ఆయా గ్రామాలలోని దాతలు ,గ్రామ పెద్దలు తమ వంతు సహకారం అందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. దొంగతనాలు, ఇతర నేరాలు, ఆకతాయిల ఆగడాలను అరికట్టడానికి, రోడ్డు ప్రమాదాల కేసులను త్వరలో ఛేదించేందుకు సీసీ కెమెరాలు డ్రోన్ కెమెరా ఎంతగానో ఉపయోగపడ గలవని ఆయన పేర్కొన్నారు. దొంగతనాలు, నేరాలు జరిగిన తరువాత కేసులు నమోదు చేయడం వాటిపై దర్యాప్తు చేయడం కంటే దొంగతనాలు, నేరాలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవడం ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు. సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడంతో ఇటీవల జరిగిన కొన్ని కేసులను, అలాగే రోడ్డు ప్రమాదాల కేసులను త్వరగా చేదించగలిగామని ఆయన తెలిపారు. కొమరోలు పట్టణంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసిన తర్వాత ఒక్క చిన్న నేరం, దొంగతనం కూడ జరగలేదని ఆయన ఉదహరించారు .

సీసీ కెమెరాలు, డ్రోన్ కెమెరా మూడవ నేత్రంగా పనిచేస్తూ, నేరస్తుల రాకపోకలు, వారి ఆగడాలు ,వారి కదలికలను రికార్డు చేస్తాయని, కొమరోలు పట్టణంతోపాటు మండలంలోని గ్రామాలలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు ,డ్రోన్ కెమెరాను ను పోలీస్ స్టేషన్ లో ఏర్పాటుచేసిన మానిటర్ కు అనుసంధానం చేసి ,అనునిత్యం మానిటర్ ను పరిశీలిస్తూ, పర్యవేక్షిస్తూ ఉంటామని ఆయన వివరించారు. అందువల్ల ప్రజలు కూడా నేరాలు దొంగతనాల నియంత్రణకు అవసరమైన సీసీ కెమెరాల ఏర్పాటుకు తమ వంతు పూర్తి సహకారం అందించాలని మండలంలోని దాతలకు, గ్రామాల పెద్దలకు ఎస్సై విజ్ఞప్తి చేశారు. సీసీ కెమెరాలు డ్రోన్ కెమెరా ఏర్పాటుకు సహకరించిన దాతల పేర్లను కొమరోలు పోలీస్ స్టేషన్ లో డిస్ప్లే చేయడంతో పాటు, వారికి చిరు సన్మానం కూడా చేయడం జరుగుతుందని ఎస్ఐ నాగరాజు తెలిపారు.

# సిపిఐ నేత మోరుబోయిన వెంకట కొండయ్య మృతి

## వెంకట కొండయ్య మృతి పార్టీకి తీరని లోటు

## సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మౌలాలి, పి.ప్రభాకర్ నివాళులర్పించిన సిపిఐ నాయకులు





చంద్రశేఖరపురం పెన్ పవర్ మార్చి 20

చంద్రశేఖరపురం మండలంలోని నల్లమడుగుల గ్రామమునకు చెందిన భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) మండల సమితి మరియు జిల్లా సమితి సభ్యులు కామ్రేడ్ మోరుబోయిన వెంకటకొండయ్య అనారోగ్యంతో మృతి చెందారు ఈ విషయం తెలుసుకున్న జిల్లా కార్యవర్గ సభ్యులు సయ్యద్ మౌలాలి, పి ప్రభాకర్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి షేక్ వై పెద్ద మస్తాన్ సిపిఐ నాయకులు వెంకట కొండయ్య పార్థివదేహాన్ని దర్శించి ఎర్రజెండా కప్పి పూలమాలలు వేసి ఘనముగా నివాళులర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీలో ఏ పని అప్పజెప్పినా వీర సైనికుడిగా పనిని స్వీకరించి పూర్తి చేసేవారని అన్నారు. ప్రజా సంఘాలు పార్టీలో వివిధ బాధ్యతలు నిర్వర్తించిన వెంకట కొండయ్య తన జీవితం మొత్తాన్ని పార్టీకి అంకితం చేశారని కొనియాడారు గత 25 సంవత్సరాల నుండి సిపిఐ పార్టీలో ఉంటూ పార్టీ నిర్ణయాలకు అనుకూలంగా నడుస్తూ పార్టీ ఇచ్చిన ప్రతి కార్యక్రమంలో చురుగ్గా పాల్గొనేవాడని ఆయన మరణము కమ్యూనిస్టు పార్టీకి తీరనిలోటని అన్నారు రైతు సంఘ ఉద్యమాలలో వ్యవసాయ కార్మిక ఉద్యమాలలో అనేక పోరాటాలలో పాల్గొని ముందుండి నడిపించిన వ్యక్తి వెంకట కొండయ్య అని అన్నారు మండలంలో ప్రజలకు ఏ సమస్య వచ్చిన ఆ సమస్య పరిష్కారం అయ్యేంతవరకు పోరాటం చేసే వారని కొనియాడారు అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చి ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు నివాళులులర్పించిన వారిలో సిఎస్పురం మండల సిపిఐ ప్రధాన కార్యదర్శి ఎస్.కె వై పెద్ద మస్తాన్, సిపిఐ జిల్లా సమితి సభ్యులు సుబ్బారావు, సూరిబాబు, మండల సిపిఐ నాయకులు రాగి గురవయ్య, ఎర్రబల్లి మౌలాలి తదితరులు పాల్గొన్నారు.

# క్విస్ విద్యార్థుల ప్రాజెక్ట్ కి మొదటి బహుమతి

## - జేఎన్ టీయూ కే ఫెస్ట్ లో ప్రదర్శన



కార్పొరేషన్ పెన్ పవర్, ఒంగోలు మార్చి 20

క్విస్ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థుల ప్రాజెక్ట్ లు జాతీయ స్థాయిలో గుర్తింపు పొందుతున్నాయి. ఈసీఈ విద్యార్థులు రూపొందించిన సర్వే లైన్స్ స్పై కెమెరా కార్ ప్రాజెక్టుకు యూనివర్సిటీ లెవెల్ లో బహుమతి లభించింది. జేఎన్ టీయూ కాకినాడలో నిర్వహించిన నేషనల్ లెవెల్ టెక్ ఫెస్ట్ లో ఈ ప్రాజెక్ట్ ను ప్రదర్శించగా మొదటి బహుమతి లభించింది. క్విస్ ఇంజనీరింగ్ కళాశాలలో ఈసీఈ మూడో సంవత్సరం చదువుతున్న నల్లమెల్లి జానకి రామారెడ్డి, బీ ఎస్ జసవరాజ్, బి. కోటేశ్వరరావు, వైఆర్ ఎల్వీ రాకేశ్ లు ఈ ప్రాజెక్ట్ ని తయారు చేశారు. ఈ ప్రాజెక్ట్ మిలటరీ ఆపరేషన్స్, అండర్ కవర్ ఆపరేషన్స్, మైనింగ్ లాంటి వాటిల్లో ఉపయోగించవచ్చని విద్యార్థులు తెలియజేశారు. బహుమతి సాధించిన విద్యార్థులను క్విస్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ సూర్య కల్యాణ్ చక్రవర్తి, ఎగ్జిక్యూటివ్ వైస్ ఛైర్మన్ డాక్టర్ శ్రీ గాయత్రి అభినందించారు. ఈ సందర్భంగా క్విస్ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వై.వి. హనుమంతరావు ఈసీఈ హెచ్ వోడీ డాక్టర్ హిమబిందు, ప్రాజెక్ట్ మెంటార్స్ ఉమామహేశ్వర్, శ్రీకాంత్, కరుణాకర్ లను అభినందించారు.

# ఎర్రగుంట్ల లో 20 లీటర్ల నాటు సారా ,పల్సర్ బైక్ స్వాధీనం

పక్కా సమాచారంతో కొమరోలు మండలం ఎర్రగుంట్ల గ్రామం పై దాడి చేసిన ఎక్సైజ్ అధికారులు.

ఎర్రగుంట్ల సమీప అడవుల్లో నాటు సార తయారీ సిద్ధంగా ఉంచిన 100 లీటర్ల బెల్లపు ఊట ధ్వంసం.

నాటు సారా కలిగిన ఒక వ్యక్తిని అదుపులోకి తీసుకున్న అధికారులు, రిమాండ్ కు తరలింపు.

20 లీటర్ల నాటు సారా, పల్సర్ బైక్స్ స్వాధీనం.



కొమరోలు పెన్ పవర్ మార్చి 20

కొమరోలు మండలం అల్లినగరం పంచాయతీలోని ఎర్రగుంట్ల గ్రామం పై ఎక్సైజ్ శాఖ అధికారులు గురువారం ఆకస్మికంగా దాడులు నిర్వహించారు. నవోదయం 2.0 కార్యక్రమం లో భాగంగా డైరెక్టర్, ఎన్ఫోర్స్మెంట్ ,స్టేట్ టాస్క్ ఫోర్స్ మంగళగిరి వారి ఆదేశాల మేరకు మంగళగిరి ఎస్ టి ఎఫ్ ఇన్స్పెక్టర్ సిహెచ్ బాల నరసింహారావు తమ సిబ్బందితో కలిసి గిద్దలూరు ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ ఎంజే రావు తో పాటు సిబ్బంది బుధవారం కొమరోలు మండలం ఎర్రగుంట్ల గ్రామం పై ఆకస్మికంగా దాడు నిర్వహించారు. అందిన పక్కా సమాచారం మేరకు వారు ఎర్రగుంట్ల గ్రామం వెలుపల గాలింపు చర్యలు చేపట్టగా నాటు సారా తయారీ కోసం సిద్ధంగా ఉంచిన 100 లీ. బెల్లపు ఊటను గుర్తించి నేలపాలు చేశారు. నాటు సారా బట్టీతో సంబంధం ఉన్న ఒక వ్యక్తిని అరెస్టు చేసి అతని వద్ద నుంచి 20 లీటర్ల నాటు సారాను, ఒక పల్సర్ బైక్ ను స్వాధీనం చేసుకున్నట్లుగా అధికారులు తెలిపారు .సదరు వ్యక్తిని రిమాండ్ కు తరలించామని వారు పేర్కొన్నారు. నాటు సారా తయారీ, చేయడం విక్రయించటం ,నిల్వ ఉంచుకోవడం చట్టరీత్యా నేరమని, అలాంటి నేరాలకు పాల్పడే వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవలసి వస్తుందని వారు హెచ్చరించారు .నాటు సారా తయారీ ,విక్రయం, నిల్వ ఉంచుకోవడం తదితర వ్యక్తులకు సంబంధించిన సమాచారాన్ని 9440902507 కు తెలియజేసి నాటు సారా తయారీని అరికట్టేందుకు సహకరించాలని వారు కోరారు .ఆ కార్యక్రమంలో గిద్దలూరు ఎక్సైజ్ స్టేషన్ సిబ్బంది ఎస్ కే యూసఫ్ షరీఫ్, హెడ్ కానిస్టేబుల్, కానిస్టేబుల్లు శ్రీపతి, అసదుల్లా, సుమంత్, ఎంసీ వెంకటేశ్వర్లు ,పి వెంకటేశ్వర్లు, రహంతుల్లా తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయంతో పెట్టుబడి తక్కువ అధిక లాభాలు

## నీటి కుంటలు షేడ్ నెట్ ద్వారా కూరగాయల పెంపకం

## రసాయన ఎరువులు తగ్గించి ప్రకృతి వ్యవసాయం వైపు రావాలి






**చంద్రశేఖరపురం పెన్ పవర్ మార్చి 20**

ప్రకృతి వ్యవసాయం ద్వారా రైతులు పెట్టుబడి తగ్గించుకొని మంచి ఆదాయం తో పాటు ఆరోగ్యాని పొందవచ్చునని మండల వ్యవసాయ అధికారి బి.సంపత్ కుమార్ తెలిపారు. ఈ రోజు చింతపూడి రైతు సేవా కేంద్రం లో ఆంధ్రప్రదేశ్ ప్రజా భాగస్వామ్య ప్రకృతి వ్యవసాయం (ఎపిసియన్ ఫ్) పథకంలో భాగంగా ఖరీఫ్ 2025 యాక్షన్ ప్లాన్ లో భాగంగా ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, వ్యవసాయ శాఖ మరియు వెలుగు అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో కనిగిరి డివిజన్ మాస్టర్ ట్రైనర్ డి. విజయరాణి గారు మాట్లాడుతూ రైతులు రసాయన ఎరువులు వాడకం తగ్గించి ప్రకృతి వ్యవసాయం వైపుకు రావాలి అని, అంతర పంటలు వేయడం వల్లన ఉపయోగాలు గురించి ఏటీఎం పద్దతిలో కూరగాయలు సాగు గురించి వివరించారు. అనంతరం యంఏఓ మరియు పి యండిఎస్ పద్ధతి లో 365 రోజులు భూమిని కప్పబడి ఉంచే నిరంతరాయ సాగు ప్రక్రియకు శ్రీకారం చుడుతుంది. వివిధ పంటల వేర్లు భూమిలో వైవిధ్య రకాల సూక్ష్మజీవులకు ఆశ్రయం కల్పించి పంటలకు ఉపయోగపడే వీటి సంతతిని అభివృద్ధి పరుస్తాయి. తద్వారా ప్రధాన పంటలు కావలసిన స్థూల మరియు సూక్ష్మ పోషకాలు అందుబాటులోనికి తీసుకొని వచ్చి మొక్కలు వేరు వ్యవస్థ గ్రహించేటట్టు చేస్తాయి. నవధాన్య పంటలు పశుపోషులకు పోషక విలువలతో కూడిన పచ్చి మేతగా ఉపయోగపడతాయి. నేల గొల్ల భారీ వానపాములు వృద్ధి చెందుతాయి నేలలో నీటిని నిల్వ చేసుకునేటటువంటి సామర్థ్యం పెరుగుతుంది పలు పంటలు సాగువలన అదనపు ఆదాయం కలుగుతుంది. నేల కోతకు గురి కాదు నేలలో సేంద్రియ కార్బన్ శాతం పెరుగుతుంది, జీవవైవిద్యం పెరుగుతుంది పంటలలో రసాయన ఎరువుల వినియోగం తగ్గుతుంది ప్రధాన పంటలో చీడపీడలు తెగుళ్లు తట్టుకునే సామర్థ్యం పెరుగుతుంది. తదనవనంగా దిగుబడులు గణనీయంగా వస్తాయని తెలియజేసారు. ఈ కార్యక్రమం లో వెలుగు ఏపియం ఎం. లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయానికి వెలుగు ద్వారా అందించే సహకారం గురించి నీటి కుంటలు, షేడ్ నెట్ ద్వారా కూరగాయలు పెంపకం గురించి వివరించారు. ఈ కార్యక్రమం లో చింతపూడి మరియు పెదరాజుపాలెం ప్రకృతి వ్యవసాయ సిబ్బంది,రైతు సేవా కేంద్రం సిబ్బంది మరియు వెలుగు సిబ్బంది మరియు ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## మోరుబోయిన హుస్సేన్ రావు అకాలమరణం బాధాకరం... కదిరి పార్థసారథి



**చంద్రశేఖరపురం పెన్ పవర్ మార్చి 20**

పామూరు మాజీ జెడ్పిటిసి సభ్యులు మోరుబోయిన హుస్సేన్ రావు యాదవ్ అకాలమరణం బాధాకరమని కదిరి బాబురావు వ్యవసాయ కళాశాల సెక్రటరీ%ఇ% కరస్పాండెంట్ కదిరి పార్థసారథి అన్నారు.గురువారం హుస్సేన్ రావు గుండెపోటుతో మృతి చెందారు.విషయం తెలుసుకున్న పార్థసారథి మోపాడులో హుస్సేన్ రావు భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించారు. వారి కుటుంబసభ్యులను పరామర్శించి ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు.

## అగ్ని బాధితురాలికి ఆర్థిక సాయం అందించిన గిద్దలూరు నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు వేమిరెడ్డి రామచంద్ర రెడ్డి



**గిద్దలూరు పెన్ పవర్ మార్చి 20**

గిద్దలూరు మండలం ఓబుళాపురం గ్రామంలో ఆదివారం వేకువజామున దుగ్గిపోగు రాములమ్మ కు చెందిన పూరి గుడిసె కాలిపోయింది, ఈ సంఘటనలో గుడిసె లోని సామగ్రి తో పాటు తన కుమార్తె వివాహం కోసం దాచి ఉంచిన నగదు అగ్నికి ఆహుతి అయ్యింది. ఈ విషయం తెలుసుకున్న గిద్దలూరు వైసిపి యువ నాయకుడు వేమిరెడ్డి రామచంద్ర రెడ్డి సంఘటన స్థలానికి చేరుకుని బాధితురాలికి పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు, ఈ కార్యక్రమంలో మాజీ షోసైటీ ఛైర్మెన్ బొర్రా కృష్ణ రెడ్డి, సర్పంచ్ బొర్రా సుధాకర్ రెడ్డి, వైస్ సర్పంచ్ పల్లా సుబ్బారెడ్డు, మాజీ సర్పంచ్ శీలం పోట్రెడ్డి, ఎంపీటీసీ దేవదాస్, వార్డు మెంబర్ భూమిరెడ్డి, ఇ.దిలీప్ రెడ్డి,తాటగిరి ప్రతాప్, దుగిపోగు యావన్, కొమునూరి సుబ్బయ్య, బాబురావు తదితరులు పాల్గొన్నారు..

## క్షతగాత్రుడికి చైతన్య జ్యోతి ఫ్రెండ్స్ సర్కిల్ సభ్యుల చేయూత

**ఆర్ సి ఇన్ చార్జ్ యర్రగొండపాలెం పెన్ పవర్ మార్చి 20**

బుదవారం పట్టణంలోని అనకుంట వద్ద జరిగిన రోడ్డుప్రమాదంలో తీవ్రంగా గాయపడి కాలు కోల్పోయిన క్షతగాత్రుడికి,చైతన్య ఫ్రెండ్స్ సర్కిల్ చేయూత అందించి ఆదుకుంది.వివరాల మేరకు స్ధానిక కొలుకుల రోడ్డు నందు నివాసం ఉంటున్న సూరె చిన్న సత్యనారాయణ బుధవారం రోడ్డు ప్రమాధంలో ఒక కాలు పూర్తిగా నలిగిపోయి విరిగిపోయింది . అతను ఆర్థికంగా పూర్తిగా ఇబ్బంది పడుతుండటం, వారి కుటుంబ సభ్యులు కూడా ఆర్థికంగా ఏమీ చేయలేని నిస్సహాయ స్థితిలో, ప్రభుత్వ ఆసుపత్రి వద్ద రోదించడం గమనార్హం . సూరె సత్యనారాయణ ను వెంటనే నరసరావుపేటకు తీసుకొని వెళ్లవలసిందిగా డాక్టర్లు సూచించారు,వైద్య ఖర్చులు నిమిత్తం దాతలు ఎవరైనా తమ వంతు సహాయాన్ని చేయవలసిందిగా బాధితుని బంధువులు కోరడంతో విషయం తెలుసుకున్న జ్యోతి ఫ్రెండ్స్ సర్కిల్ తరఫునరు. 5వేల రుపాయలు సహాయం అందించారు.ఈ కార్యక్రమంలో సభ్యులు కృష్ణ, విఠాకోటేశ్వర్లు, పబ్బిశెట్టి రవికుమార్, మలిపెద్ది రవీంద్రబాబు, ఆడిపి నాగయ్యలు పాల్గోని, అదనముగా, రు.3,500/- ఇవ్వగా మొత్తం కలిపి రు.8,500 ఆర్థిక సహకారం అందించారు. ఈ సందర్భంగా సభ్యులు మాట్లాడుతూ ఆపదలో ఉన్న వారికి మా సభ్యులు తమకు చేతనైనంత సహాయం అందించడంలో ముందంజలో ఉంటారని, స్థానిక, స్థానికేతరులు, వివిధ స్వచ్ఛంద సంస్థలు ఇలాంటి బాధితులకు సహాయం అందించడానికి ముందుకు రావాలని కోరారు.



## నేడే నగరపంచాయతీ కౌన్సిల్ సమావేశం

**కమీషనర్ శ్రీనివాసులు**

**గిద్దలూరు పెన్ పవర్ మార్చి 20**

గిద్దలూరు నగరపంచాయతీ శుక్రవారం ఉదయం 11:00 గంటలకు గిద్దలూరు నగర పంచాయతీ కౌన్సిల్ సమావేశం ఛైర్మన్ పాముల వెంకటసుబ్బయ్య అధ్యక్షతన నిర్వహించనున్నారు. సమావేశము నకు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి హాజరు కానరాని. కావున కౌన్సిలర్లు అందరూ హాజరై సమావేశం జయప్రదం చేయాలని కమీషనర్ శ్రీనివాసరావు కోరారు . సమావేశంలో నగరపంచాయతీ లోని సమస్యలను చర్చించి ప్రాధాన్యత క్రమంలో పరిష్కారం చేసుకుందామన్నారు.

## ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదం పొందడంపై హర్షం

### బేస్తవారిపేటమాదిగ ఉద్యోగుల సమాఖ్య అధ్యక్షుడు టి ఏ ప్రదీప్ కుమార్



**బేస్తవారిపేట పెన్ పవర్ మార్చి 20:**

ఆంధ్రప్రదేశ్ శాసనసభలో ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదం పొందడం పై బేస్తవార పేట మండల మాదిగ ఉద్యోగుల సమాఖ్య అధ్యక్షులు టి ఏ ప్రదీప్ కుమార్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గురువారం ప్రదీప్ కుమార్ విలేకరులతో మాట్లాడుతూ 20వ తేదీ ఆంధ్రప్రదేశ్ శాసన సభ మరియు శాసనమండలిలో ఎస్సీ వర్గీకరణ బిల్లుకు ఏకగ్రీవ ఆమోదం తెలిపిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి మరియు ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడుకు మరియు రాష్ట్ర మంత్రివర్యులకు, రాష్ట్రములోనే శాసనసభ్యులకు కృతజ్ఞతలు తెలుపుతూ వర్గీకరణ బిల్లు ఆంధ్రప్రదేశ్ శాసనసభలో ఆమోదం పొందడం పై హర్షం వ్యక్తం చేశారు.వర్గీకరణ అంశం ఇప్పటిది కాదని 30 ఏళ్ల నుండి వేచి చూచిన అంశమని వర్గీకరణ జరగడం వలన ఎస్సీ కేటగిరీలోని వెనుకబడిన కులాలకు మేలు జరుగుతుందని తెలియజేశారు.ఎంతోమంది ఎస్సీ వర్గీకరణ అంశం కోసం తమ ప్రాణాలను సైతం లెక్క చేయలేదని మరియు ఎస్సీ వర్గీకరణ సాధన కోసం మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి యోధుడు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ కృషి ఎంతో ఉందని టి ఏ ప్రదీప్ కుమార్ గారు తెలియజేశారు.

## నీటి కుంటలో పడి వ్యక్తి మృతి





**పొన్నలూరు పెన్ పవర్ మార్చి 20**

మండలంలోని చెన్నిపాడు గ్రామస్తుడైన నూకతోటి అంకమ్మరావు, తండ్రి నాగేశ్వరరావు లేట్ అనునతను పొన్నలూరు పోలీస్ స్టేషన్ వద్దకు వచ్చి ఇచ్చిన ఫిర్యాదు మేరకు తన రెండవ తమ్ముడైన నూకతోటి చిరంజీవి, వయసు 24 సంవత్సరాలు, అతను పుట్టుకతో మూగ, చెవుడు అయినట్లు అతను తన తల్లితో పాటు చిన్న చిన్న కూలి పనులకు వెళ్తూ ఉంటుందేవాడని తేదీ.19.3.2025 న ఉదయం 10 గంటలకు చేపలు పట్టుకొనుటకు గాను చేపలు పట్టే వల తీసుకొని చెన్నిపాడు గ్రామానికి ఉత్తరం వైపున ఉన్న పాలేరు వాగు వద్దకు వెళ్లి అక్కడ ఉన్న నీటి గుంటలో చేపలు పడుతూ ప్రమాదవశాత్తు అందులో పడి చనిపోయినట్లు తెలుసుకొని ఆ విషయం ప్రకారం పొన్నలూరు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా ఎస్సై కె అనూక్ కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపినారు.

## పేకాట స్థావరం పై దాడి

**పొన్నలూరు, పెన్ పవర్ మార్చి 20**

మండలంలోని భోగనంపాడు గ్రామం నందు పేకాట ఆడుతున్న సంగతులు తెలుసుకొని ఎస్సై కె అనూక్ తన సిబ్బంది తో దాడి చేసి ఎనిమిది మంది వ్యక్తులను అదుపులోకి తీసుకొని, వారి వద్ద నుండి 9430/- రూపాయలు నగదును స్వాధీనం పరుచుకొని వారి మీద కేసు నమోదు పరిచి వారిని కోర్టు నందు హాజరు పరుస్తున్నట్లు ఎస్సై కె అనూక్ తెలిపారు. ఈ కార్యక్రమం లో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## చాలివేంద్రాలను, చలువ పందిళ్లను ఏర్పాటు చేయాలి!!

### మున్సిపల్ కమిషనర్ ను కలసి వినతిపత్రం సమర్పించిన బీజేపీ నాయకులు

**గిద్దలూరు పెన్ పవర్ మార్చి 20**



గిద్దలూరు పట్టణ బీజేపీ అధ్యక్షులు అపి శెట్టి ఉదయ్ శంకర్ ఆధ్వర్యం లో మున్సిపల్ కమిషనర్ ను శుక్రవారం నగరపంచాయతీ కార్యాలయంలో కలసి గిద్దలూరు పట్టణము లో ట్రాఫిక్ ఉండే ప్రతి సెంటర్ లో చలువ పందిళ్ళు,చల్లని నీటి చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని వినతిపత్రం సమర్పించారు .ఎండలు తీవ్రంగా ఉండడము వలన ప్రజలు చాల ఇబ్బందులకు గురవుతున్నారని. పట్టణము లో ఎక్కడ మంచినీటి కేంద్రాలు ,చలువ పందిళ్ళు లేక ఎండల తీక్షణతో ఇబ్బందులు పడుతున్నారని, ప్రజా అవసరాలను దృష్టిలో ఉంచుకొని , ట్రాఫిక్ తో ప్రజలు,ప్రయాణికులు వేచిఉండే సెంటర్లను గుర్తించి చలి వేంద్రాలను, చలువ పందిళ్లను ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని,కోరారు. కాకుండా పట్టణము లో దోమల విపరీతంగా ఉన్నాయని వాటి నివారణకు ప్రతి వారము దోమల ఫాగింగ్ తప్పనిసరి కొనసాగించాలని ,అలాగే గాంధీ బొమ్మ సెంటర్ లో యూరినల్ సెంటర్,టాయిలెట్ లు ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్య క్రమం లో జిల్లా ఉపాధ్యక్షులు భవ నాసి వెంకట రామాంజనేయులు , జిల్లా జిల్లా మైనార్టీ అధ్యక్షులు షేక్ ఖాదర్ వలీ షఫీ,పట్టణ ఉపాధ్యక్షులు కొప్పరపు నాగేశ్వర రావు,సీనియర్ నాయకులు రా చర్ల కాసులు,పట్టణ నాయకులు మున గ నూరి రామకృష్ణ,సీనియర్ నాయకులు వినోద్ కుమార్ రెడ్డి, గర్రె శ్రీధర్ ,కొప్పరపు వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## రేషన్ కార్డు కలిగిన వారు ఈకేవైసీ నమోదు చేయించుకోవాలి

### వెంకటేశ్వర్లు నాయక్



**పెన్ పవర్ కారంపూడి మార్చి 20వ**

కారంపూడి మండలంలో రేషన్ కార్డు కలిగిన కార్డుదారులు అందరూ ఈ కేవైసీ నమోదు చేయించుకోవాలని తాహసిల్దార్ వెంకటేశ్వర్లు నాయక్ గురువారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా తాహసిల్దార్ వెంకటేశ్వర్లు నాయక్ మాట్లాడుతూ కారంపూడి మండల పరిధిలోని అన్ని గ్రామాలలో రేషన్ కార్డు కలిగి ఉన్న కార్డుదారులు ఈ కేవైసీ నమోదు చేయించుకోవాల్సిన అవసరం ఉన్నదని తెలిపారు. దీనికి సంబంధించి ఇప్పటివరకు మండల పరిధిలో రేషన్ కార్డు ఈకేవైసీ నమోదు కానీ 6000కి పై గా జాబితాను సంబంధిత రేషన్ డీలర్లకు అందజేయడం జరిగిందని తెలిపారు.. రేషన్ డీలర్ల వద్ద ఉన్న లిస్టులో తమ పేరు ఉందో లేదో చూసి.. ఈ కేవైసీ నమోదు చేయించుకొనని వారు త్వరితగతిన ఈ కేవైసీ సంబంధిత రేషన్ డీలర్లు వద్ద నమోదు చేయించుకోనవలసినదిగా ఆయన ఆదేశించారు. ఎవరైనా ఈ కేవైసీ చేయించుకోకపోతే.. వారి రేషన్ కార్డు తొలగిపోయే అవకాశం ఉందని తెలిపారు. అలానే ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు కూడా రావని తెలియజేశారు. మండలంలో రేషన్ కార్డుకలిగి వారు ... తప్పనిసరిగా ఈ కేవైసీ నమోదు చేయించుకోవాలని తాహసిల్దార్ వెంకటేశ్వర్లు నాయక్ కోరారు.

## బాపట్ల పట్టణంలోని జమ్ములపాలెం బ్రిడ్జి మెట్లు వద్ద సీసీ కెమెరా ఏర్పాటు చేసిన సీఐ రాంబాబు







**పెన్ పవర్ బ్యూరో బాపట్ల మార్చి 20:**

చేసి నిరంతరం నిఘా వ్యవస్థను పటిష్టం చేసిన బాపట్ల పట్టణ జమ్ములపాలెం బ్రిడ్జి మెట్లు వద్ద కొందరు యువకులు మత్తు పదార్థాలను ఇంజెక్షన్ రూపంలో శరీరంలోకి ఎక్కించుకుంటున్న దృశ్యాలను వెలుగు చూసాం. వీటిపై స్పందించిన పట్టణ సిఐ రాంబాబు తక్షణమే ఆ ప్రాంతంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి నిఘాను మరింత పెంచారు. మత్తుమందు సేవించే వారిని గుర్తించి అటువంటి వారి పట్ల కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు విక్రయాలు జరిపే వారిపై కూడా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## మత్స్యకారులకు డీజిల్ సబ్సిడీ కార్డులను

# పంపిణీ చేసిన మహేంద్ర నాథ్









**చీరాల,పెన్ పవర్,మార్చ్ 20**

చీరాల క్యాంపు కార్యాలయంలో మత్స్యకారులకు డీజిల్ సబ్సిడీ కార్డులు పంపిణీ చేసిన చీరాల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి మద్దులూరి మహేంద్రనాథ్ . ఈ సందర్భంగా చీరాల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి మద్దులూరి మహేంద్రనాథ్ మాట్లాడుతూ చీరాల శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య వాడరేవు నందు టూరిజం డెవలప్మెంట్ కొరకు ప్రణాళిక గవర్నమెంట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ కు ప్రతిపాదనను పంపారని, వాడరేవు నందు పోర్ట్ ఏర్పాటు కొరకు మంత్రి తో చర్చించడం జరిగింది అని అన్నారు. మత్స్యకారులకు ప్రభుత్వం అండగా ఉంటుందని. మత్స్యకారులకు భరోసా కింద 20,000 ఆర్థిక సాయం అందిస్తుందని ముఖ్యంగా చేపల వేట నిషేధ కాలంలో వారి జీవనోపాధిని కాపాడటం కూటమి ప్రభుత్వ లక్ష్యం, మోటర్ పడవ యజమాని నెలకు 300 లీటర్ల వరకు సబ్సిడీ పొందవచ్చు, లీటరుకు తొమ్మిది రూపాయలు డీజిల్ సబ్సిడీని అందిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పిక్కి నారాయణరావు, పిన్ని పోయిన రామకృష్ణ, వాడరేవు సచివాలయ ఫిషరీస్ సిబ్బంది మరియు తెలుగుదేశం జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నాటు సారా నిర్మూలన సమాజ

# ఆరోగ్యానికి నూతన దిశ



**పెన్ పవర్ బ్యూరో బాపట్ల మార్చి 20:**

నాటు సారా (అక్రమ మద్యం) సమస్య గ్రామీణ ప్రాంతాలలో తీవ్రమైన ముప్పుగా మారింది. అనధికారికంగా తాయారు చేసే ఈ మద్యం ఆరోగ్యానికి హానికరమే కాకుండా, సామాజిక సమతుల్యతను దెబ్బతీస్తుంది. దీని నిర్మూలన కోసం మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలానుసారం బాపట్ల జిల్లా ఎక్సైజ్ శాఖ అసిస్టెంట్ కమీషనర్ శ్రీమతి విజయ , ఎక్సైజ్ సూపరిండెంట్ దేవదత్తు ఆధ్వర్యములో బాపట్ల జిల్లా కిరాణా వ్యాపారస్థుల సమావేశాన్ని నిర్వహించి సారాయి తయారీదారులకు బెల్లం విక్రయించవలదని మరియు అధిక మొత్తములో బెల్లం కొనుగోలుచేస్తున్న వారి వివరాలను తెలియచేయవలసినదిగా కోరడం జరిగినది.

**నాటు సారా ప్రభావాలు:**

ఆరోగ్య సమస్యలు – అధిక మోతాదులో తాగడం వల్ల గుండె, కాలేయం, మూత్రపిండాల సమస్యలు కలుగుతాయి. కొన్నిసార్లు విషతుల్యమైన మద్యం వల్ల మరణాలు కూడా జరుగుతున్నాయి. ఆర్థిక నష్టం– కుటుంబాల ఆదాయాన్ని త్రాగుబోతు అలవాటు దెబ్బతీస్తుంది. ఉపాధి లేకపోవడంతో అసాంఘిక చర్యలు పెరుగుతాయి. సామాజిక అస్వస్థత – కుటుంబ కలహాలు, గృహ హింస, నేరాలు పెరుగుతాయి. యువత చెడుపై పడే ప్రమాదం ఉంది. పర్యావరణ నష్టం – నాటు సారా తయారీకి అడవుల నుంచి చెట్లను కోసి ఉపయోగించడం పర్యావరణ నాశనానికి దారితీస్తుంది. కావున ప్రభుత్వం వారు నాటు సారా రహిత ఆంధ్రప్రదేశ్ దిశగా బలమైన అడుగులు వేస్తున్నది ఈ క్రమంలో బాపట్ల జిల్లా ఎక్సైజ్ శాఖ ప్రజా అవగాహన %--% గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, నాటు సారా ముప్పును ప్రజలకు వివరిస్తున్నది. నాటుసారా నియంత్రణ కొరకై ప్రభుత్వం వారు నవోదయం -2.0 అనే కార్యక్రమాన్ని చేపట్టి ప్రజలలో విశేషమైన అవగాహన కలిగించేందుకు చర్యలు చేపట్టింది.

**నిర్మూలనలో ప్రజల పాత్ర**

ప్రభుత్వం ఒక్కటే కాదు, ప్రతి ఒక్కరూ ఈ సమాజ మార్పులో భాగస్వాములు కావాలి. కుటుంబ సభ్యులు, గ్రామ పెద్దలు, స్వచ్ఛంద సంస్థలు, పోలీసు శాఖ మరియు ఎక్సైజ్ శాఖ కలిసి ఈ సమస్యను ఎదుర్కోవాలి. నాటు సారా నిర్మూలన ద్వారా ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించవచ్చని దీని కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలి అని అసిస్టెంట్ కమీషనరు శ్రీమతి కె విజయ గీతిక. పిలుపినిచ్చారు!



## స్కౌట్స్ అండ్ గైడ్స్ యూనిట్ ప్రారంభం







**వేటపాలెం,పెన్ పవర్,మార్చ్ 20**

వేటపాలెం మండలం పందిళ్ళపల్లి జడ్పీ హైస్కూల్లో గురువారం స్కౌట్స్ అండ్ గైడ్స్ యూనిట్ ప్రారంభమైంది.ఈ సందర్భంగా స్కౌట్స్ అండ్ గైడ్స్ కెప్టెన్ పి చైతన్య మాట్లాడుతూ పిల్లలలో సామాజిక సేవ,దేశభక్తి పెంపొందించడమే తమలక్ష్యమన్నారు.స్కౌట్స్ అండ్ గైడ్స్ కి విద్యా, ఉద్యోగ రంగాల్లో రిజర్వేషన్లు కూడా ఉంటాయని చెప్పారు.హెచ్ఎం చంద్రశేఖర రావు ఈ సందర్భంగా స్కౌట్స్ అండ్ గైడ్స్ యూనిట్ ను అభినందించారు.టీచర్లు పాల్గొన్నారు.

### రైల్వే రేక్ మూమెంట్ రావడం వల్ల ప్రజలకు

# ఎంతో ఉపయోగ పడుతుంది

### జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి








**పెన్ పవర్ బ్యూరో బాపట్ల మార్చి 20:**

గురువారం స్థానిక బాపట్ల రైల్వే స్టేషన్ లో రైల్వే రేక్ లోడింగ్, అన్ లోడింగ్ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి, శాసన సభ్యులు వేగేశన నరేంద్ర వర్మ ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాకు కొత్త రైల్వే రేకె రావడంతో జిల్లా రూపురేఖలు మార తాయని ఆయన అన్నారు. బాపట్ల జిల్లాలో ఇప్పటికి విద్యాసంస్థలు, టూరిజం ప్రాంతాలు ఎంతో అభివృద్ధి చెందాయని ఆయన అన్నారు. బాపట్ల జిల్లాకు రోడ్డు మార్గం, రైల్వే మార్గాలు అనుసంధానంగా ఉన్నాయని ఆయన అన్నారు. గతంలో చీరాల నుండి సరుకుల రవాణా కొరకు రైల్వే రేకె వచ్చేదని ఇక నుండి బాపట్ల జిల్లాలోనే గూడ్స్ రైలు ద్వారా ధాన్యం, ఇతర సరుకులు ఎగుమతులు, దిగుమతులు అవుతాయని ఆయన అన్నారు. బాపట్ల జిల్లాకు కొత్త రైల్వే రెక్ రావడం వల్ల రవాణా ఖర్చులు ప్రజలకు తగ్గుతాయని ఆయన చెప్పారు. బాపట్ల జిల్లా వ్యవసాయ ఆధారిత జిల్లా అని ఇక్కడ ప్రజలందరూ కూడా 80 శాతం మంది వ్యవసాయం మీద ఆధారపడి ఉంటారని, ప్రజలకు ఇది ఎంతో మేలు కలుగు తుంద న్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్రవర్మ మాట్లాడుతూ బాపట్ల జిల్లాలో వ్యవసాయ ఆధారిత పంటలు ఎక్కువగా ఉన్నాయని, ఇక్కడ నుండి ఎగుమతులు దిగుమతులు చేసుకోవడానికి రైల్వే రేక్ ఎంతో ఉపయోగ పడుతుందని అన్నారు. గూడ్స్ రేక్ ల ద్వారా ఇతర ప్రాంతాల నుండి నిత్యాసర వస్తువులు, ఎరువులు ఎగుమతులు, దిగుమతులు చేసుకోవచ్చని చెప్పారు. గూడ్స్ రైళ్లు ఆగటం వల్ల రైతులకు రవాణా ఖర్చులు తగ్గుతాయని ఆయన చెప్పారు. బాపట్ల జిల్లా పర్యాటక ప్రాంతంగా ఎంతో అభివృద్ధి చెందిందని ఆయన అన్నారు. బాపట్ల జిల్లాకు పర్యాటకులు ఎక్కువ శాతం వచ్చే విధంగా వందే భారత్ ట్రైన్లు నిలుపుదల చేయాలని ఆయన చెప్పారు. ఈ సందర్భంగా బాపట్ల జిల్లా రైల్వే స్టేషన్ కు వచ్చిన ట్రైన్ ను జెండా ఊపి జిల్లా కలెక్టర్ మరియు శాసనసభ్యులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల అధికారి విలియమ్స్, బాపట్ల రెవిన్యూ డివిజనల్ అధికారి పి. గ్లోరియా, మున్సిపల్ కమిషనర్ రఘునాథ్ రెడ్డి, బాపట్ల రైల్వే స్టేషన్ మాస్టర్ మీనా, బాపట్ల అర్బన్ డెవలప్మెంట్ అధారిటీ చైర్మన్ సలగల రాజశేఖర్ బాబు, గొల్లపల్లి శ్రీనివాస రావు, శివరాం ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# పెన్ పవర్

### గుంటూరు | బాపట్ల | పల్నాడు

# హరిశ్చంద్రాపురం -నకరికల్లు ప్రాజెక్ట్ నిర్మాణంపై ప్రభుత్వ వైఖరి ఏమిటి?

**నాగార్జున సాగర్ కుడికాలువపై ఉన్న లిఫ్ట్ వ్యవస్థను తక్షణమే పునరుద్ధరించాలి**

**నాగార్జున సాగర్ కుడికాలువ మరమ్మతులు పూర్తిచేసి, లిఫ్ట్ వ్యవస్థను పునరుద్ధరించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను**

**వైసీపీ ప్రభుత్వం లిఫ్ట్ ఇరిగేషన్ల నిర్వహణను పూర్తిగా విస్మరించింది. కనీసం షట్టర్లకు గ్రీజుకూడా పెట్టకుండా రైతుల ప్రయోజనాలను గాలికి వదిలేసింది మాజీమంత్రి ప్రత్తిపాటి**



**పెన్ పవర్ చిలకలూరిపేట మార్చి 20:**

ఆయకట్టు స్థిరీకరణ పెంపునకు టీడీపీప్రభుత్వం కృషి చేస్తే, గత ప్రభుత్వం ఉన్న ఆయకట్టుని నిర్వీర్యం చేసిందని, గోదావరి, కృష్ణా, పెన్నా నదుల అనుసంధానంలో భాగంగా రూ. 6వేల కోట్లతో నిర్మించతలపెట్టిన హరిశ్చంద్రాపురం- నకరికల్లు ప్రాజెక్ట్ కి టెండర్లు పిలిచి, కాంట్రాక్టర్ల ను కూడా ఫైనల్ చేసిందని, ఆ ప్రాజెక్ట్ లో గత ప్రభుత్వం రూపాయి పనిచేయలేదని, ఆప్రాజెక్ట్ ను ఎప్పుడు పూర్తిచేస్తారో చెప్పాలని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు సభాముఖంగా ప్రశ్నించారు. గురువారం ప్రశ్నోత్తరాల సమయంలో ఆయకట్టు స్థిరీకరణ : కాలువల ఆధునికీకరణ అంశంపై జరిగిన స్వల్పకాలిక చర్చలో ఆయన సాగు, తాగునీటి సమస్యలపై ప్రభుత్వ వివరణ కోరారు. హరిశ్చంద్రాపురం-నకరికల్లు ప్రాజెక్ట్ ను బనకచర్లలో విలీనం చేసే ఆలోచన ఉందా?నాగార్జున సాగర్ కుడికాలువ పరిధిలోని లిఫ్ట్ లను ప్రభుత్వం వెంటనే పునరుద్ధరించాలి. హరిశ్చంద్రాపురం-నకరికల్లు ప్రాజెక్ట్ ను బనకచర్ల ప్రాజెక్ట్ లో విలీనంచేసే ఆలోచన ఏమైనా ఉందా లేక టెండర్లు ఖరారైనందున నిర్మాణం పూర్తిచేస్తారా అని ప్రత్తిపాటి ప్రశ్నించారు. నాగార్జున సాగర్ కుడికాలువ పరిధిలో గత ప్రభుత్వం ఎలాంటి అభివృద్ధి పనులు చేయలేదన్న ప్రత్తిపాటి, సాగర్ కాలువ నిర్వహణకు కూడా సరిగా నిధులు కేటాయించలేదన్నారు. నాచు, గుర్రపుడెక్క, పూడికతో నిండిపోయిన కాలువ నుంచి నీటిసరఫరా సక్రమంగా జరగక దిగువ ప్రాంత రైతులు సాగు కోసం తీవ్ర ఇబ్బందులు పడ్డారని చెప్పారు. వైసీపీ హయాంలో కాలువపై ఉన్న షట్టర్లకు కనీసం గ్రీజు కూడా పెట్టలేదని ప్రత్తిపాటి తెలిపారు. ఆ కాలువపై ఆధారపడిన 200లకు పైగా లిఫ్ట్ ఇరిగేషన్లను జగన్ ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందన్నారు. ఆ లిఫ్ట్ ఇరిగేషన్లకు అవసరమైన మరమ్మతులు చేయించి, రైతులను.. గ్రామాలను ఆదుకోవాలని, కూటమి ప్రభుత్వం ఆ దిశగా ఎలాంటి చర్యలు తీసుకుంటుందో చెప్పాలని మాజీమంత్రి ప్రత్తిపాటి, జలవనరుల శాఖమంత్రి నిమ్మల రామానాయుడిని కోరారు.

# పరస్పర నిందారోపణలు..వైసీపీ కౌన్సిలర్ల వాకౌట్

## తనపై లేనిపోని ఆరోపణలు చేస్తే ఊరుకోను మున్సిపల్ చైర్మన్ రఫాని -వాడివేడిగా మున్సిపల్ సమావేశం
















**పెన్ పవర్ చిలకలూరిపేట మార్చి 20**

కొనసాగిన వాదనలు,పరస్పర నిందారోపణలు, వైసీపీ కౌన్సిలర్ల వాకౌట్, అధికారులపై ప్రశ్న అస్త్రాలతో మున్సిపల్ సమావేశం వాడివేడిగా కొనసాగింది. గురువారం మున్సిపల్ సాధారణ సమావేశం చైర్మన్ షేక్ రఫాని అధ్యక్షతన మైలవరపు గుండయ్య కౌన్సిల్ హాలులో జరిగింది.

**అక్రమణలపై దద్దరిల్లిన కౌన్సిల్ సాధారణ సభ....**

ఎజెండా చదవడం పూర్తి కాగానే టీడీపీ పక్ష నాయకుడు గంగా శ్రీనివాసరావు నరసరావుపేట రోడ్డులో ఉన్న మాజీ మంత్రి విడదల రజిని నివాస నిర్మాణంలో డ్రైన్ల డైవర్షన్ మార్చి నిర్మించారని, ఈ విషయంపై చర్యలు తీసుకోవాలని పలు మార్లు ప్రస్తావించినా టౌన్ ప్లానింగ్ అధికారుల్లో చలనం లేదని విమర్శించారు.నరసరావుపేట రోడ్డులో ఓ డాబా నిర్మాణం మొత్తం అక్రమించి కట్టారని, దానిపై చర్యలు తీసుకోవాలని టీడీపీ సభ్యురాలు ప్రస్తావించారు.ఈ విషయంపై టౌన్ ప్లానింగ్ అధికారిని సమాధానం చెబుతుండగానే మున్సిపల్ వైస్ చైర్మన్, వైసీపీకి చెందిన వలేటి వెంకటేశ్వరరావు,యూసుఫ్ ఆలిలు మంత్రి నివాసం పై చర్యలు తీసుకొనే ముందు పట్టణంలో ఉన్న అక్రమ కట్టడాలపై చర్యలు తీసుకోవాలని కోరారు.పదే పదే కావాలనే మంత్రి నివాసం విషయాన్ని ప్రస్తావిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ విషయంపై కొంత సేపు టీడీపీ, వైసీపీ కౌన్సిల్ సభ్యుల మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. నాలుగు సంవత్సరాల నుంచి తాను ప్రస్తావిస్తున్నా తమ వార్డులో ఉన్న సమస్య పరిష్కారం చేయడంలో మున్సిపల్ చైర్మన్, అధికారులు విఫలమయ్యారని, తాను ఎస్టీ కనుకనే వివక్ష చూపుతున్నారని వైసీపీకి చెందిన కోట్యా నాయక్ ఆగ్రహం వ్యక్తం చేశారు. తన వార్డు పరిధిలో 15 సెంట్ల రిజర్వ్ స్థలాన్ని కొంతమంది ఆక్రమించారని వెల్లడించారు. ఈ అంశంపై మున్సిపల్ చైర్మన్ రఫానికి, కోట నాయక్ కు మధ్య స్వల్ప వాగ్వాదం చోటు చేసుకుంది. ఈ దశలో మున్సిపల్ కమిషనర్ పి. శ్రీహరిబాబు కల్పించుకొని ఈ స్థలం విషయంలో తాము అక్రమించుకున్న వారితో మాట్లాడామని, ఖాళీ చేయడానికి ప్రయత్నించగా ఆత్మహత్య యత్నం చేశారని వెల్లడించారు.నివేశన స్థలాలు ఇచ్చే క్రమంలో వారికి స్థలం చూపి ఖాళీ చేపిస్తామని వెల్లడించారు.

**తాగునీటి సమస్యపై రగడ....:** పట్టణంలో తాగునీటి సమస్యపై టీడీపీ పక్ష నాయకుడు గంగా శ్రీనివాసరావు, పదో వార్డ్ నీరు సమస్యపై టీడీపీ బేరింగ్ మౌలాలి ప్రస్తావించారు.వేసవి కాలంలో లీకుల సరిచేత పేరుతో నీటి సరఫరా నిలిపివేస్తున్నారని, కనీసం ట్యాంకర్లు పంపకపోవడంతో ప్రజలు ఇక్కట్లు పడుతున్నారని ఆరోపించారు. గతంలో తాగునీరు సరఫరా చేసిన ట్యాంకర్లకు డబ్బులు ఇవ్వలేదని మండిపడ్డారు. ఈ అంశంపై కమిషనర్ సమాధానం ఇస్తూ గత ట్యాంకర్ల బిల్లులు నిధుల లభ్యతను బట్టి విడదల చేస్తున్నట్లు తెలిపారు. నీరు అందని ప్రాంతాలకు ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేస్తున్నట్లు వెల్లడించారు.ఇదే అంశంపై జరిగిన చర్చలో టీడీపీ సభ్యుడు గంగా శ్రీనివాసరావు తదితరులు మాట్లాడారు. మరోవైపు నాలుగు సంవత్సరాలు పూర్తి అవుతున్నా తాము చేసిన అభివృద్ధిని స్మరించుకోవడానికి ఒక్క శిలాఫలకం కూడా ఏర్పాటు చేయలేదని ఆరోపించారు. కుక్కల బెడద ఎక్కువగా ఉందని పలువురు కౌన్సిలర్లు ప్రస్తావించారు.ఈ అంశంపై కమిషనర్ సమాధానం చెబుతూ ఇప్పటికే 100 కుక్కలను పట్టుకొని కుటుంబ నియంత్ర ఆపరేషన్లు చేయించామని,మిగిలిన కుక్కలను కూడా వెంటనే కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చేయిస్తామని వెల్లడించారు.

**పేరు మార్పు విషయంలో వైసీపీ కౌన్సిలర్ల వాకౌట్...:** ఎజెండాలో పేర్కొన్న 30 అంశం పురుషోత్తమపట్నం అడ్డరోడ్డు సెంటర్‌లో కోటప్పకొండకు వెళ్లే దారిలో ఏర్పాటు చేసిన స్వాగత ద్వారానికి ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు పేరు పెట్టాలన్న అంశాన్ని వ్యతిరేకిస్తూ వైసీపీ కౌన్సిలర్లు వాకౌట్ చేశారు.ఈ అంశంపై మున్సిపల్ కమిషనర్ పి శ్రీహరిబాబు వివరణ ఇస్తూ ద్వారంలో ఉన్న త్రికోటేశ్వరస్వామి ద్వారం అనే పేరును తొలగించటం లేదని, కూడి వైపున మాత్రమే ప్రత్తిపాటి పుల్లారావు పేరును చేర్చటానికి ఎజెండాలో పొందుపరిచారని వెల్లడించారు.ఈ అంశంపై కౌన్సిల్ హాలు బయట వైసీపీ కౌన్సిలర్లు మాట్లాడుతూ కోటప్పకొండ వెళ్లే భక్తులకు మాజీ మంత్రి విడదల రజిని అనేక సౌకర్యాలు కల్పించారని,అర్చీ నిర్మాణానికి సొంత నిధులు కేటాయించారని అందుకే ఆమె పేరుతో అర్చీ నిర్మాణం చేశారని వెల్లడించారు. అయితే టీడీపీ సభ్యులు కుట్ర పూరితంగా వ్యవహరిస్తూ మాజీ మంత్రి పేరును తొలగించాలని చూస్తున్నారని నిరసన వ్యక్తం చేశారు.

**తనపై లేనిపోని ఆరోపణలు చేస్తే ఊరుకోను మున్సిపల్ చైర్మన్ రఫాని...:** పదో వార్డ్ లో ఎటువంటి పని జరగలేదని మీరే మాట్లాడుతారు,మరల కోటి రూపాయలు పని జరిగిందంటూ మీరే చెప్తారు, కొందరు తనపై లేని పోని ఆరోపణలు చేస్తే చూస్తూ ఊరుకునని,తన జీవితం అంతా తెరిచిన పుస్తకమేనని మున్సిపల్ చైర్మన్ రఫాని అన్నారు.ఎక్కడైనా ఏ అవినీతి అరోపణనైనా నిరూపించాలని సవాలు విసిరారు. తనపై వ్యక్తిగతంగా విమర్శలు చేస్తున్నారని ప్రస్తావిస్తూ ఎవరు ఏ పదవిలోనైనా కూర్చోవచ్చని,అందుకు అర్హత కావాలని,అవకాశం కలిసి రావాలన్నారు.ఈ అంశంపై పదోవార్డుకు చెందిన బేరింగ్ మౌలాలి స్పందిస్తూ తనపై ఆరోపణలు చేస్తున్నారని, పార్టీ మారినప్పుడు తనకి కూడా ఎన్నో డబ్బులు ఇచ్చారంటే ఆరోపణలు వచ్చినయ్ అని అటువంటి వారిని వదలిపెట్టనని తెలిపారు. తాను ఇప్పటికి వరకు కష్టపడుతూ తన జీవినాన్ని కొనసాగిస్తున్నానని వెల్లడించారు. విశేషమేమిటంటే వీరు ఇరువురు వైసీపీ నుంచి గెలిచి టీడీపీలోకి చేరిన వారే కావడం.

# చిరంజీవికి లైఫ్ టైం అచీవ్ మెంట్ అవార్డుతో సన్మానం

### హర్షం వ్యక్తం చేసిన గూడంశెట్టి రవికుమార్



**చంద్రశేఖరపురం పెన్ పవర్ మార్చి 20**

పద్మ విభూషణ్ అవార్డు గ్రహీత సీనియర్ అగ్ర కథానాయకుడు కొణిదల చిరంజీవి ఖాతాలో లైఫ్ టైం అచీవ్ మెంట్ అవార్డుతో బ్రిటన్ పార్లమెంట్ లో జీవిత సాఫల్య పుష్కారంతో సత్కరించడం పట్ల చంద్రశేఖరపురం మండల జనసేన పార్టీ నాయకులు గూడంశెట్టి రవికుమార్ హర్షం వ్యక్తం చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిరంజీవికి గ్రేట్ బ్రిటన్ రాజధాని లండన్ లో అక్కడ పార్లమెంటు సభ్యుల సమక్షంలో బ్రిటన్ ఎంపీ నృపేంద్ర మిశ్రా ఆధ్వర్యంలో హౌస్ ఆఫ్ కామన్స్ సభలో చిరంజీవి ని అవార్డుతో పాటు ఘనముగా సత్కరించారు చిరంజీవి సినిమాలు రాజకీయాలు తోపాటు బ్లడ్ ఐ బ్యాంకు ద్వారా సామాన్య ప్రజలకు అపర్ణ హస్తము అందిస్తూ సమాజానికి ఎంతో మేలు చేస్తున్న సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని అన్నారు గ తేడాది చిరంజీవికి గిన్నిస్ బుక్ వరల్డ్ రికార్డు ఏఎన్ఆర్ జాతీయ పుష్కారం ఇంటర్నేషనల్ ఇండియన్ ఫిల్మ్ అకాడమీ అవుట్ స్టాండింగ్ ఇన్ ఇండియన్ సినిమా గౌరవం దక్కిందని అన్నారు యూకే పార్లమెంటులో చిరంజీవికి ఘనముగా సత్కరించి అవార్డుతో సన్మానం చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

## పరిశ్రమల కోసం భూసేకరణలో చేవూరు దళిత కాలనీని, స్మశానాన్ని, సాయి పబ్లిక్ హై స్కూల్ ను మినహాయించాలని డిమాండ్.

### చేవూరులో సబ్ కలెక్టర్ కు వినతి పత్రం అందజేత.



**గుడ్లూరు, పెన్ పవర్, మార్చి 20:**

రామయపట్నం పోర్టుకు అనుబంధంగా పరిశ్రమల కోసం, ఫిబ్రవరి 25వ తేదీన దళిత కాలనీని, సాయి హై స్కూల్ ను భూసేకరణ చేస్తామని ఇచ్చిన నోటిఫికేషన్ను రద్దు చేయాలని కోరుతూ, చేవూరు ప్రజలు సిపిఎం ఆధ్వర్యంలో గురువారం చేవూరు వచ్చిన కందుకూరు సబ్ కలెక్టర్ తిరుమణి శ్రీ పూజ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రాజశేఖర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం గుడ్లూరు ఏరియా కార్యదర్శి జీ.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, సాయి పబ్లిక్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్లో , 300 మంది విద్యార్థిని విద్యార్థులు, చదువుకుంటున్నారని, ఈ స్కూల్ని భూ సేకరణలో పెట్టినందువల్ల, నష్టపోతారని, అలానే, దళిత కాలనీ మొత్తం కూడా భూ సేకరణ పెట్టడం వలన వందలాది మంది నిరుపేదలు, నిరాశ్రయులు అవుతారని వెంటనే సర్వే నెంబర్ 848, 849, 585/1, 585/2, తదితర నంబర్లను, భూ సేకరించి మినహాయించి, వెంటనే డి నోటిఫికేషన్ విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేకుంటే, దీనిపై 24వ తేదీన పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని హెచ్చరిక చేశారు. అలానే ప్రస్తుతం నిర్వాసితులకు ఎకరాకు 23 లక్షలు చెల్లిస్తున్నారని, ఇది మాకు ఏమాత్రం కూడా, సరిపోదని, గోరుచుట్టుపై రోకటిపోటు లాగా, అసైన్మెంట్ భూములకు, 21.80000ఇవ్వడం సరైన పద్ధతి కాదని పట్టా భూములతో సమానంగా అసైన్మెంట్ భూములకు కూడా నష్టపరహారం చెల్లించాలని సిపిఎం డిమాండ్ చేసింది. పోర్టు వస్తే, వేలాది మంది నిరుద్యోగులకు ఉద్యోగాలు వస్తాయని ఈ ప్రాంత ప్రజలు ఆశతో ఎదురు చూశారని, కానీ ఉన్న ఉద్యోగాలు కూడా తొలగించే పరిస్థితి ఉందని, వెంటనే స్థానిక ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు స్పందించి, స్థానిక యువతీ యువకులకు ఉద్యోగాలు కల్పించి ఆదుకోవాలని ఈ సందర్భంగా చేవూరు గ్రామ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు, ఇరువురి బ్రహ్మయ్య .జీ.వెంకటేశ్వర్లు , గ్రామ సర్పంచ్ శెట్టిపల్లి వెంకటేశ్వర్లు .సాయి స్కూల్ అధినేత బాసం వెంకటేశ్వర్లు, చేవూరు యువకులు, అక్కిలగుంట దానియేలు, చేవూరి కరుణాకర్, మధు, చెవూరు బ్రహ్మయ్య, కొండయ్య తదితరులు వినతి పత్రం ఇచ్చిన వారిలో ఉన్నారు.

# సంతోషానికి మించిన సంపద ఈ సృష్టిలోనే లేదు

## కలతలన్నీ పక్కన పెట్టి సంతోషంగా జీవించండి -జన విజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు స్వరూప రెడ్డి

**గిద్దలూరు పెన్ పవర్ మార్చి 20**

ప్రపంచ సంతోష సూచిలో వరుసగా 8వ సారి ఫిన్లాండ్ తొలి స్థానంలో నిలిచింది. 147 దేశాలతోకూడిన ఈ జాబితాలో మన దేశం 118 వ స్థానంలో నిలిచింది. సామాజిక మద్దతు, ఆయుర్దాయం, స్వేచ్ఛ, దాతృత్వం, అవినీతి వంటి అంశాలను పరిగణలోకి తీసుకొని ఈ ర్యాంకులు నిర్ణయిస్తారని మనిషి సంతోషంగా ఉండాలంటే ముందు అతనికి మౌలిక సదుపాయాలు ఉండాలని జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు పి. స్వరూపరెడ్డి పేర్కొన్నారు. గురువారం అంతర్జాతీయ సంతోష దినోత్సవం రాచర్ల స్పందన విద్యాసంస్థల్లో ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు పి.స్వరూపరెడ్డి పాల్గొని ప్రసంగించారు. ప్రపంచంలో పేదరకం, నిరుద్యోగం వంటి ఎన్నో సమస్యలు వున్నాయని. వీటిని అధిగమించాలంటే మనిషికి తిండి, ఇల్లు వంటి కనీస సౌకర్యాలు ఉండాలని.ప్రపంచంలో ఫిన్ ల్యాండ్ ప్రజల అత్యధిక సంతోషంగా వున్నారని వివిధ నివేదికలు చెబుతున్నాయన్నారు. ఆ తర్వాత యూరప్ ఖండ ప్రజలు చాలా సంతోషంగా ఉన్నారని తెలుస్తుందన్నారు.

1972 సంవత్సరంలో భూటాన్ రాజు జిగ్మే సింగ్యే వాంగ్ చుక్ ఒక దేశ పురోగతిని దాని సంతోషాన్ని బట్టి కొలవాలని, దేశ పురోగతిని ఎంత ఉత్పత్తి చేస్తుందో, ఎంత డబ్బు సంపాదిస్తుందో కాదని అన్నాడన్నారు. దీనిని గ్రాస్ నేషనల్ హ్యాపీనెస్ (జీఎనెచ్) గా ఆయన అభివర్ణించారని పేర్కొన్నారు. ఇందుకోసం భూటాన్ దేశం ప్రజల మానసిక ఆరోగ్యం, సాధారణ ఆరోగ్యం, సమయాన్ని ఎలా గడుపుతారు, ఎక్కడ నివసిస్తున్నారు, విద్య, పర్యావరణం వంటి విషయాల ఆధారంగా ఆనందాన్ని కొలవడానికి ఒక వ్యవస్థను అభివృద్ధి చేసిందని. ఇందుకు గాను భూటాన్ ప్రజలు సుమారు 300 ప్రశ్నలకు సమాధానం ఇస్తారని, పురోగతిని కొలవడానికి ప్రతి సంవత్సరం ఫలితాలను పోల్చుతారని తెలిపారు. దేశం కోసం నిర్ణయాలు తీసుకోవడానికి ప్రభుత్వం గ్రాస్ నేషనల్ హ్యాపీనెస్ లో ఉన్న ఫలితాలను, ఆలోచనలను ఉపయోగిస్తుందన్నారు. ఇతర ప్రదేశాలు ఈ రకమైన నివేదిక లాంటి సారూప్యముతో వెర్షన్లను ఉపయోగిస్తాన్నారని. కెనడాలోని విక్టోరియా నగరం, అమెరికా లోని సియాటెల్, వెర్మాంట్ రాష్ట్రం ఇలాంటి వ్యవస్థను




పెట్టుకున్నారన్నారు. అంతర్జాతీయ సంతోష దినోత్సవం వెనుక ఉన్న వ్యక్తి జేమ్ ఇలియన్ అనే ఐక్యరాజ్యసమితి సలహాదారు సంతోషాన్ని పెంపొందించడానికి అంతర్జాతీయ దినోత్సవం ఆలోచనను 2011 సంవత్సరంలో సూచించాడన్నారు, దానిని 2012లో సెక్రటరీ జనరల్ బాన్ కీ మూన్ ఆమోదించారని పేర్కొన్నారు. 2011 లో, ఐక్యరాజ్యసమితి సర్వప్రతినిధి సభ ఒక తీర్మానాన్ని ఆమోదించిందని, ఇందులో సంతోషాన్ని



"ప్రాథమిక మానవ లక్ష్యం"గా గుర్తించిందని. "ప్రజలందరి ఆనందం, శ్రేయస్సును ప్రోత్సహించే ఆర్థిక వృద్ధికి మరింత సమ్మిళిత, సమానమైన, సమతుల్య విధానం"కు పిలుపునిచ్చిందన్నారు. 2013లో తొలిసారిగా ఈ దినోత్సవాన్ని నిర్వహించారని. ఈ ఏడాది కేరింగ్ అండ్ షేరింగ్ అనే థీమ్ తో ఈ దినోత్సవాన్ని జరుపుతున్నారన్నారు. సంతోషము ప్రయోజనాలలో కొంతమంది శాస్త్రవేత్తల అభిప్రాయం ప్రకారం, మానవ ఆరోగ్యానికి కీలకమైనదని.సంతోషానికి ఒక పరిమితి అంటూ ఉండదని. కొందరు ఇతరులకు సహాయం చేయడం ద్వారా సంతోషము ప్రయోజనాలలో కొంతమంది శాస్త్రవేత్తల అభిప్రాయం ప్రకారం, మానవ ఆరోగ్యానికి కీలకమైనదని.సంతోషం అనేది వివిధ రూపాల్లో ఉంటుందని. కొందరు ఎదుటివారికి సహాయాన్ని అందించడం ద్వారా సంతోషం పొందుతారని. మరి కొందరు వివిధ ప్రాంతాలను చూడటం ద్వారా, ఇంకొందరు పుస్తకాలు చదవటం ద్వారా సంతోషం పొందుతారని. మనిషికి భౌతిక కష్టాలు తీరితేనే సంతోషంగా ఉంటాడనితెలిపారు. ఏది ఏమైనా అంతర్జాతీయ ఆనందం లేదా సంతోష దినోత్సవం సందర్భంగా మీఆనందాన్ని ఇతరులతో పంచుకోండి. అది ఎంత చిన్నదైన సరే మీ స్నేహితులు, కుటుంబ సభ్యులతో ఏదైనా సంతోషకర విషయాన్ని తెలియజేయండని. ఒకరికొకరు శుభాకాంక్షలు చెప్పుకోండి, ప్రోత్సహించుకోండి. ఇలా సంతోషకరమైన క్షణాలను ఆస్వాదించండనితెలిపారు. ఎవరికైన పుట్టినరోజు, పెళ్లి రోజు ఉంటే వారికి శుభాకాంక్షలు తెలియజేయండి. మీరు చేసే చిన్న ఆత్మీయ పలకరింపు లేదా ఒక మెసేజ్ ఇంకొకరి మొఖంలో చిరునవ్వుని వెలిగించవచ్చునన్నారు.

# విద్యుత్ అదనపులోడు క్రమబద్ధీకరించుకునే వినియోగదారులకు సువర్ణవకాశం

### 50 శాతం రాయితీ సౌకర్యం కల్పించిన విద్యుత్ శాఖ.

### ఈ సదవకాశం జూన్ 30వ తేదీ వరకు మాత్రమే -కొమరోలు విద్యుత్ శాఖ ఏఈ శ్రీనివాసులు.

**కొమరోలు పెన్ పవర్ మార్చి 20**

అదనపులోడు క్రమబద్ధీకరించుకో దలచిన గృహ వినియోగదారులకు విద్యుత్ శాఖ 50% రాయితీతో సువర్ణ అవకాశం కల్పిస్తున్నదని కొమరోలు విద్యుత్ శాఖ ఏఈ ఎం శ్రీనివాసులు తెలిపారు. సాధారణంగా ఒక కిలో వాట్ లోడు క్రమబద్ధీకరణ కొరకు వినియోగదారులు డెవలప్మెంట్ చార్జీల కింద విద్యుత్ శాఖకు 2,000 రూపాయలు చెల్లించాల్సి ఉంటుందని ఆయన తెలిపారు. అయితే విద్యుత్ శాఖ కల్పిస్తున్న రాయితీ ఆధారంగా కేవలం వెయ్యి రూపాయలు మాత్రమే చెల్లిస్తే సరిపోతుందని ఆయన తెలిపారు . ఒక కిలో వాట్ అసలు ధర 2,250 రూపాయలు కాగా, రాయితీ తరువాత 1,250 రూపాయలు చెల్లించాలన్నారు .రెండు కిలోవాట్లకు అసలు ధర 4,450 రూపాయలు కాగా ,రాయితీ తరువాత 2,450 రూపాయలు, మూడు కిలోవాట్లకు చెల్లించవలసిన అసలు ధర 6,650 రూపాయలు కాగా ,రాయితీ తరువాత 3,650 రూపాయలు, నాలుగు కిలోవాట్లకు 8,850 అసలు ధర కాగా రాయితీ తరువాత 4,850 రూపాయలు, ఐదు కిలోమీటర్లకు 11,050 రూపాయలు కాగా రాయితీ తరువాత 6,050 రూపాయలు చెల్లించవలసి ఉంటుందని ఆయన చెప్పారు .చెల్లింపులకు ఏపీసి పిడిసిఎల్ అధికారిక వెబ్సైట్లో పొందుపరిచిన వాలంటరీ అడిషనల్ లోడ్ స్కీమ్ అనే లింకు ద్వారా గాని లేదా సమీపంలోని విద్యుత్ రెవెన్యూ కార్యాలయం ను సందర్శించి చెల్లించవచ్చని ఏఈ శ్రీనివాసులు తెలిపారు.



## ఎస్సీ వర్గీకరణపై అసెంబ్లీ తీర్మానంపై ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు అడపా మోహన్ మాదిగ హర్షం



**పెన్ పవర్ చిలకలూరిపేట మార్చి 20:**

ఎస్సీ వర్గీకరణకు కట్టుబడి, ఆ మాట నిలబెట్టుకుంటున్న కూటమి ప్రభుత్వానికి ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు అడపా మోహన్మాదిగ హర్షం వ్యక్తం చేశారు. దశాబ్దాల తరబడి మాదిగ జాతి అభ్యున్నతి కోసం ఎన్నో ఉద్యమాలు జరిగాయని, ఎంతో త్యాగాల ఫలితంగా ఎస్సీ వర్గీకరణ సాధ్యమైందన్నారు. శాసనసభ తీర్మానాన్ని కేంద్రానికి పంపనున్నారని వెల్లడించారు. సీఎం ఈ దిశలో గతం నుంచి ఎస్సీ వర్గీకరణకు కట్టుబడి ఉంటానని ఇచ్చిన మాటకు నేడు న్యాయం చేశారని వెల్లడించారు. ఎస్సీ వర్గీకరణపై అసెంబ్లీలో తీర్మానం చేయటానికి కారకులైన వారందరికీ ఈ సందర్భంగా అడపా మోహన్ మాదిగ కృతజ్ఞతలు తెలిపారు. ఎస్సీ వర్గీకరణ సాకారం కావడంలో కీలక భూమిక వహించిన వ్యక్తి చంద్రబాబునాయుడేనని, మరియు రిజర్వేషన్ పోరాటాలలో అమరులైన మాదిగ జాతి ముద్దుబిడ్డలు విజయమని తెలిపారు.

# వైసీపీ అధినేత జగన్ మోసం చేశారు

## నిస్వార్థంగా పనిచేసినా తగిన గౌరవం ఇవ్వలేదు -అత్మగౌరవం కోసమే పార్టీని వీడుతున్న త్వరలో టీడీపీలోకి చేరుతున్నా ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్

**ఎన్ పవర్ చిలకలూరిపేట మార్చి 20:**

వైసీపీ అధినేత జగన్ వైఖరి, మోసం వల్లే ఆ పార్టీకి రాజీనామా చేస్తున్నా. కాంగ్రెస్ పార్టీలో ఉన్న నేను.. 2011లో వైకాపాలో చేరా. దాదాపు 14 ఏళ్లు ఉమ్మడి గుంటూరు జిల్లాలో వైకాపా బలోపేతానికి కృషి చేశా. 2019 ఎన్నికల్లో విజయం ఖాయం అనుకుంటున్న వేళ మరో వ్యక్తిని తీసుకొచ్చి నిలబెట్టారు. పార్టీ అధికారంలోకి వస్తే నన్ను ఎమ్మెల్సీ చేసి మంత్రి పదవి ఇస్తానని జగన్ బహిరంగంగా హామీ ఇచ్చారు. జగన్ మాట విని కార్యకర్తలు, అభిమానులు పార్టీ విజయం కోసం పనిచేశారు. అధికారంలోకి వచ్చిన తర్వాత జగన్ మాట తప్పి వేరే వారికి మంత్రి పదవి ఇచ్చారు. ప్రతి ఎమ్మెల్సీ ఎన్నికల వేళ మర్రి రాజశేఖర్కు పదవి అంటూ మోసం చేశారు. పార్టీ కోసం నిస్వార్థంగా పనిచేసిన నాకు కనీస గౌరవం ఇవ్వలేదు అందుకే తాను పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. గురువారం ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. 2019 ఎన్నికలకు ముందు ఎన్నికల బహిరంగ సభలో చిలకలూరిపేటలో పార్టీని గెలిపిస్తే తనకు ఎమ్మెల్సీ పదవి ఇచ్చి మంత్రిని చేస్తానని వైఎస్ జగన్ హామీ ఇచ్చారని పేర్కొన్నారు. పార్టీ అధికారంలోకి వచ్చాక 2019 నుంచి నాలుగేళ్ల పాటు అదిగో, ఇదిగో అంటూ ఎమ్మెల్సీ పదవిని నాలుగేళ్ల తరువాత ఇచ్చారని చెప్పారు. 2024 ఎన్నికల్లో తన పేరు ఎమ్మెల్యే టికెట్కు పరిశీలించకుండా ఇతరులకు కేటాయించి వారి విజయం కోసం పనిచేయమంటే పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు పార్టీ కోసం శ్రమించానని తెలిపారు. 2024 ఎన్నికల్లో పార్టీ అపజయం పొందాక తనను పార్టీ అధిష్టానం తాడేపల్లికి పిలిపించి చిలకలూరిపేట నియోజకవర్గ బాధ్యతలు తీసుకోవాలని చెప్పారని, దానికి



తాను అంగీకరించినప్పటికీ దసరాకు ఇన్చార్జిగా ప్రకటిస్తామని చెప్పి గుంటూరులో 53వేల ఓట్లతో ఓటమి చెందిన వారికి ఇన్చార్జి పదవి కట్టబెట్టారని వెల్లడించారు. పార్టీ కష్టకాలంలో పార్టీ కోసం పనిచేద్దామని అనుకున్నా తన పట్ల పార్టీ అధిష్టానం వ్యవహరించిన విధానం బాధ కలిగించిందన్నారు. దీంతో ఇంకా పార్టీలో కొనసాగడం సముచితం కాదని రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. పార్టీ ద్వారా లభించిన ఎమ్మెల్సీ పదవికి రాజీనామా సమర్పించాకే, పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఎమ్మెల్సీ పదవికి ఇచ్చిన రాజీనామాను ఆమోదించాల్సిన బాధ్యత శాసనమండలి చైర్మన్పై ఉందని తెలిపారు. తనకు ఎమ్మెల్సీ పదవి కల్పించిన మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఆత్మగౌరవం కోసమే వైసీపీను వీడుతున్నా. త్వరలో తెలుగుదేశం పార్టీలో చేరతా" అని మర్రి రాజశేఖర్ తెలిపారు.

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, Published at D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS, D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Editor: G.APPARAO, (Responsible for selection of news under the PRB Act ) RNI : APTEL/2014/58046 e-mail:penpower9@gmail.com

## బాల కార్మిక వ్యవస్థను

# నిర్మూలించాలి

## మాలకొండ రెడ్డి.



**కావలి పెన్ పవర్ -మార్చి 20**

సమాజంలో బాల కార్మికులు పెరుగుతున్నారని దీని కొరకు పౌర సంస్థలు నిరంతరం కృషి చేసి బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించి బాలల భవిష్యత్తు బంగారు భవిష్యత్తు అని లోక్ అదాలకు సభ్యులు ఎం మాల కొండారెడ్డి పేర్కొన్నారు. బడి బయట పిల్లలను పాఠశాలలో చేర్పించాలని కోరారు. తల్లిదండ్రుల అవగాహన లోపం వల్ల వీధిలో తిరుగుతున్న బాల బాలికలను పాఠశాలలో చేర్పించి విద్యాహక్కు చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని తెలిపారు. బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించడానికి లెక్క లేనన్ని చట్టాలు అమల్లో ఉన్నప్పటికీ బాల కార్మిక వ్యవస్థ పెరుగుతూనే ఉంది ఇప్పటికైనా ప్రజా ప్రతినిధులు పౌర సంస్థలు కలిసికట్టుగా కృషి చేసి బాలల హక్కులను పరిరక్షించి బాలబాలికలను పాఠశాలకు పంపాలని కోరారు. సమాజంలో బాల బాలికలను హోటల్లో గాని ఫ్యాక్టరీలో గాని షాపుల్లో గాని పనిచేయించుకోవడం నేరమన్నారు విద్యాహక్కు చట్టంపై ప్రజలకు అవగాహన పెంపొందించి బాల బాలికలను ఉన్నత విద్యను అభ్యసించడానికి ప్రోత్సహించాల్సిన బాధ్యత సమాజంపై ఉందన్నారు. దీని కొరకు మేధావులు ఉద్యోగులు తల్లిదండ్రులు నిరంతరం కృషి చేయాలి అన్నారు.

# పెన్ పవర్

## నెల్లూరు । తిరుపతి । చిత్తూరు

## ఘనంగా వేములపాటి

# అజయ్ జన్మదిన వేడుకలు

**బ్యూరో రిపోర్టర్ పెన్ పవర్ నెల్లూరు- మార్చి 20**



ఏపీ టెట్కో చైర్మన్ నెల్లూరు జిల్లా పర్యవేక్షకులు వేములపాటి అజయ్ జన్మదినం సందర్భంగా జనసేన పార్టీ నెల్లూరు జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం వేములపాటి అజయ్ జన్మదినాన్ని పురస్కరించుకొని నెల్లూరు సిటీ జనసేన క్రియాశీలక సభ్యుడు చెరుకూరు సుబ్బు అకాల మరణం పొందడంతో వారి కుటుంబం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న కారణంగా వారి బిడ్డలకి స్కూల్ ఫీజు కట్టి ఆ కుటుంబాన్ని ఆదుకోవడం జరిగింది. ఈ సందర్భంగా జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్ మాట్లాడుతూ శుభకార్యాలందు వేడుకలకు దూరంగా సమాజానికి ఉపయోగపడే మంచి పనులు చేయండి అన్న జనసేన నాయకులు ఏపీ టెట్కో చైర్మన్ నెల్లూరు జిల్లా పర్యవేక్షకులు వేములపాటి అజయ్ సూచనల మేరకు ప్రతి జన సైనికుని కుటుంబానికి మద్దతుగా నిలవాలన్న వారి సంకల్పాన్ని ముందుకు తీసుకు వెళ్లేందుకు ఈరోజు జనసేన క్రియాశీలక సభ్యుడు చెరుకూరు సుబ్బు కుటుంబాన్ని ఆదుకొని వారి పిల్లల చదువులకు అవసరమైన ఫీజును స్కూల్ యాజమాన్యానికి చెల్లించడం జరిగిందని అన్నారు. చెరుకూరు సుబ్బు కుటుంబానికి అండగా నిలబడినందుకు ప్రతి జన సైనికుడికి కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే జనసేన నాయకులు వేముల పాటి అజయ్ నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని కోరుకున్నారు.

## పాదర్తి చెంచుకృష్ణయ్య

## 12వ వర్ధంతి కార్యక్రమం



**కావలి పెన్ పవర్ -మార్చి 20**

కావలిలో పాదర్తి చెంచుకృష్ణయ్య 12వ వర్ధంతి పురస్కరించుకొని పట్టణంలోని ఒంగోలు బస్ స్టాండ్ "తిరుమల జనరల్ స్టోర్స్ వద్ద వారి కుమారులు పాదర్తి ప్రసాద్ రావు,డా. పాదర్తి నాగరాజు, సురేష్ బాబు, ఉదయ్ కుమార్ లు పేదలకు అన్నదానం మరియు మజ్జిగ పంపిణీ చేశారు. మరియు పాదర్తి చెంచు కృష్ణయ్య జ్ఞాపకార్ధంగా కావలి శివాలయం దగ్గర నూతనంగా నిర్మిస్తున్న శివ శంకర తీర్ధంఅపర కర్మ కాండల భావనా నిర్మాణానికి 10,116/-రూ,ఒక ట్రాక్టర్ ఇటుక విరాళంగా ఆందజేసారు. ఈ కార్యక్రమానికి ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షులు తటవర్తి రమేష్ ,ఓరుగంటి రామకృష్ణ ,తిరివీధి ప్రసాద్ ,బల్సా ప్రసాద్,సెవెన్ లయన్స్ సభ్యులు గాధంశెట్టి వేణు,సువర్ణ శ్రీనువాసులు, పెట్టుగాని రమేష్,పెసల పవన్, కావలి చిన జయ్యర్ స్వామి శ్రీనివాస ఆచారి,ఒరుగంటి రవి,సురేష్,గాధం శెట్టి మధు,టంగుటూరి రవి, కుటుంబ సభ్యులు,బంధు మిత్రులు,తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కాకర్ల పాలనలో

# అభివృద్ధి దిశగా జలదంకి మండలం



**జలదంకి పెన్ పవర్ -మార్చి 20**

గత ఐదు సంవత్సరాల వైసిపి పాలనలో జలదంకి మండలంలో ఎటువంటి అభివృద్ధి జరగలేదని అమెరికాలో స్థిరపడి తన జన్మభూమికి సేవ చేయాలని కాంక్షతో రాజకీయాల్లోకి వచ్చిన ఎమ్మెల్యే కాకర్ల పై వైసిపి నాయకులు అసత్య ఆరోపణలు చేయడాన్ని జలదంకి మండలం ఎన్డీఏ కూటమి నేతలు ఖండించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ఉన్నత విద్య అభ్యసించి అమెరికాలో ఎన్ఆర్ఐ గా పేరు తెచ్చుకొని అక్కడ మంచి కార్యక్రమాలు చేస్తూ సొంత నియోజకవర్గానికి సేవ చేయాలని సంకల్పంతో ఉదయగిరి నియోజకవర్గాన్ని ఎంచుకొని రాజకీయాల్లోకి అడుగు పెట్టారన్నారు. ఎమ్మెల్యేగా గెలిచిన అనంతరం 9 నెలల పాలనలో పేద ప్రజల సంక్షేమానికి ఎల్లవేళలా కృషి చేస్తూ ప్రశంసలు పొందుతున్నారని అన్నారు. ఆయన పాలనలో జలదంకి మండలంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయని అన్నారు. అటువంటి మా నాయకుడి పై జామాయిల్ చెట్లు నరుక్కొని నగదు సంపాదించారని అవినీతి ఆరోపణలు చేయడం వైసిపి నాయకులకు తగదు అన్నారు.మా ఎమ్మెల్యే పై ఇటువంటి ప్రచారాలు చేసి ఆనందం పొందాలనుకుంటే మీకు తెలుగుదేశం పార్టీ కార్యకర్తల బలం చూపిస్తామని తెలిపారు. మీరు ఇలాగే మా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మా యువనేత లోకేష్ ,మా ఎమ్మెల్యే కాకర్ల సురేష్ పై అసభ్య ఆరోపణలు చేస్తే సహించేది లేదన్నారు.ఈ కార్యక్రమంలో జనసేన నాయకుడు నిమ్మలపల్లి రామ్ చైతన్య, టిడిపి మండల పార్టీ అధ్యక్షులు పులిగుంట మధు రెడ్డి, బిజెపి మండల పార్టీ అధ్యక్షులు ముడి కిషోర్ రెడ్డి , చిత్తా బత్తిన మస్తాన్ రెడ్డి, గంట అశోక్, తిరుమల్ రెడ్డి , నక్క మాధవరావు, ఏగూరి రఘు, కూరపాటి సుధాకర్ రెడ్డి, పచ్చ పెంచల నాయుడు, వినోద్, కుట్టు బోయిన మాధవరావు,ఎస్.కె జానీ భాష, వంశి, మరియు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కార్యదర్శులు, సచివాలయం సిబ్బందికి ఫిట్నెస్ పై ట్రైనింగ్

**కావలి రూరల్- పెన్ పవర్ మార్చి 20**

కావలి మండల ప్రజా పరిషత్ కార్యాలయం లో గురువారం కావలి రురల్ మండల పరిధిలో పనిచేసే పంచాయతీ కార్యదర్శులకు, సచివాలయం సిబ్బందికి, ఎంపీడీవో సిహెచ్ శ్రీదేవి ఆధ్వర్యంలో ఫిట్నెస్ పై ట్రైనింగ్ నిర్వహించడం జరిగింది. ఈ ట్రైనింగ్ ఇవ్వడానికి హైదరాబాద్ నిజం హాస్పిటల్ నుండి డాక్టర్ రమేష్, డాక్టర్ సంతోష్ కుమార్, విచ్చేశారు. ఈ సందర్భంగా ఫిట్నెస్ కి సంబంధించిన అనేక అంశాలను ప్రస్తావించి వారికి వివరించడం జరిగింది. శరీరంలో వచ్చే అనేక విధములైన నొప్పులు నివారణకు అనుసరించవలసినటువంటి ఎక్సైజ్ లు గురించి వివరించారు. ఈ ఫిట్నెస్ పై జీవించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు ఈ కార్యక్రమంలో మండల పరిషత్ కార్యాలయం ఏ ఓ సంధ్య లక్ష్మీ పంచాయతీ కార్యదర్శులు మరియు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.






## కోరిడ్ సంస్థ ఆధ్వర్యంలో

# వృత్తి విద్య కోర్సులపై అవగాహన సదస్సు

**కావలి పెన్ పవర్- మార్చి 20**

కావలి పట్టణం లోని బాపూజీ నగర్ లో ఉన్న కొరీడ్ సంస్థ ఆఫీసు నందు గురువారం కోరీడ్ సంస్థ డైరెక్టర్ డాక్టర్. ఆర్. జైపాల్ ఆధ్వర్యంలో చదువుకొని గ్రామాలలో గృహాల వద్ద ఖాళీగా ఉన్న విద్యార్థిని, విద్యార్థులకు పలు వృత్తి విద్య కోర్సులపై అవగాహన కల్పించడం జరిగింది. ఈ వృత్తి విద్యలో నైపుణ్యత కలిగిన వారిచే విద్యార్థిని, విద్యార్థులకు కంప్యూటర్ రేడియో, టీవీ,సెల్ ఫోన్, ఎలక్ట్రిషన్, వైన్డింగ్ పలు కోర్సులపై అవగాహన కల్పించారు. నిరుద్యోగులు ఈ కోర్సులలో చేరి వారి కాళ్ళ మీద వారు నిలబడుటకు ఈ వృత్తి విద్య కోర్సు ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కోరీడ్ సంస్థ సూపర్వైజర్ డి. సునీల్ రాజ్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.





# ఏప్రిల్ 8 న అప్పన్న వార్షిక కళ్యాణం





- వివిధ డిపార్ట్మెంట్ల వారితో కళ్యాణ ఏర్పాట్లుపై చర్చలు
- ఆలయ అధికారులతో పాల్గొన్న ఈవో. కె.సుబ్బారావు

**సింహచలం, పెన్ పవర్, మార్చి 20 :** శ్రీ వరాహా లక్ష్మీ నృసింహస్వామి ఆలయంలో ఏప్రిల్ 8న వార్షిక కళ్యాణోత్సవం నిర్వహించనున్నారు. ప్రతి ఏటా సంప్రదాయ బద్దంగా నిర్వహించే ఈ ఉత్సవాన్ని ఈ ఏడాది అత్యంత వైభవంగా జరిపించనున్నారు. ఇందులో భాగంగా ఉగాది పర్వదినం రోజున ఆలయంలో పెళ్లిరాట వేయనున్నారు. అదే రోజు నుంచి స్వామి పెళ్లి పనులు ప్రారంభించనున్నారని ఆలయ ప్రధానార్చకులు శ్రీనివాసచార్యులు తెలియజేశారు.
ఏప్రిల్ 8న రాత్రి 8గంటలకు రథోత్సవం, 10.30 గంటలకు కళ్యాణోత్సవం జరిపించనున్నారు. ఈ నేపధ్యంలో గురువారం ఆలయ ఈవో కె. సుబ్బారావు ఆయా ఉత్సవాలకు సంబంధించి వైదిక వర్గాలతో కలసి చర్చించి, చేయవలసిన ఏర్పాట్లు పై ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాసరాజు, బండారు రాంబాబు ఇతర అధికారులతో చర్చించారు. ప్రధానంగా భక్తుల రాకపోకలు, స్వామిని సులభతరంగా భక్తులు దర్శించుకోవడానికి అవసరమైన ఏర్పాట్లపై వైదిక వర్గాల నుంచి సలహాలు స్వీకరించారు. గత ఉత్సవాల నిర్వహణ, అమలు ఇతర అంశాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సమన్వయ సమావేశానికి ఏసీపి, గోపాలపట్నం సిఐ అప్పారావు, ట్రాఫిక్ సిఐ శ్రీనివాసరావు, ఎస్సై అప్పలనాయుడు మెడికల్ డిపార్ట్మెంట్, డాక్టర్. రామిరెడ్డి ఏపీ ఈపీడీసీఎల్ ఏఇ రామనాయుడు, ఏపీఎస్ఆర్టీసీ, ఫైర్ డిపార్ట్మెంట్, ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ డిపార్ట్మెంట్, వివిధ డిపార్ట్మెంట్ల అధికారులు ఆలయఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ కె సుబ్బారావుతో సమావేశమై స్వామివారి కల్యాణ మహెూత్సవం అత్యంత వైభవంగా జరిగే విధంగా కృషి చేస్తామని తెలియజేశారు. ఈ సమావేశంలో డిఈఓ ఎస్ రాధా, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాసరాజు, బండారు రాంబాబు, దేవస్థానం సహాయ కార్య నిర్వహణ అధికారి ఎన్ ఆనంద్ కుమార్, రాజేంద్రకుమార్, పిల్లా శ్రీనివాస్, డిఈ హరి, సూరిబాబు, ఏఈ తాతాజీ, పర్యవేక్షణ అధికారులు వి జీఎస్ కే ప్రసాద్, పాలూరి నర్సింగరావు, రాజ్యలక్ష్మి శ్రీనివాసరావు, ప్రసన్నలక్ష్మి, తదితరులు హాజరయ్యారు ఈ సందర్భంగా ఆలయ కార్య నిర్వహణ అధికారి వివిధ డిపార్ట్మెంట్ అధికారులను దేవస్థానం సిబ్బందిని స్వామివారి కల్యాణం అత్యంత వైభవంగా దిగ్విజయం చేయాలని కోరారు.

# వాల్మీకి బోయలను మాజాతిలో కలపొద్దు.

- మీకు అంత ప్రేమ ఉంటే మీ జాతిలో కలుపుకోండి.
- భారతీయ ఆదివాసి పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రాజబాబు



**చింతపల్లి పెన్ పవర్ మార్చి 20 :-** వాల్మీకి బోయల్ని మా జాతిలో కలపద్దని మీకు వారిపై ప్రేమ ఉంటే మీ కులాలలో కలుపుకోండని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు, మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి భారత్ ఆదివాసి పార్టీ అధ్యక్షుడు మెట్టడం రాజు బాబు సూచించారు. గురువారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ అనాధికాలంగా అడవుల్లోనే బ్రతుకుతున్న ఆదివాసీల జీవితాలను ప్రభుత్వాల ప్రశాంతంగా ఉండనివ్వడం లేదన్నారు. 1950 జనవరి 26వ తారీఖున రాజ్యాంగం అమలులోకి వచ్చినప్పటినుండి ఏదో ఒక కులాన్ని తీసుకొచ్చి గిరిజన జాబితాలో కలుపుతూనే ఉన్నారన్నారు. రాజ్యాంగం అమల్లోకి వచ్చినప్పుడు దేశంలో ఉన్న ఆదివాసీలలో 2 ఉప జాతులు ఉండగా ఏదో ఒక కులాన్ని గిరిజన జాబితాలో కలపడం వల్ల ప్రస్తుతం 700 పైచిలుకు ఉపజాతులు ఏర్పడ్డాయి అన్నారు. అప్పటికి గిరిజన రిజర్వేషన్ నాలుగు శాతం ఉండగా వివిధ కులాలను గిరిజన జాబితాలో కలపడం వల్ల ప్రస్తుతం రిజర్వేషన్ ఆరు శాతానికి వచ్చిందన్నారు. ఈ ఆరు శాతం రిజర్వేషన్ కూడా ఎవరైతే వేరే కులాల నుండి కలపబడ్డారు వారే అనుభవిస్తున్నారు తప్ప నిజమైన ఆదివాసీలకు నష్టం జరుగుతుందని ఆయన తెలిపారు. గిరిజన ఆడపిల్లలను గిరిజన ఇతరులు పెళ్లి చేసుకుని గిరిజనుల పేర్లతో కొంతమంది గిరిజనులతో సంబంధం లేకుండా మరికొంతమంది బోగస్ గిరిజనులు గిరిజన రిజర్వేషన్ను ఉపయోగించుకుంటున్నారని ఆయన అన్నారు. దీనివల్ల నిజమైన ఆదివాసీలకు తీవ్ర నష్టం జరుగుతోందని దీనిపై పాలవకులు ఆలోచించాలి తప్ప ఓటు బ్యాంకు రాజకీయం చేయడం వల్ల అమాయక ఆదివాసీలు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. ఆంధ్రప్రదేశ్లో గిరిజన జనాభా సుమారు 28 లక్షల మంది ఉండగా 50 లక్షల మంది పైసలుకు వాల్మీకి బోయలను గిరిజన జాబితాలో కలిపితే గిరిజన జాబితాలో వాల్మీకి బోయలు కలిపినట్లు కాదని గిరిజనులన్నీ వాల్మీకి బోయల్లో కలిపినట్లు ఉంటుందని తోడేళ్ల మందలోకి మేకల్ని కలిపితే ఏ విధంగా తోడేలు మేకలని చంపకు తింటాయో ఆ విధంగా ఆదివాసీల పరిస్థితి దయనీయంగా మారుతుంది అన్నారు. గతంలో 2017 డిసెంబర్ 2న తెదేపా ప్రభుత్వం 2023 మార్చ్ 25న వైఎస్ఆర్సిపి ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపించారన్నారు. ఇది ముమ్మాటికి ఓట్లు కోసమేనని ఏరాజకీయ పార్టీ కూడా వాల్మీకి బోయలను గిరిజన జాబితాలో కలపద్దని మాట్లాడకపోవడం బాధాకరమన్నారు. ఏ ఆదివాసేర రాజకీయ పార్టీకి కూడా ఆదివాసీల పక్షున నిలబడదా ప్రశ్నించారు. ఏ రాజకీయ పార్టీ ఏకపక్షంగా నిర్ణయం తీసుకుంటే ఆయా పార్టీలలో ఉన్న ఆది వాసి ఎమ్మెల్యేలు మాట్లాడలేకపోవడం బాధాకరమన్నారు. ఎదురు తిరిగితే మరోసారి టికెట్ ఇవ్వరనే భయంతో మాట్లాడలేకపోతున్నారన్నారు. రెండవసారి టికెట్ ఇచ్చినా ఉపయోగం లేదన్న విషయం ఓడిపోయిన తర్వాత ఆదివాసి ఎమ్మెల్యేలకు తెలుస్తుంది అన్నారు ప్రస్తుతం వాల్మీకి బోయ సామాజిక వర్గానికి చెందిన ఎమ్మెల్యేలు తమ తమ పలుకుబడిని వారి కులం కోసం ఉపయోగిస్తున్నారన్నారు. ఆదివాసి ఎమ్మెల్యేలు కూటమి నాయకులు ఆదివాసి జాతి కోసం ఏం చేస్తారని ఆదివాసులు ఆశగా ఎదురుచూస్తున్నారని, భారత్ ఆదివాసి పార్టీ ఆదివాసీల పక్షాన నిలబడి పోరాడుతుందని భారత్ ఆదివాసి పార్టీ ఎంపీ రాజ్ కుమార్ రోడ్డు పార్లమెంట్ లో ఉన్న 47 మంది గిరిజన ఎంపీలతో పాటు మిగతా ఎంపీలతో కేంద్ర ప్రభుత్వ పెద్దలతో రాష్ట్రపతితో కలిసి వాల్మీకి బోయలను గిరిజన జాబితాలో కలపద్దని కొరతారని రాజబాబు తెలిపారు.

# నిరసన కార్యక్రమంలో పాల్గొన్న పేడాడ రమణికుమారి





**ఎన్ఏడి, పెన్ పవర్, మార్చి 20 :** విశాఖ స్టేడియానికి దివంగత నేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి పేరు తొలగింపు పైన నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ విశాఖపట్నం మహిళా విభాగం అధ్యక్షురాలు పేడాడ రమణికుమారి పాల్గొన్నారు. మధురవాడ క్రికెట్ స్టేడియం దగ్గర నిరసన కార్యక్రమం జరిగింది. విశాఖ ప్రగతికి రాచబాటలు వేసిన వైయస్ఆర్ ను కూటమి సర్కారు తీవ్రంగా అవమానించిందని, ఈ సందర్భంగా తొలగించిన పేరు యాధావిధిగా పెట్టాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో విశాఖపట్నం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా పార్టీ అధ్యక్షులు,మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్, నగర మేయర్ హరి వెంకట కుమారి, విశాఖజిల్లా పరిషత్ చైర్ పర్సన్ జల్లిపల్లి సుభద్ర, అరకు ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం, మాజీఎమ్మెల్యేలు, సమన్వయకర్తలు, డిప్యూటీ మేయర్, కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, అనుబంధ విభాగ అధ్యక్షులు, వార్డు అధ్యక్షులు,మహిళా నాయకులు,కార్యకర్తలు,ఇతర ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# రూ.49.25లక్షలతో జీవీఎంసీ వార్డ్ అభివృద్ధి పనులకు శంకుస్థాపన







**ఎన్ఏడి, పెన్ పవర్, మార్చి 20 :** జీవీఎంసీ 90వ వార్డ్, లక్ష్మీ నగర్, ఎఫ్ బ్లాక్, వాసుల ఎన్నో యేళ్ళుగా సరైన రోడ్డు కాలువలు లేక ఇబ్బందులు పడుతున్న గత ప్రభుత్వంలో కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించకుండా ఉండటం వల్ల నిధులు మంజూరు చేసినా పనులు జరగలేదు. కూటమి ప్రభుత్వం యేర్పడ్డ తరువాత కొండవాలు ప్రాంతాల్లో పలు సమస్యను 90వ వార్డ్ కార్పొరేటర్ బొమ్మిడి రమణ దృష్టికి తీసుకురాగా స్పందించి, పశ్చిమ నియోకవర్గ శాసనసభ్యులు గణబాబు సూచన మేరకు రూ.49.25లక్షల జీవీఎంసీ వార్డ్ అభివృద్ధి నిధులు మంజూరు చేయించి కాలువలు, సిమెంట్ రోడ్లుకు బూతు నంబర్ 4లో అప్పలరాజు బడ్డీ వద్ద శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ పబ్లిక్ వర్క్స్ విభాగం ఏఈ వెంకటలక్ష్మీ, వార్డ్ ఇంచార్జ్ బాబీ, జీవీఎంసీ పబ్లిక్ వర్క్స్ ఇన్స్పెక్టర్ రామకృష్ణ, సోమేశ్, టిడిపి జిల్లా పార్లమెంటు ఉపాధ్యక్షులు నరవ పైడి రాజు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పిల్లల మాణిక్యం, వెంకట లక్ష్మి, జ్యోతి, శ్రీను పట్నాయక్, పోతల సతీష్, సన్నీ, రామకృష్ణ, గట్టా రమణ, బవరాజు, సతీష్, సత్యం, అప్పారావు, ఉషారాణి పెద్ద ఎత్తున గ్రామస్తులు పాల్గొన్నారు.

# స్మార్ట్ ఇండియా ప్రోగ్రాం పోర్షన్ మేళ





**పద్మనాభం, పెన్ పవర్, మార్చి 20 :** ఇనిస్టిట్యూట్ ఫర్ గ్లోబల్ డెవలప్మెంట్ ఆధ్వ ర్యంలో ఐటీసీ వారి ఆశీర్వాద్ స్మార్ట్ ఇండియా ప్రోగ్రాం పోర్షన్ మేళ కార్యక్రమం బి.ఆర్ కాలవల స జడ్పీహెచ్ హైస్కూల్లో గురువారం నిర్వహిం చడం జరిగింది. కార్యక్రమంలో భాగంగా సూక్ష్మ పోష్టిక ఆహారం గురించి అవగాహన సెక్షన్ కల్పి స్తూ,తీసుకోవాల్సిన పౌష్టికాహారం పై వివరంగా విపులీకరించారు, ఐదు రకముల స్టాల్స్ ఏర్పా టుచేసి విద్యార్థులకు అయోడిన్ ఆహారపు అల వాట్లు కోసం అవగాహన కల్పించారు. విద్యార్థినీ విద్యార్థులతో వివిధ రకాల సంస్కృతిక కార్యక్ర మాలు గేమ్స్ నిర్వహించారు.
ఈ కార్యక్రమంలో ఐ జి డి స్టాఫ్ డి.సి.సాయి కృష్ణ ఓడబ్ల్యూఎస్ స్కూల్ టీచర్స్ విద్యార్థులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ స్వామివారిని దర్శించుకున్న ఏపీ టిడ్కో ఛైర్మన్ వే అజయ్ కుమార్





**సింహాచలం, పెన్ పవర్, మార్చి 20 :** శ్రీ వరహాలక్ష్మీ నరసింహస్వామివారి దేవస్థానం, సింహాచలానికి ఏపీ టిడ్కో ఛైర్మన్ వేములపాటి అజయ్ కుమార్ లక్ష్మీ నరసింహ స్వామివారిని దర్శించుకున్నారు. వీరికి ఆలయసహాయ కార్యనిర్వాహణాధికారి ఎన్ ఆనంద్ కుమార్ స్వాగతం పలికారు. ముందుగా కప్పస్తం ఆలింగనము, తదుపరి స్వామివారి దర్శనము, అనంతరము వేద పండితులచే వేద ఆశీర్వచనమిచ్చి స్వామివారి శేష వస్త్రంతో సత్కరించారు. తదుపరి స్వామివారి చిత్ర పటము, ప్రసాదాలను అందజేశారు . వీరితో సీనియర్ సహాయకులు సూర్యనారాయణ ప్రోటోకాల్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# చింతపల్లి డిగ్రీ కళాశాలలో 22తేది న మెగా రక్తదాన శిబిరం.

ప్రిన్సిపల్ డాక్టర్ ఎం. విజయభారతి.



**చింతపల్లి పెన్ పవర్ మార్చి 20 :-** ఈనెల 22వ తేదీన శనివారం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం విజయభారతి తెలిపారు. ఈ రక్తదాన శిబిరం జాతీయ సేవా పథకం(ఎన్ ఎస్ ఎస్) ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ పాడేరు బ్రాంచ్ ఆధ్వర్యంలో అల్లూరు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకుకళాశాల విద్యార్థిని విద్యార్థులు , అధ్యాపకులు,మరియు పరిసర ప్రాంత ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు రావాలని ఆమె పిలుపునిచ్చారు. రక్తదానం చేయడం అంటే మరొకరికి పునర్జనమును ప్రసాదించడమే అవుతుందని అటువంటి పుణ్యకార్యంలో ప్రతి ఒక్కరు పాల్గొనాలని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమం ఎం ఎస్ ఎస్ యూనిట్ సమక్షంలో జరుగుతుందని ఆమె తెలిపారు.

# బెహరా పాలిటెక్నిక్ కళాశాలలో కొలువుల జాతర





**పెందుర్తి, పెన్ పవర్, మార్చి 20 :** జీవీఎంసీ 88వ వార్డు, నరవ బెహర పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు ప్రాంగణ ఎంపికల్లో తమ ప్రతిభను ప్రదర్శిస్తూ దూసుకుపోతున్నారు. నాలుగు నెలల్లో స్టార్జాప్, లీలమయి హెూండా, రాయల్ ఎన్ఫీల్డ్, డిఎస్ కనెక్టర్స్, రనే, మెగల్ టెక్, ఎలైట్ సాఫ్టెక్ గ్లోబల్ ప్రైవేట్ లిమిటెడ్, డైకిన్ సంస్థలు నిర్వహించిన ప్రాంగణ ఎంపికలో ఎలక్ట్రికల్, మెకానికల్, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యునికేషన్ చివరి సంవత్సరం చదువుతున్న 102 మంది విద్యార్థులు అలాగే పెందుర్తి గవర్నమెంట్ ప్రభుత్వ పాలిటెక్నిక్, పార్వతీపురం ప్రభుత్వ పాలిటెక్నిక్, విశాఖ పాలిటెక్నిక్ కళాశాలలకు చెందిన 63 మంది విద్యార్థులు కూడా ప్రాంగణ నియామకాల్లో 2.28 లక్షల వార్షిక వేతనాలతో ఎంపికయ్యారని బెహరా పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ సుకన్య తెలిపారు. ప్రాంగణ నియామకాల్లో ఎంపికైన విద్యార్థులను బెహర విద్యాసంస్థల సెక్రటరి డాక్టర్ బెహర చైతన్య విద్యార్థులను అభినందించి శు భాకాంక్షలు తెలిపారు. నియామకాల్లో పలు సంస్థల ప్రతినిధులు, కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

# బెజవాడలో సేవ్ బీసెంట్ రోడ్...




**విజయవాడ, మార్చి 20, పెన్ పవర్:** విజయవాడలో ప్రధాన వాణిజ్య ప్రాంతమైన బీసెంట్ రోడ్డులో అనధికారిక వ్యాపారాలు రాజకీయ నాయకులకు కాసులు పండిస్తున్నాయి. మునిసిపల్ రోడ్డును హాకర్లకు అద్దెలకిస్తూ ప్రతి నెల లక్షలు పోగేసుకుంటున్నారు. ఈ దందా శృతి మించడంతో వ్యాపారులు సేవ్ బీసెంట్ రోడ్డు కాంపెయిన్ ప్రారంభించారు.విజయవాడ బీసెంట్ రోడ్డులో వ్యాపారులు ప్రారంభించిన సేవ్ బీసెంట్ రోడ్డు ఉద్యమం చర్చనీయాంశంగా మారింది. పేదల ఉపాధి మాటున సాగుతున్న దందాను తెరపైకి తెచ్చింది. దశాబ్దాలుగా సాగుతున్న వ్యవస్థీకృత దందాను బయటపెట్టింది. సొంత భవనాల్లో పరాయి వారిలా వ్యాపారాలు చేసుకునే దుస?థితి యజమానులదైతే, పొట్ట కూటి కోసం రోడ్లపై వ్యాపారాలకు కూడా అద్దె చెల్లించాల్సిన పరిస్థితి బడుగు జీవులది.విజయవాడ వీధుల్లో వ్యాపారాలు కూడా రోజుకు లక్షలు సంపాదించి పెడతాయంటే నమ్మశక్యం కాదు. ఈ లాభాలు వ్యాపారాలు చేసే వారికి కాకుండా వారికి అండగా ఉంటామని చెప్పే నేతలకు కావడం విశేషం. ఏళ్ల తరబడి వ్యవస్థీకృతంగా సాగుతోన్న ఈ దందాలో తాజాగా రాజకీయ పోరు మొదలైంది.విజయవాడలో ప్రధాన మార్గలైన ఏలూరు రోడ్డు–బందరు రోడ్డులను కలుపుతూ ఉండే బీసెంట్ రోడ్డులో వందలాది వాణిజ్య సంస్థలు ఉంటాయి.గుండు సూది మొదలుకుని వస్త్రాలు, ఆభరణాలు ఇలా ఏమి కావాలన్నా ఈ మార్కెట్‌కు వెళితే దొరుకుతాయి. రోడ్డుకు ఇరువైపులా ఉండే దుకాణాల ముందు మరో దందా ఉంటుంది. ఈ రోడ్డులో ప్రతి దుకాణం ముందు నాలుగైదు బుట్టలు, టేబుళ్లు, తోపుడు బళ్లు ఉంటాయిబీసెంట్ రోడ్డులో ఉండే రద్దీతో పాటు ఆ తాత్కాలిక దుకాణాలకు కూడా దశాబ్దాల చరిత్ర ఉంది. భవనాల్లో సాగే వ్యాపారాలకు మునిసిపల్, కమర్షియల్ టాక్స్‌లు, ఎలక్ట్రికల్ బిల్లులు ఉంటే రోడ్లపై సాగే వ్యాపారాలకు ప్రజాప్రతినిధుల టాక్స్ ఉంటుంది. వ్యాపారం స్థాయిని బట్టి రోజు వారీ అద్దెను వసూలు చేస్తుంటారు. రోడ్డుకు ఇరువైపులా ఉన్న వ్యాపారాలను కొందరు కార్మిక సంఘాల నాయకులతో పాటు మాజీ ప్రజా ప్రతినిధి పంచేసుకుని.. వాటిని విభజించి తమ అనుచరులకు ప్రాంతాల వారీగా అప్పగించారు.ఇలా ఒక్కో వ్యాపారానికి రోజుకు రూ.500 నుంచి రూ.1500 వరకు అద్దె వసూలు చేస్తారు. దాదాపు కిలోమీటరు పొడవు ఉండే బీసెంట్ రోడ్డుకు ఇరువైపులా 200వందల మందికి పైగా చిరు వ్యాపారులు ఉంటారు.ఈ వీధి వ్యాపారులపై భవనాల్లో వ్యాపారాలు చేసే వారికి అక్కసుగా ఉన్నా వారి వెనుక ఉన్న నేతలకు భయపడి ఎవరు ప్రశ్నించే సాహసం కూడా చేసేవారు కాదు.బీసెంట్ రోడ్డుకు ఇరువైపులా రెండు మూడు ప్రధాన రాజకీయ పార్టీలకు చెందిన నేతలు సొమ్ము చేసుకోవడం కూటమి ప్రభుత్వంలో ఓ నాయకుడికి ఆగ్రహం కలిగించింది. తాము అధికారంలో ఉంటే ప్రతిపక్షంలో ఉన్న వారు దందా చేయడం ఏమిటని భావించడంతో తాజా రగడ మొదలైంది. ప్రజా ప్రతినిధి అండతో రోడ్డు మధ్యలో కొత్తగా తోపుడు బళ్లను ఏర్పాటు చేయించడంతో వివాదం మొదలైంది. మార్చి 12న కొత్తగా 20 తోపుడు బళ్లను రోడ్డు మధ్యలో ఏర్పాటు చేయడంతో వివాదం ముదిరింది.నిజానికి బీసెంట్ రోడ్డులో షోరూమ్‌లలో చేసే వ్యాపారాలకు, రోడ్లపై చేసే వ్యాపారాలకు సంబంధం ఉండదు. రోడ్లపై విక్రయించే వస్తువులు ప్రధానంగా పేదలు, మధ్య తరగతి వర్గాలకు అవసరమైనవి ఉంటాయి. దుస్తులు, చెప్పులు, పళ్లు, అలంకార వస్తువులు, ఫ్యాన్సీ వస్తువులు, గార్మెంట్స్ విక్రయాలు జరుగుతుంటాయి. చిరు వ్యాపారులకు ఉపాధి కావడంతో వ్యాపారులు కూడా సర్దుకుపోతూ వచ్చారు. చివరకు పరిస్థితి కాస్త ఒంటె, గుడారం తరహాలో తయారైందిఇన్నాళ్లు రెండు వరుసల వ్యాపారాలతో రోడ్డు అడుగు తీసి అడుగు వేయలేనంత రద్దీగా ఉంటే తాజాగా మూడో వరుసలో వ్యాపారాలు ప్రారంభించడంతో పరిస్థితి దారుణంగా తయారైంది. ఈ వివాదం వెనుక ప్రజా ప్రతినిధులు,మాజీ ప్రజా ప్రతినిధులు ఉండటంతో అధికారులు కూడా వేచి చూసే ధోరణి ఆవలంబిస్తున్నారు. మార్చి 12 నుంచి బీసెంట్ రోడ్డులో వ్యాపారాలపై పట్టు కోసం ఘర్షణలు జరుగుతున్నాయి. కొత్తగా 20 తోపుడు బళ్లను స్థానిక ప్రజా ప్రతినిధి అనుచరులు ఏర్పాటు చేయడంతో వివాదం మొదలైంది.రోడ్డు వ్యాపారాల వివాదంపై అధికారులకు పూర్తి సమాచారం ఉన్నా చోద్యం చూస్తున్నారు. ఈ రోడ్డులో అనధికారిక వసూళ్లలో విజయవాడ పోలీసులకు కూడా భాగం ఉండటంతో వివాద పరిష్కారం జోలికి పోవడం లేదనే ఆరోపణలు ఉన్నాయి. రోడ్లపై అనధికారిక వ్యాపారాలను తొలగిస్తే అందరి జేబులకు చిల్లు పడుతుందనే ఉద్దేశం నాయకులకు ఉంది. దీంతో ఎవరు వెనక్కి తగ్గడం లేదు. కొత్తగా వ్యాపారాల కోసం తీసుకొచ్చిన బళ్లపై దాడులు, ప్రతి దాడులు జరుగుతున్నాయి.బీసెంట్ రోడ్డు వివాదంపై వ్యాపారులు, భవన యజమానులు మంత్రి నారా లోకేష్‌ను ఆశ్రయించారు. అంతకు ముందు జిల్లా కలెక్టర్, పోలీస్ కమిషనర్‌కు ఫిర్యాదు చేశారు. నారా లోకేష్ వివాద పరిష్కార బాధ్యతను విజయవాడ ఎంపీకి అప్పగించారు. పగలు, రాత్రి తేడా లేకుండా రోడ్లను పూర్తిగా ఆక్రమించి ఉంచడంతో దుకాణాలకు సరుకు తెచ్చుకునే పరిస్థితి కూడా లేదని వాపోతున్నారు.వీధి వ్యాపారుల నుంచి వసూళ్లు ప్రతి నెల రూ.40.50లక్షల వరకు ఉండటంతో వాటి మీద పట్టుకోసం పార్టీల మధ్య యుద్ధం జరుగుతోంది. పేరుకు పేదల బతుకు దెరువు ఉన్నా వాటి వెనుక రాజకీయ నాయకుల వసూళ్ల దందా ఉండటంతో ప్రభుత్వ యంత్రాంగం చూసి చూడనట్టు వ్యవహరిస్తోంది. వివాదం పరిష్కారమైనా ఉన్న దాంట్లో అందరి వాటాల లెక్క తేలినా చాలని భావిస్తున్నారు. మరోవైపు ఆక్రమణలు పెరిగి పోవడంతో వ్యాపారులు సేవ్ బీసెంట్ రోడ్డు అంటూ తమ దుకాణాల ముందు ప్రచారం చేస్తున్నారు. బ్రాండ్ ఏపీ అని ప్రచారం చేస్తోన్న ప్రభుత్వం అక్రమ వసూళ్ల దందాకు ఎలా ముగింపు పలుకుతుందో చూడాలి.

# సజ్జలకు జగన్ వార్నింగ్



**విజయవాడ, మార్చి 20, పెన్ పవర్**వైసీపీ ప్రస్తుత ఉన్న పరిస్థితికి కారణం వైయస్ జగన్ తో పాటుగా సజ్జల రామకృష్ణారెడ్డి అనేది రాజకీయ వర్గాల్లో ఉన్న అభిప్రాయం. 2019లో 151 స్థానాలతో అత్యంత ఘనవిజయం సాధించిన పార్టీ? 2024 ఎన్నికల్లో కేవలం 11 స్థానాలకు మాత్రమే పరిమితం కావడాన్ని వైసిపి కార్యకర్తలు అసలు జీర్ణించుకోవడం లేదు. అటు వైసీపీ నేతలకు కూడా ఈ ఓటమి ఇంకా మింగుడు పడటం లేదని చెప్పాలి. 2010 నుంచి కష్టపడి 2019లో పార్టీని అధికారంలోకి తీసుకువచ్చిన వైయస్ జగన్? అధికారంలోకి వచ్చిన తర్వాత తీసుకున్న నిర్ణయాలు, మాట్లాడిన మాటలు వైసీపీని బాగా ఇబ్బంది పెట్టాయి.దానికి తోడు పార్టీ నేతలు కూడా ఇష్టం వచ్చినట్టు మాట్లాడటం? పార్టీని మరింత ఇబ్బందులకు గురిచేసిందని చెప్పాలి. ఇంకా పార్టీ నేతలను జగన్ కు దూరం చేయడం కూడా వైసిపి పతనానికి కారణమనే అభిప్రాయాలు చాలామంది నుంచి వినిపించాయి. ముఖ్యంగా వైసీపీ కీలక నేత సజ్జల రామకృష్ణారెడ్డి? వైయస్ జగన్ కు పార్టీ కార్యకర్తలకు మధ్య వారధిగా వ్యవహరిస్తూ? జగన్ ను కార్యకర్తలకు, పార్టీ నాయకులకు దూరం చేశారనే అభిప్రాయాలు అప్పట్లో చాలా వరకు వైసిపి నేతల నుంచే వినిపించాయి.ఎమ్మెల్యేలు, మంత్రులు, ఎంపీలు ఏం చేయాలన్నా సరే సజ్జల రామకృష్ణారెడ్డి అనుమతి ఉండాల్సిన పరిస్థితి తీసుకొచ్చారు అప్పట్లో. ఇక వైసిపి సోషల్ మీడియా కూడా విజయసాయిరెడ్డి నుంచి సజ్జల రామకృష్ణారెడ్డి లాక్కున్నారు. వైసీపీలో రామకృష్ణారెడ్డి ఆయన కుమారుడు భార్గవ్ రెడ్డి పెత్తనమే ఎక్కువగా కనపడింది. దీనితో విజయసాయిరెడ్డి విసిగిపోయి జగన్ కు దూరమయ్యారు. సాయిరెడ్డి రాజకీయాల నుంచి తప్పుకోవడానికి ప్రధాన కారణం అదే. ఈ విషయాన్ని స్వయంగా విజయ సాయి రెడ్డి వెల్లడించారు.అయితే ఇప్పుడు సజ్జల రామకృష్ణారెడ్డి విషయంలో వైయస్ జగన్ జాగ్రత్త పడుతున్నట్లు సమాచారం. పార్టీ కార్యక్రమాలకు రామకృష్ణారెడ్డిని దూరంగా ఉంచాలని జగన్ భావిస్తున్నారట. పార్టీ నేతలతో కూడా ఎటువంటి సమావేశాలు నిర్వహించొద్దని? పార్టీ నేతలతో కూడా టచ్ లో ఉండవద్దని సజ్జల రామకృష్ణారెడ్డికి? జగన్ స్పష్టంగా చెప్పినట్లు సమాచారం. గతంలో ఆయన సాక్షిలో కీలకపాత్ర పోషించారు. ఇప్పుడు కూడా సాక్షికి పరిమితం కావాలని జగన్ చెప్పినట్లు సమాచారం. సాక్షిలో ఎడిటర్ గా సజ్జల వైసీపీ అనుకూలంగా ఎన్నో కథనాలు రాసేవారు.పార్టీ ప్రజల్లోకి వెళ్ళడానికి ఇది బాగా ఉపయోగపడేది. ఇప్పుడు దానికి మాత్రమే ఆయన పరిమితం కావాలని? కొన్నాళ్లపాటు పార్టీ వ్యవహారాలకు దూరంగా ఉంటే మంచిది అని జగన్ సున్నితంగా హెచ్చరించినట్లు సమాచారం. అలాగే తాడేపల్లి నివాసంలో కూడా సజ్జల రామకృష్ణారెడ్డి ఉండకూడదు అని జగన్ చెప్పినట్లు వార్తలు వస్తున్నాయి. విజయసాయిరెడ్డి వ్యవహారంతో కంగుతిన్న వైయస్ జగన్? మరిన్ని ఇబ్బందులు రాకుండా ఉండేందుకు రామకృష్ణారెడ్డిని దూరంగా పెడుతున్నట్లు సమాచారం.

# వైసీపీ గూటికి కాపు రామచంద్రారెడ్డి

**అనంతపురం, మార్చి 20, పెన్ పవర్**

వైసీపీలో నుంచి బయటకు వెళ్లిపోయే నాయకులు తప్పించి ఆ పార్టీలోకి కొత్తగా వచ్చే నేతలే కనిపించడం లేదు. పలు నియోజకవర్గాల్లో ఇన్చార్జుల కోసం ఆ పార్టీ వెతుక్కుంటున్న పరిస్థితి కనిపిస్తుంది. ఇలాంటి పరిస్థితుల్లో ఆ పార్టీని వీడిన నేతలు తిరిగి రీ ఎంట్రీకి ప్రయత్నిస్తుండటం జగన్‌కు ఊరటగా మారిందంటున్నారు గతంలో ఎప్పుడు చూడని విపత్కర పరిస్థితులను వైసీపీ చూస్తోంది. గత ఎన్నికల్లో ఓడిపోయిన దగ్గర నుంచి ఆ పార్టీ గడ్డుకాలాన్ని ఎదుర్కొంటుంది. 151 స్థానాల్లో ఘన విజయం సాధించిన ఆ పార్టీ , 2024 ఎన్నికల్లో కేవలం 11 స్థానాలకు పరిమితం అయింది. 175 అసెంబ్లీ స్థానాలకు గానూ కూటమి ఏకంగా 164 ఎమ్మెల్యే సీట్లను కైవసం చేసుకుంది.అధికార వైసీపీ కేవలం 11 స్థానాల్లో మాత్రమే విజయం సాధించింది. వైసీపీ కీలక నేతలు, మంత్రులు ఈ ఎన్నికల్లో ఘోరంగా ఓడిపోవడం జరిగింది.11 సీట్లలో మాత్రమే విజయం సాధించి ప్రతిపక్ష హోదా కూడా సాధించ లేకపోయింది. నాలుగు పార్లమెంట్ స్థానాలకు మాత్రమే ఆ పార్టీ పరిమితం అయింది.ప్రభుత్వ వ్యతిరేకత, ప్రజా ఆగ్రహంతో వైసీపీ కంచుకోటలు కూడా బద్దలయ్యాయి. వైసీపీ ఘోర ఓటమితో ఆ క్యాడర్ డీలా పడిపోయింది. మరోవైపు పార్టీకి కీలక నేతలంతా కూడా రాజీనామా చేస్తున్నారు. పార్టీ అధికారంలో ఉన్న సమయంలో పదవులు అనుభవించిన నేతలంతా కూడా రాజీనామా చేసి బయటకు వచ్చేస్తున్నారు.పార్టీలో నెంబర్ 2గా ఉన్న విజయసాయిరెడ్డి సైతం ఇటీవలే పార్టీతో పాటు, తన రాజ్యసభ పదవికి సైతం రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు.పార్టీ నుంచి వెళ్లే వారు తప్పిస్తే.. పార్టీలోకి వచ్చే నేతలెవ్వరూ కనిపించడం లేదు. ఇలాంటి పరిస్థితుల్లో గత ఎన్నికల ముందు పార్టీని వీడిన నేత , తిరిగి వైసీపీలోకి ఎంట్రీ ఇవ్వాలని భావిస్తున్నారని తెలుస్తోంది. ఆ నేత మరెవరో కాదు.. సీనియర్ నేత కాపు రామచంద్రారెడ్డి. గత సార్వత్రిక ఎన్నికల ముందు ఆయన వైసీపీని వీడి బీజేపీలో చేరారు. రాయలసీమలోని అనంతపురం జిల్లా రాయదుర్గం నియోజకవర్గం నుంచి పలుమార్లు ఎమ్మెల్యేగా కాపు రామచంద్రారెడ్డి విజయం సాధించారు.2019 ఎన్నికల్లో వైసీపీ నుంచి ఎమ్మెల్యేగా విజయం సాధించిన ఆయనకు , తిరిగి టికెట్ ఇవ్వడానికి జగన్ నిరాకరించారు. దీంతో ఆయన వైసీపీకి రాజీనామా చేసి చేశారు.వైసీపీకి దూరమయ్యాక కాపు రామచంద్రారెడ్డి కాంగ్రెస్ లోకి వెళ్లేందుకు ప్రయత్నించారు. కానీ రాష్ట్రంలో కాంగ్రెస్ పరిస్థితి ఏమాత్రం మెరుగు పడకపోవడం, అదే సమయంలో బీజేపీ, టీడీపీ, జనసేన పొత్తు కుదరడంతో ఆయన బీజేపీలోకి ఫిరాయించారు. గత ఎన్నికల్లో ఏపీఐఐసీ కార్పొరేషన్ చైర్మన్‌గా ఉన్న మెట్టు గోవింద రెడ్డి రాయదుర్గం నుంచి వైసీపీ తరుపున పోటీ చేసి ఓడిపోయారు.

టీడీపీ నుంచి కాల్వ శ్రీనివాసులు ఇక్కడ నుంచి విజయం సాధించారు. ఓడిపోయిన తర్వాత మెట్టు గోవింద రెడ్డి పార్టీలో పెద్దగా యాక్టివ్‌గా లేరు.మెట్టు గోవిందరెడ్డి బెంగళూరులో ఉంటూ వ్యాపారాలు చూసుకుంటున్నారు. పార్టీ కార్యక్రమాల్లో సైతం పెద్దగా పాల్గొనడం లేదు. దీంతో పార్టీ క్యాడర్ తీవ్ర నిరాశలో మునిగిపోయింది. ఇదే సమయంలో కాపు రామచంద్రారెడ్డి సైతం తిరిగి వైసీపీలో చేరాలని చూస్తున్నారనే ప్రచారం జరుగుతోంది.బీజేపీలో పెద్దగా ప్రాధాన్యత లేకపోవడంతో తిరిగి ఆయన తన సొంత గూటికి చేరుకోవాలని చూస్తున్నారని తెలుస్తోంది.జగన్‌తో తనకున్న సాన్నిహిత్యం కారణంగా ఆయన తిరిగి వైసీపీలో చేరాలని చూస్తున్నట్టు సమాచారం. అన్ని అనుకున్నట్టు జరిగితే జగన్ జిల్లాల పర్యటన సమయంలో ఆయన వైసీపీ తీర్థం పుచ్చుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి.

## ఆమత్యా... ఇంకా టైముందే...

**ఏలూరు, మార్చి 20, పెన్ పవర్** ఎమ్మెల్సీ నాగబాబు. సైలెంట్‌గా రాజకీయాల్లోకి వచ్చారు. తమ్ముడికి అండగా నిలిచారు. తెర వెనుక కష్టపడ్డారు. జనసైన్యాన్ని నడిపించారు. ఇన్నాళ్లూ పార్టీకే పరిమితం అయ్యారు. ఇప్పుడు ఎమ్మెల్సీగా పొలిటికల్ స్క్రీన్ మీద మెగా రోల్‌కు రెడీ అయ్యారు. ఇటు పార్టీ, అటు ప్రభుత్వం.. జన సైనికులకు డబుల్ ధమాకా.నాగబాబును ఎమ్మెల్సీని చేసిందే మంత్రి పదవి ఇవ్వడానికి అని అంటున్నారు. ఆయనకు ఇచ్చే కేబినెట్ బెర్త్ ఇదే అంటూ రకరకాల ప్రచారమూ జరుగుతోంది. అదిగో ఉగాదికే కేబినెట్ విస్తరణ.. లేదులేదు జూన్లో తొలకరి తర్వాత అంటూ మరో వాదన. ఇలా రకరకాల డేట్స్ వినిపిస్తున్నాయి. అన్నయ్య తనకు మొదటినుంచి బలమైన అండాదండాగా ఉన్నారని.. ఆయనకు సముచిత న్యాయం చేయడం ధర్మమని పవన్ కల్యాణ్ బహిరంగంగానే చెప్పారు. అందుకే, ఎమ్మెల్సీతో పాటు మంత్రి పోస్ట్ కూడా పక్కా అంటున్నారు.ఇక్కడే కాస్త ట్విస్ట్ ఇస్తూ సోషల్ మీడియాలో మరో రకమైన ప్రచారం కూడా జరుగుతోంది. నాగబాబుకు కాస్త నోరు ఎక్కువ. దురుసుతనమూ ఎక్కువే. ఉన్నది ఉన్నట్టు మాట్లాడే నైజం. పోస్టులతో ప్రత్యర్థులను గిల్లడంలో ఎక్స్‌పర్ట్. లౌక్యం కంటే ముక్కుసూటితనం మెండు. ఇలా నవరసభరితంగా ఉండే నాగబాబు.. ఇప్పుడు ఎమ్మెల్సీగా ఎలా ఉండబోతున్నారనేదే ఇంట్రెస్టింగ్ పాయింట్. ఒకవేళ మంత్రి కూడా అయితే.. అప్పుడుంటుంది అసలు మజానాగబాబుకు ఉన్న ఈ ప్రత్యేక నేచరే ఆయనకు ప్లస్ అండ్ మైనస్. ఇటీవల పిఠాపురంలో జరిగిన జనసేన జయకేతనం సభలో నాగబాబు మాట్లాడిన తీరుపై మిక్స్‌డ్ టాక్ వచ్చింది. పవన్ గెలుపునకు రెండు ఫ్యాక్టర్స్ మాత్రమే కారణమంటూ.. మిగతా లీడర్ల స్థాయి తగ్గించినట్టు మాట్లాడారనే విమర్శ వచ్చింది. మెయిన్‌గా వర్మ టార్గెట్‌గానే నాగబాబు అలా అన్నారని టీడీపీ వర్గాల్లో అసంతృప్తి ఉందట. పిఠాపురంలో జనసేనాని గెలుపులో టీడీపీ, వర్మ పాత్రను తక్కువ చేసి మాట్లాడటం ఏంటని? నాగబాబు అలా మాట్లాడటం తగదనే చర్చ నడిచింది. ఎమ్మెల్సీ కాగానే ఆయన ఇలా అంటే.. ఇక మంత్రి అయితే.. నాగబాబు జోరు ఇంకెలా ఉంటుందోననే ఆలోచనలో టీడీపీ ఉందని తెలుస్తోంది. ఆ పాయింట్ బేస్ చేసుకుని.. నాగబాబుకు మంత్రి పదవి ఇవ్వరంటూ ఓ వర్గం సోషల్ మీడియాలో నెగటివ్ పబ్లిసిటీ కూడా చేస్తోంది. ఈ ప్రచారం రెండు పార్టీలకూ కాస్త ఇబ్బందిగా మారింది.పవన్ కల్యాణ్ అంత కాకున్నా.. నాగబాబు కూడా ఫైర్ బ్రాండ్. మెగా బ్రదర్ కూడా ఇకముందు ఫుల్ యాక్టివ్ అయితే.. ఇక జనసేన దూకుడుకు పగ్గాలుండకపోవచ్చు. పార్టీలో, పబ్లిక్ లో మరింత జోష్ రావొచ్చు.

# పెద్దిరెడ్డికి వరుస కష్టాలు



**తిరుపతి, మార్చి 20, పెన్ పవర్** మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి రాజకీయ పునాదులు కదులుతున్నాయి. ముసలికి నీళ్లలో బలం ఉన్నట్టు.. పుంగనూరు అడ్డాగా దశాబ్దాలుగా పెద్దిరెడ్డిదే పెత్తనం కొనసాగింది. మైనింగ్ నుంచి లిక్కర్ వరకు.. ఆయనదే హవా. ఆయన చెప్పిందే శాసనం. కను సైగలతో పుంగనూరు నియోజకవర్గాన్ని, ఉమ్మడి చిత్తూరు జిల్లాను ఏలారు పెద్దిరెడ్డి. ఇప్పుడు వైసీపీ ప్రభుత్వం పతనం కావడంతో.. పెద్దిరెడ్డి పాపాల పుట్ట పగులుతోంది. వరుస కేసులతో ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. రెడ్ బుక్ పేర్లను బయటకు తీస్తుండటంతో.. పెద్దిరెడ్డితో పాటు ఇన్నాళ్లూ ఆయన అడుగులకు మడుగులు ఒత్తిన కొందరు ఖాకీల కూసాలు సైతం కదులుతున్నాయి. తాజాగా జరిగిన ఓ మర్డర్.. చిత్తూరు పోలీస్ డిపార్ట్‌మెంట్‌నే షేక్ చేసింది. ఇన్నాళ్లూ పొలిటికల్ పెద్దలకు ఊడిగం చేసిన పోలీసుల స్థానాలు మారాయి. పనిలో పనిగా.. చిత్తూరు జిల్లా యంత్రాంగం మొత్తాన్ని ప్రక్షాళన చేస్తోంది పోలీస్ శాఖ.ఒకరు, ఇద్దరూ కాదు. ఏకంగా చిత్తూరు జిల్లా వ్యాప్తంగా ఏకంగా 264 మంది పోలీసులను రాత్రికి రాత్రే బదిలీ చేసింది ప్రభుత్వం. కౌన్సిలింగ్ గట్రా లేకుండా.. ఒక్క ఆర్డర్‌తో అందరినీ ఆర్డర్ లో పెట్టింది. జిల్లాలోని ప్రతీ పీఎస్‌లోనూ ట్రాన్స్‌ఫర్స్ జరిగాయి. పుంగనూరు పోలీస్ స్టేషన్ లో ఏకంగా 20 మందిపై వేటు పడింది. పుంగనూరు నియోజకవర్గం వ్యాప్తంగా 60 మంది ఖాకీలు బదిలీ అయ్యారు. తీవ్ర ఆరోపణలు ఉండి, పెద్దిరెడ్డి మనుషులుగా ముద్ర ఉన్న సిబ్బందిని సుదూర ప్రాంతాలకు పంపించారు. కొందరిని కుప్పం, రాళ్ల బూదుగూరుల ఖూలకు బదిలీ చేశారు. చిత్తూరు మహిళా స్టేషన్లో పని చేస్తున్న వారికి, రిటైర్మెంట్‌కు దగ్గరలో ఉన్న పలువురికి.. పుంగనూరులో పోస్టింగ్ ఇచ్చారు.ఇంతటి సంచలన నిర్ణయానికి కారణం ఇటీవల చిత్తూరులో జరిగిన టీడీపీ కార్యకర్త రామకృష్ణ దారుణ హత్య. ఈ మర్డర్ ను ప్రభుత్వం సీరియస్ గా తీసుకుంది. ఇంకా వెయిట్ అండ్ సీ విధానం సరికాదని.. బదిలీ కొరడా ఝులిపించింది. ఏకకాలంలో.. ఏకంగా 264 మంది పోలీసులను బదిలీ చేయడం మాత్రం మామూలు విషయం కానే కాదు. శాంతిభద్రతల మేటర్ లో సర్కారు ఎంత సీరియస్ గా ఉందో చెప్పకనే చెప్పింది.చిత్తూరు జిల్లాలో పోలీసుల పని తీరుపై ప్రభుత్వం కొంతకాలంగా తీవ్ర అసంతృప్తితో ఉంది. శాంతిభద్రతల విషయంలో పోలీసులు చాలా నిర్లక్ష్యంగా ఉన్నారనే ఆరోపణలు ఉన్నాయి. టీడీపీ నేతలపై దాడులు జరుగుతున్నా పోలీసులు పట్టనట్టు ఉంటున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అందుకే.. ఈ సంచలన నిర్ణయం అంటున్నారు. కానిస్టేబుల్ లతో పాటు సీఐ, ఎస్సై స్థాయి అధికారులు కూడా ఈ లిస్ట్ లో ఉన్నారు.గత ప్రభుత్వ హయాంలో జిల్లాలో పని చేసిన నర్సింహులు అనే ఎస్సై తీరు తీవ్ర వివాదాస్పదమైంది. ఆనాటి పెద్దల అండ చూసుకుని రెచ్చిపోయాడని అంటారు. ఓ ఎన్నారైని అక్రమ అరెస్ట్ చేసి.. అతను విదేశాలకు వెళ్లకుండా అడ్డుకున్నాడని.. అతని నుంచి 3 లక్షలు బలవంతంగా వసూల్ చేశారనే ఆరోపణ ఉంది. ఓ భార్యాభర్తల గొడవలో జోక్యం చేసుకుని.. ఆ భార్యతో పుస్తెలతాడు అమ్మించి మరీ డబ్బులు లాగేసుకున్నాడని అంటారు. ప్రభుత్వం మారాక ఆ అరాచక ఎస్సై నర్సింహులుపై సస్పెన్షన్ వేటు పడింది. లేటెస్ట్ గా.. 264 మంది పోలీసుల బదిలీలతో.. పుంగనూరుతో పాటు చిత్తూరు జిల్లా వ్యాప్తంగా లా అండ్ ఆర్డర్ ను ఆర్డర్ లో పెట్టే పని ప్రారంభించింది. ఈ బదిలీల వేటుతో పరోక్షంగా మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పెత్తనానికి చెక్ పెట్టినట్టేనని అంటున్నారు. రెడ్ బుక్ ఎఫెక్ట్ ఎట్టా ఉంటాదో ఇప్పటికైనా పెద్దిరెడ్డికి తెలిసొచ్చుంటుందిగా? పోలీసులు సరే.. మరి నెక్ట్స్ టార్గెట్ పెద్దాయనేనా?

## వైసీపీకి ఎమ్మెల్సీ మర్రి రాజీనామా...

**గుంటూరు మార్చి 20, పెన్ పవర్** అసలే ఎండాకాలం.. ఆపై విపరీతమైన ఉక్కపోత. ప్రస్తుతం ఫ్యాన్ పార్టీలో అదే జరుగుతోంది. ఫ్యాన్ గాలి సరిగా తగలక ఫ్యాన్‌కు దూరంగా ఉండాలని డిసైడ్ అయ్యారు కొందరు నేతలు. తాజాగా పల్నాడుకు చెందిన ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్ ఆ పార్టీకి రాంరాం చెప్పేశారు. తన లేఖను అధినేత జగన్‌కు పంపించారు. దీంతో ఇప్పటివరకు ఆ పార్టీలో రాజీనామాలు చేసిన ఎమ్మెల్సీల సంఖ్య ఐదుకు చేరింది.పల్నాడు జిల్లాలో వైసీపీకి ఊహించని షాక్ తగిలింది. పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్ రాజీనామా చేశారు. ఎమ్మెల్సీ పదవికి సైతం ఆయన రాజీనామా చేయనున్నట్లు తెలుస్తోంది. కొన్నాళ్లుగా ఆయన పార్టీపై అసంతృప్తితో రగిలిపోతున్నారు. ముఖ్యంగా అధినేతతోపాటు కొందరి వ్యవహారశైలి నచ్చక రాజీనామా చేయాలనే నిర్ణయానికి వచ్చినట్టు సమాచారం.వైసీపీలో కీలక నేతల్లో మర్రి రాజశేఖర్ ఒకరు. 2004 చిలకలూరిపేట నియోజకవర్గం నుంచి ఇండిపెండెంట్ అభ్యర్థిగా గెలుపొందిన చరిత్ర ఆయనది. ఆ తర్వాత మారిన రాజకీయాల నేపథ్యంలో సీఎం రాజశేఖర్‌రెడ్డికి దగ్గరయ్యారు. ఆ తర్వాత గుంటూరు నుంచి కీలక నేతల్లో ఒకరిగా పేరు తెచ్చారు. 2009 ఎన్నికల్లో ఆయన ఓటమి పాలయ్యారు. అయినా సరే కాంగ్రెస్ పార్టీ ప్రయార్టీ ఇచ్చింది.ఆ తర్వాత జరిగిన పరిణామాలతో వైఎస్ అభిమానంతో జగన్ పార్టీలోకి వెళ్లారు. పార్టీ పెట్టిన నుంచి వైసీపీలో కంటిన్యూగా ఉన్న నేతల్లో ఆయన కూడా ఒకరు. 2014లో వైసీపీ తరపున పోటీ చేసి ఓటమి పాలయ్యారు రాజశేఖర్. 2019 ఎన్నికల సమయంలో మర్రి రాజశేఖర్‌కు ఎమ్మెల్సీ ఇచ్చి మంత్రిని చేస్తానని జగన్ హామీ ఇచ్చారు.ఈసారి విడుదల రజనీని గెలిపించాలని చిలుకలూరి పేట బహిరంగసభలో చెప్పారు. చెప్పినట్టుగా రజనీ గెలిచింది. వైసీపీ అధికారంలోకి వచ్చింది. కాకపోతే మర్రి రాజశేఖర్‌కు ఎమ్మెల్సీ ఇవ్వడానికి దాదాపు మూడేళ్లు పట్టింది. కానీ మంత్రి పదవి మాత్రం ఆయనకు అందని ద్రాక్ష అయ్యింది.2024 చిలకలూరిపేట నుంచి పోటీ చేయాలని భావించారు మర్రి రాజశేఖర్. అయితే అక్కడి నుంచి వైసీపీ తరపున మనోహర్ నాయుడు పోటీ చేశారు. టీడీపీ అభ్యర్థి చేతిలో ఓటమి పాలయ్యారు. మొన్నటి ఎన్నికల్లో వైసీపీ ఓటమి పాలైంది. చిలుకలూరిపేట పార్టీ ఇన్‌ఛార్జ్‌గా బాధ్యతలు అప్పగిస్తారని ఆయన భావించారు. మరోసారి విడుదల రజినీని నియమించారు.అప్పటి నుంచి ఆయన ఆగ్రహంతో రగిలిపోతున్నారు. రాజకీయాల్లోకి వచ్చి తన కెరీర్ నాశనం చేసుకున్నానని పలుమార్లు తన అసంతృప్తిని వ్యక్తం చేశారు. పార్టీలోకి వచ్చి తాను ఆర్థికంగా నష్టపోయానని, పార్టీ తనను ఆదుకోలేదని తన సన్నిహితుల వద్ద వాపోయారు.ఒకానొక దశలో రాజకీయాలకు దూరంగా ఉండాలని నిర్ణయించారు కూడా.గుంటూరు కోర్టులో న్యాయవాదిగా దర్శనమిచ్చారు మర్రి రాజశేఖర్. ఈ విషయం తెలియగానే అప్పటి సీఎం జగన్ వెంటనే పిలిచి ఆయనకు ఎమ్మెల్సీ ఇచ్చారు.రెండేళ్ల కిందట ఆయనకు ఆ పదవి ఇచ్చారు. తాజాగా పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేశారు. రేపోమాపో ఎమ్మెల్సీ పదవికి ఆయన రాజీనామా చేస్తారని అంటున్నారు. ఆయన టీడీపీ నేతలతో చర్చలు జరుపుతున్నట్లు తెలుస్తోంది.ఇప్పటివరకు నలుగురు ఎమ్మెల్సీలు వైసీపీ రాజీనామా చేశారు. మర్రి రాజశేఖర్ ఐదో వ్యక్తి. ఎమ్మెల్సీల రాజీనామాలను మండలి ఛైర్మన్ మోషేన్ రాజు ఆమోదించలేదు. వీరితోపాటు మరి కొంతమంది నేతలు రాజీనామాలకు రెడీగా ఉన్నట్లు ఓ ఫీలర్ బయటకు వచ్చింది. రాబోయే రోజుల్లో ఇంకెంత మంది బయటకు వస్తారో చూడాలి.

# సన్ రైజర్స్, చెన్నైకి నో ఛాన్స్: ప్లే ఆఫ్ కు వెళ్లే నాలుగు జట్లు చెప్పిన డివిలియర్స్



**హైదరాబాద్ పెన్ పవర్:** ఐపీఎల్ 2025 సీజన్ కు రంగం సిద్ధమైంది. ప్రపంచ క్రికెటర్లందరూ ఆడబోయే ఈ మెగా టోర్నీ మరో రెండు రోజుల్లో గ్రాండ్ గా ప్రారంభం కానుంది. మార్చి 22 నుంచి ప్రారంభం కానున్న ఈ టోర్నీ మే 25 న జరగబోయే ఫైనల్ తో ముగుస్తుంది. రెండు నెలలకు పైగా అభిమానులను అలరించడానికి సిద్ధంగా ఉంది. గత ఏడాది ఐపీఎల్ మెగా ఆక్షన్ జరగనుండడంతో అన్ని జట్లు కొత్త ప్లేయర్లతో కళకళలాడుతున్నాయి. ఈ సారి ప్రతి జట్టు కూడా పటిష్టంగా కనిపిస్తుంది. మొత్తం 10 జట్లలో ఏ జట్టు ప్లే ఆఫ్ కు వెళ్తుందో చెప్పడం కష్టం. ఈ నేపథ్యంలో మాజీ రాయల్ ఛాలెంజర్స్ స్టార్ క్రికెటర్ ఏబీ డివిలియర్స్ ఐపీఎల్ 2025 లో ప్లే ఆఫ్ కు వెళ్లే జట్లేవో అంచనా వేశాడు. డివిలియర్స్ తన యూట్యూబ్ ఛానెల్‌లో మాట్లాడుతూ.. ముంబై ఇండియన్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు,గుజరాత్ టైటాన్స్, కోల్‌కతా నైట్ రైడర్స్ జట్లు ప్లే ఆఫ్ కు చేరుకుంటాయని తెలిపాడు.

"ఈ సీజన్ లో ముంబై ఇండియన్స్ ప్లేఆఫ్స్‌కు చేరుకోగలదని నేను భావిస్తున్నాను. ఆర్సీబీ కూడా ప్లేఆఫ్స్‌కు చేరుకుంటుందని నేను ఖచ్చితంగా అనుకుంటున్నాను. ఎందుకంటే ఈ సారి జట్టు సమతుల్యతలో ఉంది. గుజరాత్ టైటాన్స్, డిఫెండింగ్ ఛాంపియన్ కేకేఆర్ కూడా ప్లేఆఫ్ కు చేరే ఛాన్స్ ఉంటుంది". అని ఈ మాజీ సౌతాఫ్రికా దిగ్గజ ప్లేయర్ అభిప్రాయపడ్డాడు. డివిలియర్స్ లిస్ట్ లో ఐదుసార్లు ఛాంపియన్లుగా నిలిచిన చెన్నై సూపర్ కింగ్స్ లేకపోవడం ఆశ్చర్యానికి గురి చేయడంతో పాటు.. తీవ్ర చర్చకు దారి తీసింది. చెన్నై బలమైన జట్టని.. అయినప్పటికీ తన ఎంపికలకు కట్టుబడి ఉంటానని అన్నాడు. ఇక ఈ సీజన్ లో అత్యంత బలంగా కనిపిస్తున్న సన్ రైజర్స్ హైదరాబాద్ జట్టు పేరును కూడా డివిలియర్స్ చెప్పలేదు.

మరోవైపు ఆస్ట్రేలియా మాజీ కెప్టెన్ మైకేల్ క్లార్క్ ఐపీఎల్ 2025 టైటిల్ ను సన్ రైజర్స్ హైదరాబాద్ జట్టు గెలుచుకుంటుందని తన జోశ్యాన్ని తెలిపాడు. ఈసీజన్ తొలి మ్యాచ్‌లో డిఫెండింగ్ చాంపియన్ కోల్‌కతా నైట్‌రైడర్స్ రాయల్ చాలెంజర్స్ బెంగళూరు జట్లు తలపడనున్నాయి. ఈడెన్ గార్డెన్స్ వేదికగా జరగనున్న ఈ మ్యాచ్ కు భారీ హైప్ నెలకొంది.

# ఇకపై బౌలర్లకు పండగే.. పాత రూల్‌ను మళ్ళీ తీసుకొచ్చిన బీసీసీఐ



**హైదరాబాద్ పెన్ పవర్:** ఐపీఎల్ ప్రారంభానికి ముందు బీసీసీఐ కొత్త రూల్స్ ప్రవేశపెట్టింది. ఇందులో భాగంగా ఆటగాళ్లు బంతిపై లాలాజలం వాడకూడదనే రూల్ ను ఎత్తేసింది. కోవిడ్-19 మహమ్మారి కారణంగా ఆటగాళ్లు బంతిపై లాలాజలాన్ని వాడకూడదని బీసీసీఐ నిషేధించిన సంగతి తెలిసిందే. అయితే ఇప్పుడు బౌలర్లకు గుడ్ న్యూస్ చెబుతూ బంతిపై ఉమ్మి రాసుకోవడానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. గురువారం (మార్చి 20) ముంబైలోని క్రికెట్ సెంటర్‌లో జరిగిన కెప్టెన్ల సమావేశంలో బీసీసీఐ ఈ విషయాన్ని క్రిక్‌బజ్‌కు తెలిపినట్టు సమాచారం.

కొత్త సీజన్ ప్రారంభానికి ముందు జరిగిన ఐపీఎల్ కెప్టెన్ల సమావేశంలో దీనిపై చర్చ జరిగింది. ఈ సమావేశంలో 10 మంది కెప్టెన్లు పాల్గొనగా.. మెజారిటీ కెప్టెన్లు ఈ ప్రతిపాదనకు అంగీకరించినట్టు తెలుస్తుంది. బంతికి లాలాజలం రాయడం అనేది ఎప్పటి నుంచో వస్తున్న ఆచారం. కొవిడ్ సమయంలో ఈ రూల్ ను బీసీసీఐ నిషేధించగా.. 2022 ఐసీసీ ఈ నిషేధాన్ని శాశ్వతం చేసింది. బీసీసీఐ మరల ప్రవేశ పెట్టిన ఈ రూల్ పై బౌలర్లు సంతోషంగా ఉన్నారు. బౌలర్లు బంతి పాత పడ్డ తర్వాత దానికి ఉమ్మి రాసి రివర్స్ స్వింగ్ రాబట్టుకోవచ్చు.

బౌలర్లు బంతిపై లాలాజలం వాడడానికి అనుమతి ఇవ్వాలని.. ఈ విషయం గురించి తరచుగా చర్చించేవారని స్టార్ ఇండియా పేసర్ మహ్మద్ షమీ ఇటీవల ఛాంపియన్స్ ట్రోఫీ తర్వాత మాట్లాడారు. దీంతో పాటు బౌలర్లకు అనుకూలంగా మరో రూల్ ను బీసీసీఐ తీసుకొచ్చింది. రెండో ఇన్నింగ్స్ సమయంలో రెండు కొత్త బంతులని ఉపయోగించవచ్చు అనే రూల్ ను ప్రవేశపెట్టింది. రెండో కొత్త బంతిని 11 ఓవర్ నుంచి తీసుకోవచ్చు. మంచు కారణంగా బౌలింగ్ చేయడానికి కష్టంగా మారుతున్న తరుణంలో ఈ రూల్ తీసుకొచ్చింది.బీసీసీఐ కొత్తగా ప్రవేశపెట్టిన ఈ రూల్స్ తో బంతికి బ్యాట్ కు మధ్య హోరా హోరీ సమరాన్ని చూడొచ్చు. క్రికెట్ అభిమానులు ఎంతగానో ఎదురు చూస్తున్న ఐపీఎల్ 2025 సీజన్ మరో రెండు రోజుల్లో ప్రారంభం కానుంది. శనివారం (మార్చి 22) గ్రాండ్ గా ప్రారంభం కానుంది. తొలి మ్యాచ్‌లో డిఫెండింగ్ చాంపియన్ కోల్‌కతా నైట్‌రైడర్స్(%ఖఖ=%), రాయల్ చాలెంజర్స్ బెంగళూరు(%=జదీ%) జట్లు తలపడనున్నాయి. ఈడెన్ గార్డెన్స్ వేదికగా జరగనున్న ఈ మ్యాచ్ కు భారీ హైప్ నెలకొంది.

# నాలుగో ప్లేయర్ ఎవరు..? ఓవర్సీస్ క్రికెటర్‌పై సన్ రైజర్స్ గందరగోళం



**హైదరాబాద్ పెన్ పవర్:** ఐపీఎల్ 2025 సీజన్ లో సన్ రైజర్స్ హైదరాబాద్ మరింత పటిష్టంగా మారింది. ఇషాన్ కిషాన్, హర్షల్ పటేల్, మహమ్మద్ షమీ లాంటి ఆటలు చేరడంతో ఈ సారి టైటిల్ ఫేవరేట్స్ జట్లలో ఒకటిగా నిలిచింది. కమ్మిన్స్ కెప్టెన్సీలో సూపర్ ఫామ్ లో ఉన్న సన్ రైజర్స్(%ూ=హ%) తొలి మ్యాచ్ రాజస్థాన్ రాయల్స్ ఆడనుంది. హోమ్ గ్రౌండ్ ఉప్పల్ స్టేడియంలో మార్చి 23 న ఈ మ్యాచ్ జరుగుతుంది. ఈ మ్యాచ్ కోసం సన్ రైజర్స్ ఎలాంటి విదేశీ ఆటగాళ్లతో బరిలోకి దిగుతుందనే విషయంలో ఆసక్తి నెలకొంది. కెప్టెన్ కమ్మిన్స్ తో టాప్ ఫామ్ లో ఉన్న ట్రావిస్ హెడ్, హెన్రిచ్ క్లాసన్ తుది జట్టులో ఉండడం ఖాయమైంది. ఈ ముగ్గురినీ ఐపీఎల్ మెగా ఆక్షన్ కు ముందు సన్ రైజర్స్ రిటైన్ చేసుకుంది. హెన్రిచ్ క్లాసెన్ కు అత్యధికంగా రూ. 23 కోట్లు (దక్షిణాఫ్రికా, బ్యాటర్/ వికెట్ కీపర్) పాట్ కమిన్స్ కు (కెప్టెన్, ఆస్ట్రేలియా బౌలర్) రూ.18 కోట్లు, ట్రావిస్ హెడ్ కు రూ.14 కోట్లు (ఆస్ట్రేలియా బ్యాటర్) ఇచ్చి రిటైన్ చేసుకుంది. ఈ ముగ్గురు స్టార్ ప్లేయర్లు విఫలమైనా టోర్నీ మొత్తం తుది జట్టులో ఉండడం దాదయో ఖాయంగా కనిపిస్తుంది. ఇక నాలుగో ఫారెన్ ప్లేయర్ ఎవరనే విషయంలో గందరగోళం మొదలైంది.

సన్ రైజర్స్ ఈ సీజన్ లో మొత్తం 7 గురు ఫారెన్ ప్లేయర్లతో ఆడుతుంది. కమ్మిన్స్, క్లాసన్, హెడ్ తో పాటు ఆడమ్ జంపా (రూ.2.4 కోట్లు, ఆస్ట్రేలియా స్పిన్నర్),ఎషాన్ మలింగ (రూ.1.2 కోట్లు శ్రీలంక బౌలర్), కమిందు మెండిస్ (రూ.75 లక్షలు శ్రీలంక ఆల్ రౌండర్), వియాన్ ముల్డర్ (రూ. 75 లక్షలు, సౌతాఫ్రికా ఆల్ రౌండ) హైదరాబాద్ జట్టులో చేరారు. ఈ నలుగురిలో ఒక్కరికే తుది జట్టులో స్థానం దక్కనుంది. రాహుల్ చాహర్ లాంటి స్పెషలిస్ట్ స్పిన్నర్ ఉండడంతో జంపా బెంచ్ కే పరిమితం కావొచ్చు. బ్యాటింగ్ అత్యంత పటిష్టంగా ఉండడంతో శ్రీలంక బ్యాటర్ కామిందు మెండీస్ ప్లేయింగ్ 11 లో చోటు దక్కించుకోవడం కష్టంగానే కమిపిస్తుంది. హర్షల్ పటేల్,మహ్మద్ షమీ,పాట్ కమిన్స్,జయదేవ్ ఉనద్కత్ లాంటి దుర్భేధ్యమైన పఫాస్ట్ బౌలర్లు ఉండడంతో శ్రీలంక ఫాస్ట్ బౌలర్ ఎషాన్ మలింగకు నిరాశ తప్పేలా కనిపించడం లేదు. ఆల్ రౌండర్ విభాగంలో జట్టు బలహీనంగా కనిపిస్తుంది. లోయర్ ఆర్డర్ లో పరుగులు చేయడానికి ఒక బ్యాటర్ కావాలి. దీంతో సౌతాఫ్రికా ఆల్ రౌండర్ ముల్డర్ కు తుది జట్టులో ఛాన్స్ దక్కే అవకాశాలు కనిపిస్తున్నాయి.

# నాగార్జున సెంచరీ 'మనం'లా క్లాసిక్!

కింగ్ నాగార్జున 100వ చిత్రం చేరువలో ఉన్న సంగతి తెలిసిందే. ఇప్పటికే కింగ్ సెంచరీపై చాలా మంది దర్శకులు కన్నేసారు. పూరి జగన్నాథ్, మోహన్ రాజా, తమిళ్ డైరెక్టర్ నవీన్ సహాపలువురు నాగార్జునకు స్టోరీలు వినిపించి రెడీగా ఉన్నారు. ఈ నేపథ్యంలో ఆ ఛాన్స్ ఎవరికి దక్కుతుంది? అన్నది ఆసక్తికరంగా మారింది. అయితే అక్కినేని కాంపౌండ్ నుంచి తాజాగా వినిపిస్తోన్న మాట ఏంటి? అంటే నాగార్జున 100వ సినిమా విషయంలో పైన చెప్పబడిన దర్శకులు ఎవరూ కింగ్ విజన్ కి ఏమాత్రం సరిపోవడం లేదుట. నాగార్జున ఓ మంచి 'మనం' లాంటి క్లాసిక్ చిత్రంలో నటించాలని ఆశపడుతున్నారుట. అందులో కుమారులు నాగచైతన్య, అఖిల్ కూడా భాగమవ్వాలని...ఎవరు కథ వినిపించినా? తనతో పాటు వారసుల్ని కూడా భాగం అయ్యే కథ అయితే బాగుంటుందని భావిస్తున్నారుట. ల్యాండ్ మార్క్ చిత్రం కెరీర్ లో ఏ నటుడైనా గొప్పగా మిగిలిపోవాలని కోరుకుంటారు. అందుకే నాగార్జున తన కుటుంబానికి బాగా కలిసొచ్చిన క్లాసిక్ స్టోరీతోనే వెళ్లాలనుకుంటున్నట్లు తెలుస్తోంది. అక్కినేని ఫ్యామిలీ అంతా లవర్ బోయ్ ఇమేజ్ ఉన్న నటులే. ఏఎన్నార్ నుంచి అఖిల్ వరకూ. మాస్ ఇమేజ్ కోసం ప్రయత్నించినా ప్రతీసారి వైఫల్యమే ఎదురైంది. అందుకే కింగ్ సెంచరీ విషయంలో ఓ క్లారిటీతో ఉన్నట్లు తెలుస్తోంది.మరి ఆ త్రయాన్ని కలపాలంటే కచ్చితంగా సీనియర్ అయితేనే పనవుతుంది. ఆ ఫ్యామిలీ తో మంచి బాండింగ్ కూడా కలిగి ఉండాలి. టాలీవుడ్ లో అలాంటి డైరెక్టర్లు ఎవ్వరూ లేరు. కాబట్టి మళ్లీ 'మనం' ఫేం విక్రమ్. కె. కుమార్ రంగంలోకి దిగాల్సిందే.





హీర్ అచ్రా: చిక్ స్టైల్‌తో అప్రయత్నంగా ప్రకాశిస్తుంది



కొచ్చి ఐలాండ్ లైఫ్‌కి మాళవిక మోహనన్ హృదయపూర్వక నివాళి

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, Published at D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS, D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Editor: G.APPARAO, (Responsible for selection of news under the PRB Act ) RNI : APTEL/2014/58046 e-mail:penpower9@gmail.com